29-3Pg1exHMNWJQE.qxd:29-3Pg1exHMNWJQE.qxd 01/01/01 9:29 AM Page 1

నవాబ్ గత వారం రోజుల్లో జరిగిన వార్తలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-3-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 56 పేజీలు: 12 వెల: 6.50

అమెరికా అధ్యక్షుల్లో టాప్ బిలియనీర్ ట్రంప్

అరవింద్ కేజ్రీవాల్‌పై మరో కేసు నమోదు

9లో



# విలవిల్లాడిన మయన్మార్, థాయ్‌లాండ్

శుక్రవారం మయన్మార్‌లో పలు భవనాలు నేలమట్టమైన దృశ్యం

**● పలుమార్లు భూకంపాలతో రెండు దేశాల్లో తీవ్ర నష్టం ● రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రత ● పలు భవనాలు, వంతెనలు, ఆలయాలు నేలమట్టం ● 150 మంది పైగా మృతి, 700 మందికి పైగా గాయాలు**



భూకంప బాధితులకు సహాయకార్యక్రమాలు చేస్తున్న దృశ్యం

**బ్యాంకాక్, మార్చి 28:** లిప్తపాటు కాలంలోనే రెండుదేశాల్లో తీవ్రస్థాయిలో నెలకొన్న భూకంపాలు అనేక భవనాలను నేలమట్టంచేసాయి. శిథిలాల కింద చిక్కుకున్న ప్రజల ఆర్తనాదాలతో ఆ నగరాలు నిండిపోయాయి. వెయ్యిపడకల ఆసుపత్రికూడా నిమిషాల్లో కుప్పకూలి పోయింది. ఎంతమంది విగత జీవులయ్యారో కూడా వివరాలుఅందనిపరిస్థితి. మైన్మార్, బ్యాంకాక్‌లలో జరిగిన భూకంపాలు తీవ్రత రిక్ట ర్‌స్కేలుపై 7.7గా నమోదయింది. మైన్మార్‌లో వరుసగా రెండుసార్లు కంపించిన భూమి తీవ్రత ఎక్కువగా ఉంది. వరుసగా మొదటిసారి 6.4, రెండోసారి 7.7స్థాయితీవ్రతతో ఉన్నట్లు జియలాజికల్ సర్వే అధికారులు ప్రకటించారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లోసంభవించిన భూకంపం తీవ్రత7.3గా నమోదయింది. భారత్ సహా ఆగ్నేయాసియా దేశాల్లోకూడా ఈ ప్రభావం కనిపించింది. భూకంపంధాటికి మైన్మార్‌లో సుమారు 150మందికిపైగా చనిపోయినట్లు సమాచారం. మైన్మార్‌లో వెయిపడకల ఆసుపత్రి క్షణాల్లో నేలకూలడంతో దట్టమైన మట్టిపొగ ఆవహించింది. దీన్నిచూసి భయకంపితులైన ప్రజలు ఆప్రాంతం నుంచి పరుగులుతీసారు. బ్యాంకాక్‌లోని అత్యంత రద్దీగా ఉన్న చౌటుచక్ >>2

# ఎఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఎపి

**ఐఐటి మద్రాస్ భాగస్వామ్యంతో ఎపిలో క్వాంటమ్ వ్యాలీ**

**అమెరికా సంపన్న ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం**

**చెన్నైలోని ఐఐటిలో జరిగిన స్కాలర్ల సమ్మిట్‌లో సిఎం చంద్రబాబు**



చెన్నై ఐఐటి సదస్సులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు



ఐఐటి సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

**విజయవాడ,మార్చి28.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించిన విధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండా >>2

# 2029నాటికి 20 లక్షల ఉద్యోగాలు: మంత్రి లోకేష్




ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో లోకేష్

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2029నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. 20లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం రెండో సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటి వరకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనతో పాటు ఎంవోయూల స్థితిగతులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు మం త్రులకు వివరించారు. మైనింగ్ రంగంలోనూ విస్తృతఅవకాశాలు ఉన్నాయని, ఈరంగంపైనా దృష్టిసారించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. **8లక్షల73వేల 220 కోట్ల పెట్టుబడులు:** ఇప్పటి వరకు >>2

# భారతీయ శక్తిమంతుల జాబితాలో ప్రధాని మోడీ-1, సిఎం చంద్రబాబు-14



ప్రధాని మోడీ (1)



సిఎం చంద్రబాబు (14)



అమిత్‌షా (2)



రాహుల్‌గాంధీ (9)



పవన్ కల్యాణ్ (72)

**ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్- 2025 సర్వే**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి28:** గత ఏడాది ఈ జాబితాలో చోటు దక్కించుకోని ఏపి సిఎం నారా చంద్రబాబునాయుడు ఈసారి 14వ స్థానంలో నిలిచారు. తన పరిపాలనా నైపుణ్యం ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్య >>2

# రేపు పి-4 విధానం మొదలు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సచివాలయం వెనుక ఈనెల 30వ తేది ఆదివారం మధ్యాహ్నం పి4 విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. పి4(ప్రభుత్వ,ప్రైవే >>2




29-3pg2exHMNWJQE.qxd:29-3pg2exHMNWJQE.qxd 01/01/01 9:26 AM Page 1







శుక్రవారం మయన్మార్, థాయిలాండ్‌లో సంభవించిన భూకంపాలకు ధ్వంసమైన పలు భవనాలు



క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న దృశ్యం

# మయన్మార్, థాయిలాండ్

మార్కెట్‌లో ఈ భవనం కూలిందని, తమ బృందాలు తక్షణమే అక్కడకు చేరుకుని రక్షణ చర్యలు ప్రారంభించినట్లు ఉన్నతాధికారి చెప్పారు. రిక్టర్ స్కేలుపై 6.4తీవ్రతతో రావడంతో ప్రజలను నివాసాలనుంచి ఖాళీచేయించారు. థాయిలాండ్ భూకంపంలో నలుగురు మృతిచెందారని, 700 మందికిపైగా గాయపడినట్లు ప్రభుత్వం ప్రకటించింది. చైనాలోకూడా ఈ భూప్రకంపనలు సంభవించాయి. మైన్మార్‌లో భూకంపం 10 కిలోమీటర్ల లోతున సంభవించిందని అమెరికా జియలాజికల్‌సర్వే, జర్మనీ జిఎఫ్‌జడ్ కేంద్రాలు వెల్లడించాయి. దేశంలోని రెండో అతిపెద్ద నగరం మందాలై ఈభూకంప ప్రాంతానికి సమీపంలో ఉంది. మాజీ రాయల్‌పేలస్ భవనాలు ధ్వంసం అయ్యాయి. భూకంపాలు తరచూ వస్తుండటంతో ఎక్కువశాతం భవనాలు తక్కువ అంతస్తుల్లోనే నిర్మించుకుంటుంటారు. 90 ఏళ్ల నాటి వంతెన కూడా కూలిపోయింది. మైన్మార్ అతిపెద్దనగరం యాంగాన్‌లో కూడా అధికశాతం భవనాలు బీటలు వారాయి. కొన్ని దెబ్బతిని కూలిపోయాయి. మైన్మార్ రాజధాని నాయ్‌పైతాలో కూడా మతపరమైన భవనాలకు భూకంపప్రభావం ఒత్తిడి ఆకాశహర్మ్యాలు అధికంగా ఉన్న బ్యాంకాక్‌లో నివాసితులు ఎత్తయిన ప్రాంతంలో ఉండటానికి ఇష్టపడుతుంటారు. థాయిలాండ్ ప్రధానమంత్రి పేతోంగ్‌తార్న్ షినవత్రా అత్యవసర సమావేశం నిర్వహించి భూకంప ప్రభావంపై తక్షణ చర్యలుచేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. రెండుదేశాల్లోనూ ఈభూకంప ప్రకంపనల ధాటికి పలు భవంతులు నేలమట్టం అయ్యాయి. ఒక భారీ భవంతిపై అంతస్తులో ఉన్న స్విమ్మింగ్‌పూల్‌లోని నీరు కిందకుపడిపోయిన దృశ్యాలు వైరల్ అయ్యాయి నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిపోయింది. మొత్తం 43 మంది కార్మికులు ఈభవనం శిథిలాలకింద చిక్కుకున్నట్లు అంచనా. బ్యాంకాక్ భూకంప ప్రభావంతో థాయిలాండ్ ప్రధాని బ్యాంకాక్‌లో అత్యవసరపరిస్థితిని ప్రకటించారు. నగరంలో మెట్రోరైలు సేవలు నిలిపివేసారు. అనేకభవనాలకు పగుళ్లు ఏర్పడటంతో ఉద్యోగులు, ప్రజలు వాటిలోకి వెళ్లేందుకు భయపడుతున్నారు. ఇప్పటికీ ప్రజలు వీధుల్లోనే ఉన్నారు. బ్యాంకాక్‌లో కూలిపోయిన భారీభవనం కింద సుమారు 320 మందివరకూ పనివారున్నట్లు అంచనా. ఇక మైన్మార్‌లో అయితే రాజధాని నాయ్‌పైథాలో ప్రధాన రహదారులు ప్రకంపనలకు చీలిపోయాయి. మాండలేప్రాంతంలో ప్రాణనష్టం అధికంగా ఉంటుందనిఅధికారులు చెపుతున్నారు. రెండేళ్లక్రితం మైన్మార్‌లో వచ్చిన భూకంపం కారణంగా 53 వేలమందిప్రాణాలు కోల్పోయారు. ఈసారి కూడా అదే తీవ్రతతో రావడంతో ప్రాణనష్టం భారీగా ఉంటుందని అంచనా. రాజధానిలో కూలిన వెయ్యిపడకల ఆసుపత్రితోపాటు మాండలే నగరంలోని ఐకానిక్ వందేళ్లబ్రిడ్జి, ఎత్తయిన ఆలయాలు, గోపురాలు భూకంప తీవ్రతకు కుప్పకూలాయి. బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఎత్తయిన వంతెన కూలి 100మందికిపైగా గల్లంతయ్యారని థాయిలాండ్ రక్షణ మంత్రి వెల్లడించారు. ఇక మైన్మార్‌లోని మాండలే నగరంలో అనేకభవనాలు కూలిపోయాయి. 13 మందిమృతిచెందితే 300 మందికిపైగా గాయపడినట్లు అధికారులు చెప్పారు.

ప్రపంచంలో భూకంపాలు అత్యధికంగా సంభవించే దేశాల్లో మైన్మార్‌కూడా ఉంది. ఇండియన్ టెక్టానిక్ ప్లేట్, బర్మా మైక్రోప్లేట్‌మధ్య సుమారు 1200 కిలోమీటర్లప్రదేశం ఉంది. ఇక్కడ అనేకపర్యాయాలు భూకంపాలు సంభవించాయి. గత వందేళ్లలో మైన్మార్‌లో ఆరు తీవ్రకంటే ఎక్కువగా 14 భూకంపాలు వచ్చినట్లు బ్రిటిష్ జియలాజికల్ సర్వే కేంద్రం శాస్త్రవేత్త బ్రియాన్ బాప్టె వెల్లడించారు. శుక్రవారం ఒక్కరోజే ఆరుభూకంపాలు నమోదయిందని నేషనల్‌సెంటర్‌ఫర్ సిస్మాలజీ ప్రటించింది. 7.7 తీవ్రత ఎక్కువ ఉందని, అతి తక్కువగా 4.3 తీవ్రతతో నమోదయినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. రెండేళ్లక్రితం తుర్కియే, సిరియాల్లో సంభవించిన భూకంపం ఇదే తీవ్రత అంటే 7.8 తీవ్రతతోనే నమోదయింది. అయితే వాటిలో 53వేలమందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

**స్పందించిన భారత్, తోడుగా ఉంటాం: ప్రధానిమోడీ**

మైన్మార్, థాయిలాండ్ దేశాలను వరుసభూకంపాలు వణికించిన భూప్రళయంపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో రెండు దేశాలకు భారత్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. భూకంప ప్రభావంపై ఎంతో ఆందోళనగా ఉందని, అక్కడి ప్రజలంతా సురక్షితంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మోడీ తెలిపారు. వారికి అవసరమైన సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని, సహాయక చర్యలపై ఆదేశ ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరపాలని కేంద్ర విదేశాంగశాఖను కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను కూడా ప్రారంభించినట్లు విదేశాంగ శాఖ ప్రకటించింది.

## 2029నాటికి 20 లక్షల ఉద్యోగాలు మంత్రి లోకేష్

>> కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా 8 లక్షల 73 వేల 220 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా 5లక్షల 27 వేల 824 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ పోర్టల్‌ను సమర్థంగా తీర్చిదిద్దాలని అధికారులను లోకేశ్ ఆదేశించారు. భూ కేటాయింపులు, అనుమతులకు సంబంధించిన అన్ని వివరాలు ట్రాకర్‌లో ఉంచాలన్నారు. దేశంలో ఉన్న అన్ని పెద్ద కంపెనీలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించాలన్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన కంపెనీలు మరింత విస్తరించేలా వారిలో నమ్మకం కల్పించాలని ఈ సందర్భంగా లోకేశ్ తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపిస్తున్నారని, వారికి అవసరమైన భూకేటాయింపులతో పాటు అనుమతులు, రాయితీలు త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. ఎంఎస్‌ఎంఈలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని ఐటీఐ, పాలిటెక్నిక్‌ల ద్వారా పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించాలని దిశానిర్దేశం చేశారు. పర్యాటక రంగంలో పెట్టుబడుల ఆకర్ష ణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని లోకేశ్ అధికారులను ఆదేశించారు. మైనింగ్ రంగంపైనా విస్తృత అవకాశాలు ఉన్నాయని ఈ రంగంపైనా దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ, ఎంఎస్‌ఎంఈ, సెర్ప్‌శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఉన్నతాధికారులు అజైయ్‌జైన్, ఎన్.యువరాజ్, కాటమనేని భాస్కర్, ప్రవీణ్ కుమార్, సాయికాంత్ వర్మ, ఎమ్.అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ శక్తిమంతుల జాబితాలో ప్రధాని మోడీ-1, సిఎం చంద్రబాబు-14

>> మంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం.

దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారు.

**మరోసారి అగ్రస్థానంలో నిలిచిన ప్రధాని మోడీ, ర్యాంకింగ్‌లో చంద్రబాబు,పవన్‌లకు కూడా చోటు** మోస్ట్ పవర్‌ఫుల్ ఇండియన్స్ జాబితాలో ప్రధాని నరేంద్రమోడీ మరోసారి టాప్‌లో నిలిచారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రూపొందించిన 2025 టాప్ 100 ఇండియన్ ప్రభావశీలుర జాబితాలో ప్రధాని ఫస్ట్ ప్లేస్‌లో నిలిచారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత చరిత్రాత్మకంగా మూడోసారి కేంద్రంలో ప్రధానిగా పగ్గాలు చేపట్టడం ఆయన పట్ల ప్రజాధారణ తగ్గకుండా చేసిందని ఈ నివేదిక పేర్కొన్నది. రెండో స్థానంలో అమిత్‌షా, మూడో స్థానంలో కేంద్ర మంత్రి జైశంకర్, నాలుగో స్థానంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ నిలవగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ 9వ స్థానంలో నిలిచారు. తెలుగు రాష్ట్రాల నుంచి తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, ఏపి సిఎం చంద్రబాబునాయుడు, ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసి, టాలీవుడ్ స్లార్ అల్లు అర్జున్ మినహా మిగతా తెలుగువారి ఎవరికీ చోటు దక్కలేదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించటానికి కూటమి అవసరమని గ్రహించిన చంద్రబాబు 2024 అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకుని విజయం సాధించారు. మళ్లీ జాతీయ రాజకీయాల్లో కీలక మిత్రపక్షంగా నిలిచారు. స్వర్ణాంధ్ర-2047ను అమలు చేయడం. సూపర్ 6 హామీలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఈ నిదేవిక పేర్కొన్నది.

ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గత ఏడాది ఈ జాబితాలో చోటు లేకపోయినా ఈసారి 73వ స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో తెలంగాణ, ఏపీ తాజా మాజీ సిఎంలు కెసిఆర్, జగన్‌కు చోటు దక్కలేదు. అలాగే కెటిఆర్, లోకేశ్‌కు సైతం స్థానం దక్కలేదు. బిహార్‌లో అధికారంలో లేకపోయినా ఆర్జెడీ నేత తేజస్వీ యాదవ్ 86, యుపి మాజీ సిఎం అఖిలేశ్ యాదవ్‌కు 87వ స్థానాలు దక్కాయి.

ఇటీవల ఢిల్లీ సిఎంగా బాధ్యతలు చేపట్టిన రేఖా గుప్తా ఈ జాబితాలో 65వ ర్యాంక్‌లో నిలిచారు. టాలీవుడ్ యాక్టర్ అల్లు అర్జున్ జాబితాలో 92వ స్థానంలో నిలిచారు. టాలీవుడ్ నుంచి మిగతావారెవరికి స్థానం దక్కలేదు. క్రికెటర్లలో రోహిత్‌శర్మ 48, విరాట్ కోహ్లికి 72, బూమ్రా 83 స్థానం దక్కించుకున్నారు. అలియా బట్ 100వ స్థానంలో ఆఖరులో నిలిచారు. వీరితో పాటు 10,11వ స్థానాల్లో ముకేశ్ అంబానీ, గౌతం ఆదానీలు నిలిచారు. చెస్ విశ్వనాథ్, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాతో పాటు తదితరులు జాబితాలో చోటు దక్కించుకున్నారు.

## రేపు పి-4 విధానం మొదలు

>> ట్, (ప్రజల, భాగస్వామ్యం)తో సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. ముఖ్యంగా సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుండి పైకి తీసుకురావాలనే ఆశయంతో పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇప్పటికే ఈ పీ4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పి4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉగాది పర్వదినం నాడు అమరావతి వేదికగా నిలవనుంది. 30వ తేదీ సాయంత్రం 5గం.ల నుండి రాత్రి 7గం.ల వరకూ ఈకార్యక్రమం జరగనుంది. ఈకార్యక్రమానికి వచ్చే వారందరినీ ఆదివారం మధ్యాహ్నం 3గం.ల లోపు వేదిక వద్దకు తీసుకు వచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు, రైతులు, ఉపాధి కూలీలను ఆహ్వానించి ప్రత్యేక బస్సులు ద్వారా తీసుకురానున్నారు. సుమారు 13వేల మందిని ఈ కార్యక్రమానికి తరలించనుండగా సమీప జిల్లాలైన ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల నుండి సుమారు 7వేల మందిని,



పి4 విధానం ప్రారంభానికి అమరావతిలో ఏర్పాటు చేస్తున్న వేదిక

పల్నాడు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి కనీసం 500 మంది వంతున మిగతా జిల్లాల నుండి 300 మంది వంతున, దూర ప్రాంత జిల్లాలైన మన్యం, అల్లూరి సీతారామ రాజు, చిత్తూరు, అన్నమయ్య, కర్నూల్, అనంతపురం, శ్రీ సత్యసాయ జిల్లాల తీసుకురాన్నున్నారు. ఇందుకు అవసరమైన ఆర్టీసీ బస్సులను ఆయా జిల్లాల నుండి అందుబాటులో ఉంచారు. బస్సులు ద్వారా సురక్షితంగా కార్యక్రమానికి తీసుకువచ్చి తిరిగి గమ్య స్థానాలకు చేర్చేందుకు వీలుగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ప్రజలను తరలించే ప్రక్రియను రాష్ట్ర స్థాయి నుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయిలో స్టాంప్స్ అండి రిజిస్ట్రేషన్ శాఖ ఐజి హరినారాయణను మరో ముగ్గురు ఉన్నతాధికారులను ప్రభుత్వం ప్రత్యే కంగా నియమించింది. అలాగే ప్రతి జిల్లాకు ఒక నోడలు అధికారిని, ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారిని నియమించారు. అమరావతికి సమీప జిల్లాల నుండి తరలించే వారిని అదే రోజు ఉదయం బయలు దేరే విధంగా చూసుకుని వారికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజన ఏర్పాట్లు, దూర ప్రాంత జిల్లాలకు చెందిన వారు ఒక రోజు ముందే బయలుదేరాల్సి ఉన్నందున రెండు రోజులకు తగిన వసతి ఏర్పాట్లు చేయనున్నారు. కాగా సభా వేదిక వద్ద ఇప్పటికే ఏర్పాట్లన్నీ శరవేగంగా జరుగుతు న్నాయి ముఖ్యంగా సభా ప్రాంగణంలో వాటర్ ప్రూఫ్ జెర్మన్ టెంట్లుఏర్పాటు, గ్రౌండ్ చదును చేసే ప్రక్రియ జరుగుతోంది. అలాగే సభా వేదిక వద్ద పనులు, విఐపిలు, ఇతర వాహనాల పార్కిం గ్ తదితర ప్రాంతాలను జెసిబిలతో చదును చేసే పనులను యుద్ధప్రాదిపతికన నిర్వహిస్తున్నారు.

## ఎఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఎపి

>> లని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు. యువత ఉత్సాహం భవిష్యత్తు ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. నూతన ఆవిష్కరణల సృష్టికర్తలు నేటి యువతరమే అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఐఐటీలో 30 శాతం విద్యార్థులు తెలుగువారు ఉండటం గర్వకారణమని తెలిపారు. విద్యాభ్యాసం పూర్తయ్యాక ఎంత సంపాదిస్తాం అని సగటు విద్యార్థుల ఆలోచనలకు భిన్నంగా ఐఐటీ విద్యార్థులు ఉంటారని వెల్లడించారు.

విద్యాభ్యాసం తర్వాత నూతన స్టార్టప్ లతో వ్యాపారస్థులుగా స్థిరపడాలనే ఆలోచనలు ఐఐటీ విద్యార్థులవని పేర్కొన్నారు. రాజకీయ సంస్కరణలు ఆర్థిక సంస్కరణల్లో జరిగిన విప్లవాత్మక మార్పులకు రష్యా, చైనాలే ఉదాహరణలని స్పష్టం చేశారు. రాజకీయ సంస్కరణల వైపు వెళ్లిన రష్యా చిన్న చిన్న దేశాలుగా విడిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక సంస్కరణల వైపు వెళ్లిన చైనా మాత్రం ప్రపంచంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు. దేశంలో ఆర్థిక సంస్కరణల్లో భాగంగా టెలికమ్యూనికేషన్స్, ఐటీని పెద్ద ఎత్తున ప్రోత్సహించామని తెలిపారు. హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు కోసం బిల్‌గేట్స్‌ని ఒప్పించిన అనుభవాలను విద్యార్థులతో సీఎం పంచుకున్నారు.

నూతన ఆవిష్కరణల సృష్టికర్తలు నేటి యువతరమే అని స్పష్టం చేశారు. ఐఐటీ మద్రాస్‌లో 30శాతం విద్యార్థులు తెలుగువారు ఉండటం గర్వకారణమని తెలిపారు. నేటి యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో ఏర్పాటు కానుందన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటమ్ కంప్యూటింగ్ టవర్ దేశానికే తలమానికం కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు వివిధ దిగ్గజ కార్పోరేట్ సంస్థలు ఇందులో భాగస్వామ్యం అవుతాయన్నారు. ఇప్పటికే చేసుకున్న ఒప్పందంతో త్వరలోనే ఏపీకి గూగుల్ రానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉందన్నారు. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని పేర్కొన్నారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని గుర్తుచేశారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతమవుతున్నాయన్నారు. ఈ ఐఐటీలో సుమారు 3540 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారన్నారు. ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగని కీర్తించారు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు.

అభివృద్ధి సాధించాలంటే సుస్థిర పాలన అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ విధానం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఏఐ వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తాం. భారతదేశం డేటా సేకరణలో ముందుంది. నేను చేతి వేలుకు పెట్టుకున్న రింగ్ నా ఆరోగ్యం ఎలా ఉందో కూడా ట్రాక్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రూఫ్‌ఆఫ్ కాన్సెప్ట్ అవకాశాలను కల్పిస్తాం. భారతదేశ ఆధునిక టెక్నాలజీ, సరైన నాయకత్వంతో అభివృద్ధి చెందుతుంది, అని సీఎం అన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కామకోటి మాట్లాడుతూ సైబరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసల వర్షం కురిపించారు.

**బిల్‌గేట్స్‌తో 45 నిమిషాలు మాట్లాడా:** బిల్‌గేట్స్‌ను మొదట తాను కలుస్తానని అడిగినప్పుడు రాజకీయనేతలతో తనకు సంబంధం లేదని ఆయన అన్నారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానని, 45 నిమిషాలు మాట్లాడానని అన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థను నెలకొల్పాలని కోరినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని చంద్రబాబు వెల్లడించారు.

**ప్రపంచమంతా ఇండియా వైపు చూస్తోంది:** ఇప్పుడు ప్రపంచమంతా ఇండియా వైపు చూస్తోందని, ఇకపై భవిష్యత్ అంతా భారతీయులదే అని చంద్రబాబు అన్నారు. ఐఐటీ మద్రాస్ అనేక విషయాల్లో దేశంలో నెంబర్ వన్‌గా ఉందన్న చంద్రబాబు, ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని పేర్కొన్నారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతం అవుతున్నాయని, ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప అడుగు అని అభిప్రాయపడ్డారు. భారతదేశానికి జనాభా గొప్పవరం లాంటిది. మన దేశానికి ఇంకో 40 ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది. అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళం వారే ఎక్కువ మంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్ స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని సాధిస్తున్నారు.

**క్వాంటమ్ వ్యాలీగా అమరావతి:** భారత్‌కు ఉన్న గొప్ప వరం జనాభా అని చంద్రబాబు అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్య ఎదుర్కొంటున్నాయని, భారత్‌కు మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదని పేర్కొన్నారు. అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం అమెరికన్ ఇండియన్లదే అని తెలిపారు. అమెరికాలోని ఖరీదైన ప్రాంతాల్లోకి వెళ్లి తెలుగు, తమిళంలో పిలిస్తే చాలామంది పోగవుతారన్నారు. భారతీయులు ప్రపంచంలో ఏ ప్రాంతంలో అయినా సర్దుకుపోగలుగుతారని, 2047 నాటికి భారతీయులు ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతారని అభిప్రాయపడ్డారు. భారతీయులు సాంకేతికతను త్వరగా అందిపుచ్చుకుంటారని, రానున్న రోజుల్లో అమరావతిని క్యాంటమ్ వ్యాలీగా నిలబెడతామని స్పష్టం చేశారు. నైపుణ్యం కలిగిన యువశక్తి మన సొంతమన్నారు.

**నా నివేదిక సత్ఫలితాలు ఇచ్చింది**

అంతా కలిసికట్టుగా పని చేస్తే 2047నాటికి దేశాన్ని నెంబర్1 స్థానంలో నిలబెట్టగలమని ముఖ్య మంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. భారతదేశం నెంబర్1 స్థానంలో ఉంటే అందులో తెలుగువారే ఎక్కువ ఉంటారన్నారు. నేర్చుకోవడం అనేది ప్రతి ఒక్కరికీ నిరంతర ప్రక్రియ కావాలని చెప్పారు. నేటి యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని ఆకాంక్షిం చారు. నేర్చుకోవటానికి రిటైర్మెంట్ అంటూ ఉండకూడదని స్పష్టం చేశారు. దేశంలో డిజిటల్ కరెన్సీకి మోదీ ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహించిందని, డిజిటల్ కరెన్సీ వినియోగంపై తాను కేంద్రానికి ఇచ్చిన నివేదిక సత్ఫలితాలు ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుతం 6 లక్షల మంది ఇంటి నుంచే పని చేస్తున్నారని, వర్క్ ఫ్రమ్ హోం విధానాన్ని రానున్న రోజుల్లో 3040 లక్షలకు తీసుకెళ్లవచ్చని వ్యాఖ్యానించారు.

2047లో దేశాన్ని నెంబర్1 స్థానంలో నిలబెట్టడం మీ చేతుల్లోనే ఉందని విద్యార్థులతో చెప్పారు. చంద్రబాబు పరిచయ కార్యక్రమంలో విద్యార్థుల కేరింతలు, చప్పట్లతో ప్రాంగణమంతా మార్మోగింది. చెన్నైలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. చంద్రబాబు పేరు ప్రస్తావనకు వచ్చినప్పుడల్లా ఐఐటీ విద్యార్థులు కేరింతలు కొట్టారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదని తప్పనిసరని తెలిపారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిం దన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని, ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగిందని వివరించారు. భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందని, బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారని ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యం ఉండేదని ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని కొనియాడారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2% డిఎ పెంపు



**న్యూఢిల్లీ, మార్చి 28:** కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు రెండుశాతం కరవు భత్యంపెంచుతున్నట్లు కేంద్రంప్రకటించింది. మూలవేతనానికి ఈ డిఎను 53శాతంవరకూ పెంచింది. ఇపుడు తాజా పెంపుతోమూల వేతనంలో 55శాతంకు డిఎ పెరిగినట్లయింది. 8వ పేకమిషన్ ఏర్పాటు కొత్తజీతాల వచ్చే సందర్భంలో అంతకుముందే కేంద్ర కేబినెట్ రెండుశాతం డిఎ పెంపును ఆమోదించింది. ఈ పెంపుతో డిఎ ఇపుడు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 55శాతంగా నిలుస్తుంది. ధరలపెరుగుదలకు అనుగుణంగా ద్రవ్యోల్బణం పరిగణనలోనికి తీసుకుని ఈ డిఎను కేంద్రం పెంచుతూ వస్తుంది. గత ఏడాది అక్టోబరులోనే 3శాతం పెంచింది. దీనితో గత ఏడాది 53శాతానికి డిఎపెరిగింది. ఇపుడు రెండుశాతంతో మొత్తం మూలవేతనంతోపాటు అదనంగా బేసిక్‌పేకు 55శాతం మేర డిఎ పెంచుతున్నట్లు తేలింది. ఈ ఏడాదిజనవరిలోనే కేంద్రం 8వ పేకమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈకమిటీకి ఛైర్మన్; కనీసం ఇద్దరుసభ్యులను నియమించాల్సి ఉంది. డిఎ, డిఆర్‌లు ద్వైవార్షికపద్ధతిలో సవరణ జరుగుతుంది. పేకమిషన్ చర్చలు సంప్రదింపులకు ముందుగానే ఈ డిఎ, డిఆర్‌ల చేర్పు ఉంటుంది. ఉద్యోగ సంఘాలు ఈ రెండు విభాగాలను బేసిక్ వేతనంతో కలపాలని 8వ పేకమిషన్ నివేదికకు ముందుగానే జరగాలని కోరుతున్నాయి. ఐదో పే కమిషన్ కింద బేసిక్‌పేతో డిఎను కలపాలన్న సిఫారసు ఉంది. డిఎ 50శాతం దాటితో వేతనంలో కలపాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వ సమీకృత డిఎతో బేసిక్‌పే 2004లో వచ్చింది. ఆ తర్వాత ఈ విధానాన్ని నిలిపివేసారు. ఆరు, ఏడు పేకమిషన్ల నివేదికలు వచ్చాక మళ్లీ అమలుకు రాలేదు. ప్రస్తుత డిఎ పెంపువల్ల 53 లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మందికిపైగా ఉన్న పింఛన్ దార్లకు మేలు జరుగుతుందని అంచనా.

### వారం - వర్జ్యం

తేది : 29-03-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య సా.4.28
ఉత్తరాభాద్ర రా.7.26
వర్జ్యం ఉ.6.40-8.05,
2) తె.6.00-7.25
దు.ఉ.6.13-7.50
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. బంధువు లను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మిథునం:** రుణబాధలు ఎదురైన నిదానంగా తీరుస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రయాణాలు.

**కర్కాటకం:** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కన్య :** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**తుల :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది. వాహనాలు కొనుగోలు.

**వృశ్చికం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. వస్తువుల కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** చర్చాగోష్ఠులలో పాల్గొంటారు. నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

29-03Pg3GNT.qxd:29-03Pg3exHMNWJQESVLRP.qxd 01/01/01 10:35 AM Page 1



# అటవీశాఖ బోటుషికారుపై స్పందించని టిటిడి

## - నిబంధనలు అతిక్రమించినా కేసుల్లేవు!

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకొండపై పాపవినాశనంలో రెండురోజుల క్రిందట ఏకంగా అటవీశాఖ వన్యప్రాణి విభాగం బోట్లపై షికారుచేయడం ఇప్పటికీ వివాదం సద్దుమణగలేదు. టిటిడి ఆధీనంలో ఉన్న పాపవినాశనమ్ జలాశయంలో ఏకంగా బోట్లను దించి షికారుచేయడాన్ని భక్తులు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఇప్పటివరకు జలాశయంలో బోటింగ్ యవ్వారంపై అటు టిటిడి అధికారులుగానీ ఇటు విజిలెన్స్, వాటర్‌వర్క్స్ విభాగాలు నోరుమెదపకపోవడం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పుణ్యక్షేత్రంలో విహారయాత్రచేయడం ఎంతవరకు న్యాయమనే చర్చ తీవ్రస్థాయిలో రగడ జరుగుతోంది.



ఏడుకొండలు స్వామివారివే అన్నపుడు కొండపై టిటిడి అనుమతి లేకుండా ఎవరూ కూడా ఎలాంటి చిన్నకట్టపుల్ల కూడా తీసుకుపోలేరు. అలాంటిది తాగునీటి జలాశయంలో మూడు బోట్లను దించి విహరించడం వెనుక పెద్ద దుమారం రేపుతోంది. గతంలో తిరుమలలో ఇంజనీరింగ్ పనులు పూర్తయిన తరువాత తుప్పుపట్టిన పాతవస్తువులు స్క్రాబ్ ను తీసుకెళ్లిన కూలీలను విజిలెన్స్ పట్టుకుని కేసులు నమోదు చేయించింది. అలాంటిది పాపవినాశనం డ్యామ్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలంటూ అటవీశాఖ అధికారులు బోట్లతో నానా హంగామా చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటనేది టిటిడికి అంతుబట్టని విషయంగా మారింది. గడచిన 48గంటలుగా కనీసం బోటింగ్‌పై టిటిడి అధికారులు నోరుతెరచి ఏమి జరిగిందనేది చెప్పకపోవడం వెనుక పెద్ద కుట్రేనని భక్తులు అపోహపడుతున్నారు. తిరుమలలో ఎలాంటి తప్పులు చేయకూడదని, పవిత్రతను కాపాడుతామని వారంరోజుల క్రిందట సిఎం చంద్రబాబునాయుడు ప్రకటన చేసినా మంగళవారం ఏకంగా పాపవినాశనమ్ డ్యామ్‌లో బోట్లు రావడం దేనికి సూచన అని రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. తాగునీటి జలాశయమైన పాపవినాశనమ్‌డ్యామ్‌లో విహారయాత్రగా మార్చడం వెనుక అసలు ఏం జరుగుతుందనేది తిరుమల,తిరుపతివాసుల్లోనూ భక్తుల్లోనూ అనుమానాలు వీడటం లేదు. టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ అధికారులకుగానీ సమాచారం లేకపోవడం భద్రత డొల్లతనం తేటతెల్లం చేసింది. జలాశయం లోతు పూర్తిస్థాయి 697మీటర్ల నీటిమట్టంలో బోట్లు దింపి షికారు చేయడం వెనుక ప్రభుత్వ అటవీశాఖ వన్యప్రాణి విభాగం అధికారి తప్పిదమేననేది భక్తుల్లో వినిపిస్తున్న వాదనలు. మరీ ఇంత జరిగినా టిటిడి ఇప్పటికీ నోరుమెదపకపోవడం మాత్రం అనుమానాలకు తావిస్తోంది. పుణ్యక్షేత్రం పవిత్రత కాపాడటానికి టిటిడి తొలినుండి అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఈ డ్యామ్‌లో బోటింగ్ కు ఎవరు అనుమతినిచ్చారు? అనేది బయటకు వెల్లడవ్వాల్సిన విషయం. అంతేగాక ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడూ చోటుచేసుకోలేదు.

### విజయవాడ నేతృత్వంలో విజయవంతంగా మనక్ మంథన్

**విజయవాడ, మార్చి 28, ప్రభాతవార్త :** విజయవాడ బిఐఎస్ శాఖ ఆధ్వర్యంలో మనక్‌మందన్ విజ య వంతంగా నిర్వహించారు. విజయవాడ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో ఐఎస్ 11652-2017 టెక్స్‌టైల్స్ హై డెన్సిటి పాలిథి లిన్/ పాలీ ప్రొపైలిన్ నేసిన సంచులకోసం తాజా సవరణల గురించి బిఐఎస్ విజయవాడ బిఐఎస్ సైంటిస్ట్ సి అండ్ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో తయారీదారులు, కొనుగోలు దారులు, ప్రయోగ శాల ప్రతినిథులు సహా 30 పలు చర్చలు చేసి తమ సందేహాలను బిఐఎస్ సైంటిస్ట్ వివేక్ వర్ధన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**ప్రజారోగ్యం మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం. MNG/TDP/AIIMS/DB/TO/2025, తేది: 21.03.2025
పని పేరు: గుంటూరు కాలువ క్లోజర్ పీరియడ్‌లో, Raw వాటర్ తీసుకోవటానికి, స్టాండ్ బై సోర్స్‌గా గుంటూరు మాసనరీ ఛానల్‌పై ఓపెన్ బావి మరియు గుంటూరు కాలువ వద్ద Raw వాటర్ పంప్-కం-పంప్ హౌస్ మధ్యలో పైప్‌లైన్ ఏర్పాటు. అంచనా కాంట్రాక్ట్ విలువ: రూ.4,21,240/-.బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 02.04.2025 సా.5.00 గం. వద్ద. వివరాలకు www.eprocurement.gov.in వీక్షించండి.
ఫోన్: 9100911717. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, P.H. డివిజన్, గుంటూరు
DIPR.No.15716/CL/Advt/1/1/2022-23, తేది: 28.03.2025



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
**బ్యాంక్ ఆఫ్ బరోడా**
(ROSARB) రీజనల్ ఆఫీస్, 10-1-44/10 & 11, పిజే ప్లాజా, నాల్గొవ అంతస్తు, విఐపి రోడ్డు , హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-530003, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 79955 65212, ఇ మెయిల్: sarvis@bankofbaroda.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎన్ఏడి కొత్త రోడ్డు బ్రాంచ్, (ప్రస్తుతం ROSAR బ్రాంచ్‌నకు బదిలీ అయినది)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : 1. శ్రీ పెనుమర్ల యాదగిరి, 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, 4. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి,** డి.నెం.13-111-13, ఎఫ్403/3, ఎస్ఆర్ రెసిడెన్సీ, శతాబ్ది నగర్, చినముషిడివాడ, విశాఖపట్నం - 531173. **మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : 1. శ్రీ పెనుమర్ల యాదగిరి, 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, 4. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి,** ఎఫ్ 2, 1వ అంతస్తు, కీర్తనాస్ సుందరం ప్యారడైజ్, డి.నెం.25-3-6, ప్లాట్ నెం.86, వార్డు నెం.134, బ్లాక్ నెం.25, టి.ఎస్.నెం.935, కంచుమర్తి జయ కృష్ణపురం, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533100. **2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి,** భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. **3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్,** తండ్రి : శ్రీ వై. నరసింహారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313. **4. శ్రీ పెనుమర్ల యాదగిరి,** తండ్రి : శ్రీ పి. సుబ్బారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. **5. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి,** భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426. **హామీదారులు: 1. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి,** భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. **2. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి,** భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426. **3. శ్రీ పెనుమర్ల యాదగిరి,** తండ్రి : శ్రీ పి. సుబ్బారావు, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. **4. శ్రీ యలమంచిలి శ్రీకాంత్,** తండ్రి : శ్రీ వై. నరసింహారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,11,04,468.28 పై** (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + **తేది.07-10-2024** నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.09-10-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది మరియు **తేది.03.11.2024న ది హన్స్ ఇండియా & వార్త దినపత్రికలలో** ప్రచురించబడినది..

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.25-03-2025న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **రూ.1,11,04,468.28 పై** (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + **తేది.07-10-2024** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలు మొ॥నవి, **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**ఐటమ్ నెం.1:** గుంటూరు రెవెన్యూ డిస్ట్రిక్ట్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండలం, నరుకుళ్ళపాడు గ్రామ పంచాయితీ ఏరియా, నరుకుళ్ళపాడు గ్రామ డి.నెం.89/3 లోని 0.03 సెంట్లు లేదా 145.2 చ॥గ॥లు లేదా 121.4 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** పోతుపాలెం సుబ్బారావు గారి తాటాకు ఇల్లు, **దక్షిణం:** 1.1/2 చ॥గ॥ల దారి, **పడమర :** ఆర్ & బి రోడ్డు, **ఉత్తరం :** ఇనకొల్లు యోగానందం గారి ఆస్తి.

**పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.998/2014, తేది.26.05.2014 ప్రకారం శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి గారి పేరున రిజిష్టరు అయినది.**

**ఐటమ్ నెం.2:** గుంటూరు రెవెన్యూ డిస్ట్రిక్ట్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండలం, అమరావతి గ్రామ పంచాయితీ ఏరియా, అమరావతి గ్రామం, 4వ వార్డు, డి.నెం.79 దగ్గర, రజక వీధి, ఎస్.నెం.256-ఎ-1ఎ2 లోని 157.7 చ॥గ॥లు లేదా 132.108 చ॥మీ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** సర్కార్ బజారు, **దక్షిణం :** తోరటి కృష్ణవేణి, పురిపర్తి వెంకాయమ్మ మరియు తురగా నాగేంద్రం వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము, **పడమర:** పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరులు మరియు పెనుమర్ల యాదగిరి వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము.

**పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.547/2006, తేది.26.04.2006 ప్రకారం శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పెనుమర్ల సుబ్బారావు గారి పేరున రిజిష్టరు అయినది.**

తేది : 25-03-2025 సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా


## నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

### పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేయడానికి కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార,పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్ధసారధి గృహ నిర్మాణ శాఖ ఉద్యోగులకు విజ్ఞప్తి చేసేరు. గృహనిర్మాణ శాఖ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రూపొందించిన 2025 వ సంవత్సరం డైరీని శుక్రవారం విజయ వాడలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పార్ధ సారధి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లను వచ్చే సంవత్సరం మార్చిలోగా పూర్తి చేయాల్సి ఉన్నందున లబ్ధిదారులలో అవగాహన కల్పించి నిర్మాణల పూర్తికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఉద్యోగులు కూడా ప్రభుత్వ ప్రాధాన్యతలను సకాలంలో అమలు చేయడానికి కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేసేరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజబాబు, ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఓ.భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి దాశరధిశర్మ, గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ పద్మనాభం, సూపరేండెంట్ ఇంజనీర్లు జయరామాచారి, కృష్ణయ్య, జేఏసీ నాయుకులు మల్లిఖార్జున రావు, వివిధ జిల్లాలకు చెందిన యూనియన్ నాయుకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



గృహనిర్మాణ శాఖ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రూపొందించిన డైరీ ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొలుసు

## రాష్ట్రంలో 47 ఎఎంసిలకు చైర్మన్లు నియామకం

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల ప్రకటన మొదలైంది, 47 మార్కెట్ కమిటీలకు సంబం ధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది. టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు. ఎంసీలకు ఎన్నికయిన చైర్మన్లు వివరాలు ఇలా ఉన్నాయి, బొబ్బిలి నరుసుపల్లి వెంకటయ్యనాయుడు, కురుపాం శ్రీమతి కంద్రక కళావతి, నర్సీపట్టణం రుట్టుల శేషుకుమార్, పలాస మళ్ళా శ్రీనివాసరావు, రంపచోడవరం లోతా లక్ష్మణరావు, సలార్ ముఖీ సూర్యనారాయణ, కొత్తవలస చొక్కల మల్లు నాయుడు, విశాఖపట్టణం యలమంచిలి అపర్ణ, పాలకొండ బిడ్డిక సంధ్యారాణి, యలమంచిలి తట్టా లోవకుమారి, దెందులూరు గారపాటి రామసీత, ఏలూరు మామిళ్ళపల్లి పార్ధసారథి, జగ్గంపేట అడపా భారత్‌బాబు, మండపేట చింతపల్లి రామకృష్ణ, తణుకు కొండేటి శివ, పిఠాపురం వాకపల్లి దేవి, కరప ముద్రగడ రమేష్, నగరం పెనుమాళ్ళ లక్ష్మి, తాడేపల్లిగూడెం చాపల మంగాబాయి, ఉంగుటూరు కారేటి జ్యోతి, అద్దంకి వరగాని పద్మావతి, బాపట్ల కావూరి శ్రీనివాసరెడ్డి, గుడ్లవల్లేరు పొట్లూరి రవికుమార్, మంగళగిరి జవ్వాది కిరణ్‌చంద్, నరసరావుపేట పునాటి శ్రీనివాసరావు, పెనమలూరు అన్నే ధన రామకోటేశ్వరరావు, సత్తెనపల్లి కోటమనేని భవాని, ఘంటశాలల్లో తోట కనకదుర్గ, మువ్వ దోనేపూడి శివ రామయ్య, మార్కాపూరం మల్లేపాటి వెంకటరెడ్డి, నగరి డి,రాజమ్మకలికిరి మాలతి, గిద్దలూరు బైలాదగ్గు బాలయ్య, పిలేరు పి.రామమూర్తి, వాల్మీకిపురం కె,చంద్ర మౌలి, సర్వేపల్లి గాలి రామకృష్ణరెడ్డి, జీడీ నెల్లూరు ఎస్ఆర్‌పుకంలో జి,జయంతి, గుంతకల్లు సుగాలి లక్ష్మీదేవి, హిందుపురంలో యు,అశ్వర్ధ నారాయణరెడ్డి, కల్యాణ్‌దుర్గకు బి.లక్ష్మాదేవి, మడకశిరకు బిఎస్ గురుమూర్తి, మైదకూరుకు అందె పాపయ్యగారి వెంకటరవీంద్ర, నంద్యాల గుంటుపల్లి హరి బాబు, పాణ్యంకు అంగజాల గీత, పట్టికొండ ఎస్, నబిసాహబ్. యమ్మిగనూరుకు కురువ మల్లయ్య, ధర్మవరం జగ్గా నాగరత్నం నియమితులయ్యారు.



మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలుపుతున్న లేపాక్షి ఉద్యోగులు

## లాభాల బాటలో లేపాక్షి హ్యాండీ క్రాఫ్ట్స్ షోరూమ్‌లు

### - చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** లేపాక్షి ఉద్యోగులకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీపి కబురు తెలిపారు. గత ప్రభుత్వం నిలిపేసిన ఇన్సెంటీవ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. లేపాక్షి షోరూమ్ ల ద్వారా హ్యాండీ క్రాఫ్ట్స్ ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లు ఇస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. కరోనా పేరుతో గత జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఇన్సెంటీవ్ లను అయిదేళ్ల నుంచి నిలిపేసింది. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో, లేపాక్షి ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో 97 లేపాక్షి షోరూమ్ లున్నాయి. ఆయా షోరూమ్ ల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నెల వరకూ హ్యాండీ క్రాఫ్ట్స్ అమ్మకాల ద్వారా రూ.5.50 కోట్ల మేర లాభాలు ఆర్జించినట్లు మంత్రి సవిత శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. రూ.32.42 లక్షల మేర ఇన్సెంటీవ్ లులేపాక్షి ద్వారా హ్యాండీ క్రాఫ్ట్స్ అమ్మకాలు మరింత పెరిగేలా, ఉద్యోగులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసేలా ఇన్సెంటీవ్ లు అందజేయాలని నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉద్యోగులకు రూ.32.42 లక్షల మేర ఇన్సెంటీవ్ లు అందజేస్తున్నామన్నారు. శాశ్వత ఉద్యోగులకు మూల వేతనంలో 2/3 మేర ఇన్సెంటీవ్ మంజూరు చేశామన్నారు. లేపాక్షి షో రూమ్ ల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.15 వేలు చొప్పున, రోజువారీ వేతనం తీసుకునే ఉద్యోగులకు రూ.4 వేల చొప్పున ఇన్సెంటీవ్ లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. లేపాక్షి ఉద్యోగులు ఉత్సాహంతో పనిచేసి, హ్యాండీ క్రాఫ్ట్స్ అమ్మకాలు మరింత పెంచడానికి ఇన్సెంటీవ్ లు దోహదపడతాయని మంత్రి సవిత వెల్లడించారు. ఆకర్షణీయంగా లేపాక్షి షోరూమ్ ల అభివృద్ధిరాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న లేపాక్షి షో రూమ్ లను మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయనున్నామన్నారు.

## సీమ మీదుగా ముంబై-చెన్నై మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 28,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా ముంబై-చెన్నై-ముంబై మధ్య వేసవి ప్రత్యేక రైలు సర్వీసులు నడుపు తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ముంబై వీటి నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లే నెంబర్ 01015ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 9,16,23,30వ తేదీల్లో ప్రతి బుధవారం అర్ధరాత్రి 12-20గంటలకు ముంబై వీటి నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 11-30గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై సెంట్రల్ నుంచి ముంబై వీటి వెళ్లే నెంబర్ 01016ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 10,17,24,మే 1వ తేదీల్లో ప్రతి గురువారం తెల్లవారుజామున 4గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి శుక్రవారం తెల్లవారు జామున 4-15గంటలకు ముంబై వీటీ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మద్యలో దాదర్, థానే,కళ్యాణ్, లోనవాలా,పూణే,దోన్డు,ఖుర్దువాడి,షోలాపూర్, కలబురిగి(గుల్బర్గా), వాడి,క్రిష్టా, రాయచూరు,మంత్రాలయం,ఆదోని,గుంతకల్లు,గుత్తి, తాడిపత్రి,ఎర్రగుంట్ల, కడప,రాజంపేట,రేణిగుంట,అర్కోణం, ఎరంబూర్ స్టేషన్లలో నిలుస్తాయి.



## రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబికి చిక్కిన రిజిస్ట్రార్..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 28 ప్రభాతవార్త:** రూ.లక్ష లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి ఏసీబీ అధికారులకు చిక్కారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. స్పష్టమైన సమాచారంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి.. నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తునికి చెందిన ఆర్. రమేశ్‌బాబు తన భార్య పేరిట ఉన్న సమత గ్యాస్ ఏజెన్సీని కొన్ని కారణాల వల్ల తన పేరు మీదకు మార్చాలని జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. అందుకు ఆయన రూ.లక్ష డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీని ఆశ్ర యించాడు. లంచం తీసుకుం టుండగా ఏసీబీ అధికారులు పట్టు కున్నారు. ఆనందరావు నుంచి రూ. లక్ష, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసర్రెడ్డి నుంచి రూ.25వేలు, అనధికారికంగా ఉన్న మరో రూ.80వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తిగా వ్యవ హరించిన డాక్యుమెంట్ రైటర్ వెలు గుల జగదీశ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

## మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపులకు ప్రత్యేక ఏర్పాట్లు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆస్తిపనుల బకాయిలు చెల్లింపుకు సంబంధించి ప్రభుత్వం పలు సదుపాయాలు అందుబాటు లోకి తీసుకుని వచ్చింది. ఆస్తి పన్ను బకాయిలు చెల్లించేందుకు వీలుగా నిర్ణయం తీసుకున్న మున్సి పల్ శాఖ ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై 50 శాతం రాయితీ ప్రకటించిన ప్రభుత్వం మార్చి 31 వరకే గడువు ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ పనిచేయనున్న కౌంటర్లు పండుగలు కావడంతో తగిన సిబ్బంది ఉండేలా చూడాలని కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్‌ఆన్ లైన్ లోనూ పన్నులు చెల్లించే అవకాశం, అయితే ఏ మున్సిపాలిటి పరిధిలో సర్వర్లు పనిచేయక పోవడంతో గత నాలుగు రోజు పెద్ద సంఖ్యలో పన్ను చెల్లింపు దారులు తిరిగి వెళ్తున్న పరిస్థితి. దాంతో ప్రభుత్వ చొరవ తీసుకుని పన్ను చెల్లింపు గడువు నిబంధనలు సవరించారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-04-25) అమలాపురం - మెయిన్ రోడ్; PGC2SGL10613992, 0616848, 0708930, 0743340, 0802374, 0854443, 0853707, 0851589, 0873429, 0907051. అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL10608714, 0718942, 0856584, 0902894. అనంతపుర్ - సుభాష్ రోడ్; PGA7SGL10589519, 0585628, 0692715, 0719633, 0730075, 0784397, 0829890, 0885913, 0909977, 0910305, 0920634, 0920353. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL10773791. చిరాల - సంత బజార్; PEJ9SGL10610165, 0610508, 0644529, 0702186, 0717491, 0717911, 0719397, 0749068, 0814922, 0827803, 0847937, 0869645, 0900509. ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; PEG8SGL10616370, 0743097, 0743241, 0769350, 0783980, 0850165. గుడివాడ - బిజిఎల్; P563SGL6282590, 0792907, 0870089. గూడూర్; P5N7GOL5498224, 0115490, 0749305, 0801855. (14-04-25): గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL8930548. గుంటూర్ - కొత్తపేట; P73FSGL10628286, 0926394. హిందూపురం - ధన లక్ష్మి రోడ్; PEG4SGL10567353, 0674861, 0759480. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL10641127, 0647129, 0642884. కదిరి - ఎన్‌టీఆర్ సర్కల్; PIW8SGL10625304, 0661043, 0733435, 0730373, 0836454. కాకినాడ - జగన్నాయకపుర్; PBW1SGL10645236, 0664391, 0743273, 0753085, 0765448, 0765067, 0783127, 0923142. కాశీబుగ్గ - కేటీ రోడ్; PEG5SGL9810499, 0708038, 0853871. (15-04-25) మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL10594877, 0595489, 0623759, 0669268, 0687195, 0713812, 0782898, 0892585, 0910000, 0917923. మర్కాపుర్; PW03SGL10853131. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL10609301, 0749238, 0917562. నరసరావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL10584387, 0587951, 0741963, 0767125, 0780202, 0812006, 0856818, 0872141. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL10821087. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL10584624, 0629527, 0629725, 0644566, 0644767, 0643975, 0733500, 0785607, 0837073, 0871602, 0905865. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL10574282, 0622789, 0649390, 0648270, 0673013, 0742833, 0811865, 0902102. ఒంగోలే అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL10584663, 0886752. (16-04-25) పిలేరు - కడప రోడ్; PEG3SGL10614022, 0818781. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL10610162, 0608693, 0621908, 0648759, 0640525, 0668181, 0714895, 0810642, 0809605, 0867256, 0898114. రాజమండ్రి - దేవి చౌక్; PBW3SGL10830261, 0847911, 0907530. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL10566508, 0596760, 0628661, 0623449, 0665904, 0666056, 0665701, 0679527, 0704774, 0749664, 0743777, 0760706, 0763515, 0760974, 0782661, 0852756, 0853386, 0846204, 0868483, 0890202, 0890407. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL10794463, 0889710, 0916555. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL10661650, 0661197, 0680485, 0868491, 0867673. శృంగవరపు - కోట; PBW6SGL10612982, 0611710, 0611972, 0648243, 0703138, 0703611, 0784418, 0869713, 0871721. సూళ్ళూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL10673361, 0674454, 0690507, 0767108, 0802488, 0802368, 0891514, 0911285, 0910819, 0911403. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL10566099, 0595551, 0623640, 0626959, 0642374, 0659249, 0701474, 0701739, 0706419, 0714796, 0730179, 0727594, 0821283, 0812967, 0850794, 0852565, 0906992. (17-04-25) తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL10616909, 0926340. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL10808968. తిరుపతి - బీజీఎల్; P442SGL10585836, 0627374, 0645486, 0645653, 0819813, 0857334, 0894401. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL10691670, 0706243, 0706390, 0736118. తిరుపతి - ఆర్‌సి రోడ్; PNB2SGL9059677, 9119534, 0659016, 0868292. తుని - సినిమా రోడ్; PBW9SGL10742666, 0764320. విజయవాడ - అజీత్ సింగ్ నగర్; PLB9SGL10690129, 0733651, 0749145, 0846738. విజయవాడ - భవానిపురం; PMB1SGL8867798, 0649883, 0727899, 0782490. (18-04-25) విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL10570395, 0584891, 0642675, 0767466, 0849254. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL10867213. విజయవాడ - గురునానక్ కాలనీ; PGH4SGL10611363, 0747374, 0748010. విజయవాడ - ఇబ్రహింపట్నం; PMB6SGL10601477, 0677122, 0762604, 0776789, 0818874, 0868989, 0908590. విజయవాడ - ముగల్‌రాజ్‌పురం; PGA8SGL10585281, 0693640, 0814059, 0865189. విజయవాడ - సత్యనారయణపురం; PMB4SGL10584951, 0587619. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90GOL3795046, 0603556, 0601926, 0649203, 0709513, 0729289, 0776132, 0847380, 0854171, 0852606. వైజాగ్ - బీజీఎల్; P408SGL10568224, 0597941, 0612882, 0645779, 0664330, 0675011, 0745128, 0774813. (21-04-25) వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL10602782, 0659035, 0658848. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL10689454, 0734614, 0870739. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL10588075, 0582680, 0602572, 0626026, 0702634, 0758730, 0890383, 0887302, 0890686, 0900456. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL7249864, 0602551, 0630804, 0743133, 0776443, 0785893, 0776784. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL10585077, 0582710, 0588105, 0665654, 0705768, 0875752. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL10688334. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL10571698, 0573303, 0695257, 0703784, 0719002, 0733917, 0743263, 0776334, 0890865, 0888557. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL10681390, 0734088, 0767502, 0906672. (22-04-25) బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL10858883, 0902641, 0908452. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL10909336. వైజాగ్ - రామవరపాడు; PMB5SGL10780918. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL10610088, 0622340, 0810436, 0835724, 0834077, 0871067. వైజాగ్ - పెందుర్తి; PI92SGL10565168, 0570263, 0583106, 0583194, 0583290, 0600534, 0664207, 0676238, 0676410, 0674813, 0710153, 0706701, 0709656, 0717412, 0750253, 0749783, 0777898, 0783518, 0800597, 0793323, 0793146, 0821157, 0837463, 0848610, 0867506, 0873419, 0893098. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL10734529, 0829216, 0850897, 0927223, 0925523. విఝియనగరం - ఫోర్ట్ ఏ జి రోడ్; PBX1SGL10565253, 0588798, 0585025, 0661026, 0691591, 0709133, 0703128, 0709372, 0746059, 0761546, 0761816, 0784688, 0800425, 0872468. విజయనగరం - ఎంజి రోడ్; PCZ4SGL10615878, 0660936, 0661946, 0676333, 0695039, 0781181, 0814541, 0810439, 0883407.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

-పాస్కల్

# ఇంతీ! ఇంతేనా?


అతిజుగుప్సాకర సంభవాలను అలనాడు కౌరవ సభలో దుర్యోధనుడు పెద్దల్ని ప్రశ్నించి 'జాతి నెపమున సూతునికి రాజ్యార్హత'లేదందురా!అన్నట్లుగానే అంతే జుగుప్సాకర తీర్పునిచ్చినఅలహాబాద్ హైకోర్టు తప్పిదాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నిస్తోంది. సర్వజనావళి ఈ తీర్పును ఖండిస్తోంది. ఏదో ఒకటి చెప్పాలనే ప్రయత్నంలో హైకోర్టు న్యాయమూర్తి మరేదో చెప్పారని విజ్ఞులు సైతం విమర్శిస్తున్నారు. సమాజంలో మహిళల గౌరవానికి భంగం కలిగించే అంశాలలో ఎంతో జాగ్రత్తగా ఉండాల్సిన ధర్మాసనాల తీర్పుల్లో అనుచిత అంశాలను పేర్కొనడం సభ్యసమాజం హర్షించేట్లుగా లేదు. ఇప్పుడదే జరిగింది. స్త్రీమూర్తి వక్షోజాలను పట్టుకోవడం, పైజామా బొందు లాగడం వంటి చర్యలు అత్యాచారం కిందకు రావని సాక్షాత్తూ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి తన తీర్పులో ధృవీకరించడాన్ని సమాజం అంగీకరించడం లేదు. ఇలాంటి తీర్పులు సమాజానికి ఎలాంటి సంకేతాలు పంపుతాయో యోచించకుండా వెలువరించిన తీర్పులు తిరస్కరణకు గురౌతాయి. తీర్పు ఎలా ఉందన్నది కాదు. అందులోని వ్యాఖ్యానాలు, అలాంటి తీర్పులు రాసే విషయమై వాటిని సమర్థించుకునే క్రమంలో చేసే ఏవ్యాఖ్యలైనా సమాజానికి మేలు చేసేవిగా ఉండాలి తప్ప అసంబద్ధంగా ఉంటే జాతి అందిపుచ్చుకునే పరిస్థితులు లేవు. అలహాబాదు హైకోర్టు ధర్మాసనం ముందుకొచ్చిన తీరు అతి సున్నితమైనది. బాలికపై లైంగిక వేధింపుల వ్యవహారంలో ఇచ్చినతీర్పు అమానవీయమైనదని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా నిలిపివేసింది. అప్పటికే దేశవ్యాప్తంగా అలహాబాద్ హైకోర్టు తీర్పుపై నిరసనలు వ్యక్తమయ్యాయి. కోర్టుల్లో ఈమధ్య వినిపిస్తున్న తీర్పులో చెప్పుకోదగిన సారాంశమేదీ లేకుండానే నిర్ణయాలు, చట్టబద్ధం కాని అంశాలపై వ్యాఖ్యలు చేసి న్యాయధీశులుగా వ్యవహరించే వారి విషయంలో దేశ నలుమూలల నుంచీ వ్యతిరేకత వ్యక్తమౌతోంది. న్యాయస్థానాలిచ్చిన ప్రతితీర్పు సంచలనం కానక్కర్లేదు. చట్టపరిధిలో నేరస్థునికి శిక్షపడిందా లేదా సరైన న్యాయాన్ని నిర్దేశించామా లేమా అన్నది మాత్రమే న్యాయాధిపతులు పరిగణనలోకి తీసుకోవాలి. కాని వారి వ్యాఖ్యానాలు, సమర్థనలను సమాజంలో మేధావులు, మహిళలు అన్నివర్గాల వారు గమనిస్తున్నారు. స్త్రీలపై జరిగిన అకృత్యాలు, అమానుషాలు ఎంతో సానుభూతితో పరిశీలించాల్సిన అంశాలు. కాగా సాక్ష్యాలలో తేలిన అంశాలను తీర్పు భాగంలో వేరే అర్థాన్ని ధ్వనింప చేయడంతో న్యాయమూర్తి మరోఆలోచన చేయలేకపోవడం సరైన విధానం కాదు. ఈ నేపథ్యంలోనే హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. తొలుత ఈ తీర్పువెలువడిన వెంటనే కేంద్ర మంత్రి అన్న పూర్ణాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాకెక్కి ఆ తీర్పును దుయ్యబట్టారు. నాగరిక సమాజంలో ఇలాంటి తీర్పులు, సమాజంమీద ప్రతికూల ప్రభావం చూపిస్తా యని హెచ్చరిక చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాస్‌గంజ్‌లో ఓ బాలిక తన తల్లితో వెళ్తుండగా బాలికను ద్విచక్రవాహనంమీద తీసుకెళ్తూ ఆమెనుఅసభ్య చేష్టలతో భయాందోళన కలిగించారు. ఏమైతేనేం హైకోర్టు న్యాయమూర్తి నాలుగు నెలల అనంతరం తీర్పును ఇచ్చారు.బాలికను నగ్నంగా చూడాలనే ఉద్దేశ్యమే వారిచేష్టలని, ఆమెను లైంగిక వేధింపుకోవకు చెందిన ఎలాంటి ఆరోపణ లేవని సమర్థిస్తున్నట్లుగా ఆ తీర్పు సారాంశం ఉంది. ఇలాంటి వివాదాస్పద తీర్పు సమాజానికి హానికరమంటూ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని వేయగా ఒక ధర్మాసనం విచారణకు అనుమతించలేదు. ఈసారి ఆతీర్పు సారాంశంపై సుమోటోగా మరో ధర్మాసనం విచారణ ప్రారంభించింది. ఒక మహిళ మానాభిమానాలను అవహేళన చేసినట్లుండి సమాజానికి తప్పుడు సంకేతాలిస్తున్న తీర్పుపై జోక్యం చేసుకోవడానికి దేశవ్యాప్త ఆగ్రహావేశాలు వ్యక్తమైతేనే తప్ప ఉన్నత ధర్మాసనం జోక్యం చేసుకోకపోవడం ఈ దేశ న్యాయవ్యవస్థలో భాగస్వామ్యంగా ఉన్న న్యాయమూర్తుల నిర్ణయాధికారాలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. వారికి ఎన్ని అధికారాలైనా న్యాయవ్యవస్థ నుంచి రాజ్యాంగం నుంచి సంక్రమించి ఉండవచ్చు. కానీ అమానవీయ తీర్పుల విషయంలోనూ మౌనం వహిస్తే దేశంలో అరాచకం ప్రబలే అవకాశముంటుంది. ఈ కేసులో సంబంధమున్నవారు కానీ,నేరాన్ని రుజువు చేయాల్సిన ప్రభుత్వ న్యాయవాదులు కాని, ఎందరున్నా హైకోర్టు నుండి వెలువడిన తీర్పులోని అంశాలు మాత్రం అవాంఛనీయం. తీర్పు రాయడంలో న్యాయాధికారి వివేచనను కాదనలే. కానీ స్పష్టమైన సాక్ష్యాలకు సామాజికగతిని వర్తింపు చేసుకోకుండా యాంత్రికంగా తీర్పురాసారా అనిపించే ధోరణిలో తీర్పుబయటకు రావడమే అభ్యంతరకరం. న్యాయమూర్తులు చట్టాలను లోతుగా అర్థం చేసుకొని భాష్యాలు చెప్పడంలో విఫలమైనప్పుడు సుప్రీం ధర్మాసనం కలుగ చేసుకుంటూనే ఉంటుంది. ఆయా సందర్భాల్లో ఇచ్చిన వ్యాఖ్యలు, భాష్యాలు సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతున్నాయన్న ఉదంతాలూ ఉన్నాయి. పోక్సో చట్టంలోని 'స్కిన్ టు స్కిన్' సంప్రదాయాన్ని తప్పుగా వివరిస్తూ తీర్పుఇచ్చిన మహారాష్ట్రలోని బాంబే హైకోర్టు అదనపు జడ్జి హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియామకం పొందే అవకాశాన్ని కోల్పోయిన విషయం విదితమే. ఆ తీర్పునకు ఆమె మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఇలాంటి తీర్పులు వెలువరించిన న్యాయాధికార్ల ధోరణి మార్చేందుకు ఉన్నత ధర్మాసనాల జోక్యం వల్లనే న్యాయవ్యవస్థ ప్రతిష్ట ఇనుమడిస్తోంది.

ప్రపంచంలో అన్నింటి కన్నా కష్టమైన విషయం ఎదుటి వ్యక్తిని అర్థం చేసుకోవటమే.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

మన సమస్యలకు పరిష్కారాలు మనదగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించాలని అనుకుంటామంతే.



షేక్‌స్పియర్

## ప్రజావాక్కు



### నోటిఫికేషన్‌కి అభ్యర్థుల ఎదురుచూపులు

జాబ్ క్యాలండర్ ప్రకారం ఫిబ్రవరి డీ.ఎస్సీ అని ఏప్రిల్ లో టెట్‌అని జాబ్ క్యాలండర్‌లో పేర్కొన్నారు.కానీ ఎస్సీ వర్గీకరణ అంశం రిజర్వేషన్ అంశాలుచర్చకు రావడం తో గత రెండు నెలలుగా కొత్త ఉద్యోగాల నోటిఫికేషన్స్‌పై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం వెలువర్చలేదు. తాజాగా ఎస్సీ వర్గీకరణ అంశం రాష్ట్రఅసెంబ్లీలో ఆమోదం పొందడంతో గవర్నర్ ఆమోదంతో అతి త్వరలోనే చట్ట రూపం దాల్చనున్నది.మరోపక్క ఎస్సీ రిజర్వేషన్ అంశాలురాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వెళ్లనున్నది. దీంతో కొత్త ఉద్యోగాల భర్తీపై క్లారిటి కోసం నిరుద్యోగులు ఎంతో ఆశతో ఉన్నారు. గత నెలలోనే టెట్ ఫలితాలు విడుదల చేశారు. కానీ టీచర్ పోస్టుల భర్తీకి డీ.ఎస్సీపై ఎలాంటి నిర్ణయంరాలేదు. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ అంశం ఫైనల్ కావడంతో త్వరగా డీ.ఎస్సీ జారీ చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. 6వేల టీచర్‌పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ ప్రభుత్వం పలు మార్లు వెల్లడిస్తున్నారు.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### మద్యపానాన్ని నిషేధించాలి

మద్యపానంవల్ల కుటుంబ యజమానులను అదుపుచేయలేక, పిల్లల పోషణ భారంతో చాలా కుటుంబాలు దుర్భర పరిస్థితులతో బాధపడుతున్నాయి. మద్యపానం వల్ల నష్టాలు, పరిణామాలు తెలిసినా దాన్ని తగ్గించేస్థితికి మనో నిగ్రహం లేక బానిసలుగా ఉంటున్నారు. ఈ స్థితిలో వారికి కుటుంబ సభ్యులతో మెడికల్ కౌన్సిలింగ్ ఇస్తే మంచిది. లేదామానసిక వైద్యులచే ది అడిక్షన్‌వైద్యం ఇస్తేకొంతమార్పు వస్తుంది. చాలా వరకు చెడు స్నేహంతో మొదలై వివేకం కోల్పోతారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే కేర్ కార్యక్రమం మంచిదే.వీటికి బాధితకుటుంబాల సభ్యులు స్పందించి వారి స్థాయిలో పనిచేస్తే చాలా వరకు వ్యసన విముక్తి అవుతారు.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

### ప్రాథమిక విద్యలో హిందీ వద్దు

ప్రాథమిక విద్యలోతెలుగు,హిందీ,ఇంగ్లీష్ భాషలు బోధించడం వలన విద్యార్థులకు ఏ భాష సరిగా రావడం లేదు. త్రిభాష సూత్రం ప్రకారం హిందీని 8వ తరగతి నుండి బోధించాలి. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రాథమిక విద్యలో హిందీని బోధించడాన్ని నిషేధించాలి.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్గొండ జిల్లా

### ప్రజాసేవకులకు పెరిగిన జీతం

ఈమధ్య కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకు ఇరవై నాలుగు శాతం జీతాలు ఏప్రిల్ 2023 నుంచి పెంచారు. వీరు ప్రజాసేవకులు మాత్రమే. ఉద్యోగులు కాదు. రోజువారీ భత్యం 2500 రూపాయలకు పెంచారు. ఇవికాక అనేక అలవెన్సులు. వీరికిపెన్షన్లు 30000కు పెంచారు. ప్రతిఏటా వేలకోట్ల రూపాయలు వీరికోసం ఖర్చు అవుతోంది. ఇది ప్రజల సొమ్ము అనేది జగద్విదితం. ఇక దేశంలోని ఎమ్.ఎల్.ఎ.లు కూడా ఏటా వేల కోట్లు పొందుతున్నారు.ఇ.పి.ఎస్. 1995 రిటైరీలు గత రెండు దశాబ్దాలుగా తమ వెయ్యి రూపాయల ఫించన్ను పెంచమంటే ప్రభుత్వం దగ్గర డబ్బులేదని గట్టిగా బుకాయిస్తారు. బండారు దత్తాత్రేయ, సదానంద గౌడ్, అనేక కమిటీలు కనీస ఫించన్ను 3000 ఇవ్వాలని రికమెండ్ చేసాయి. ఇది జరిగి పదేళ్ళయింది. అప్పుడేయిస్తే డి.ఎ.లుకలిపి ఈ రోజుకు పదివేలు దాటేది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అప్పల ఊబిలో రాష్ట్రాలు

భారత దేశ రాజ్యాంగం ప్రకారం బలమైన కేంద్రిత సమాఖ్య వ్యవస్థ ఉన్నది. అయితే అది గడిచిన దశాబ్దకాలంగా పూర్తిగా ఆధిపత్య సమాఖ్యగా మారిపోవడమే అసలైనవిషాదం. అయితే కేంద్రం నుండి నిధులురావాలి అంటే కొన్నిషరతులకు ఒప్పుకోవాలి అనే విచిత్ర పరిస్థితి దాపురించింది. అయితే ఇది ఎంత మాత్రం కేంద్ర రాష్ట్ర సంబంధాలకు మంచిది కాదు. ఒకవైపు జీఎస్టీని తెచ్చి సర్‌చార్జీలు పెంచుకుంటూ కేంద్రం సంపద పోగేసుకుంటుంటే రాష్ట్రాలు మాత్రం అప్పులఊబిలో చిక్కుకొని పోతున్నాయి.ఉత్తరాది రాష్ట్రాలు లోపంతో కూడిన ప్రణాళికలు అమలు చేస్తూ దక్షి ణాది రాష్ట్రాలపైన పడి పరాన్న జీవులుగా బతుకుతున్నాయి. ఇది ఎంత మాత్రం సమానా అభివృద్ధి అనే భావనకు తోడ్పాటును ఇవ్వదు.

-భారత అవినాష్, జనగామ

### తూకాలలో మోసాలు ఆగేదెలా!

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలుజరుగుతున్నాయి.దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు.కిలోకూరగాయలు కొన్న 800 గ్రాములు వస్తున్నాయి. ఎలక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ముంచుకొస్తున్న మాదకద్రవ్యాల ముప్పు

**మానవ జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. ఏదో ఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే ఆగే అవకాశాలు లేవు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలు చేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా మాదకద్రవ్యాల ఉత్పత్తిలో, రవాణాలో, వినియోగంలో పట్టుబడితే జీవితకాలం జైళ్లలో మగ్గిపోవాల్సి వస్తుందనే భయం నేరస్తుల్లో ఏర్పడితే తప్ప ఆ మహమ్మారికి అడ్డుకట్టవేయలేం. రాజకీయాలకు అతీతంగా అందరూ నేతలు,స్వచ్ఛంధసంస్థలు, కలిసికట్టుగా ఈ రక్కసిని మట్టుపెట్టే యజ్ఞంలో పాలుపంచుకోవాలి.**

దామెర్ల సాయిబాబ

మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనాలకు దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు చెబుతున్నారు.కానీ అంతకు రెట్టింపు స్థాయిలో ఈ మహమ్మారి ఆ యేటికాయేడు విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల కాలంలో ఈ వ్యసనం పదిహేను, పదహారేళ్ల వయసున్న పిల్లలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నది. మాదక ద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండా పోతున్నది. ఫలితంగా నేరాల సంఖ్య కూడా అదుపు లేకుండా పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా డార్క్‌నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండం వాటా పద్నాలుగు శాతంపైగా పెరిగిపోయింది. అందులో చైనా తర్వాత అగ్రస్థానం భారత్‌దే ఉంది. భారతదేశంలో ఈ వినియోగం ఊహాకందని రీతిలో పెరిగిపోతున్నదని అధికార వర్గాలే ఆందోళన చెందుతున్నాయి. 2004లో భారతదేశంలో కోటి డెబ్భైలక్షల మందికి పైగా మత్తుమందు వాడకందార్లు ఉండగా ప్రస్తుతం పది కోట్లకు చేరుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా పది నుంచి పదిహేనువేల కోట్ల రూపాయలకుపైగా మత్తు మందులకు ఖర్చుపెడుతున్నారని అంచనా. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. నిత్యం ఎక్కడో ఒక దగ్గర పట్టుబడుతూనే ఉన్నాయి. దీనికితోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోయింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ తదితర జిల్లాల అటవీ ప్రాంతంలో గంజాయి సాగు ఇటీవల కాలంలో బాగా విస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి.ఆ మధ్య ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎందుకోఏమోకానీ ఆ తరువాత అలాంటి ఆపరేషన్ ఆగిపోయింది. ఇతర రాష్ట్రాలమాట ఎలాఉన్నా కనీసం రెండు తెలుగురాష్ట్రాల సరిహద్దులు, అలాగే పొరుగునున్న కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి వచ్చే మార్గాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తే కొంత వరకు అయినా కనీసం గంజాయి రవాణా తగ్గే అవకాశాలున్నాయి. ఈ నెలలో మొన్న కేరళ ఎక్సైజ్ శాఖ 'ఆపరేషన్ క్లీన్స్ లేట్' ద్వారా మూడురోజుల్లో 378 మందిని అరెస్టు చేసి పెద్దఎత్తున మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకొన్నారు. అసోం, మణిపూర్‌లో ఇదే నెల 13వ తేదీన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో వంద కిలోలకుపైగా మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నది. మొన్న డిసెంబర్ నాటికి తెలంగాణ ఎక్సైజ్ శాఖ వెయ్యికిపైగా కేసులు నమోదు చేసి 1840 మందిని పైగా అరెస్టు చేశారు. అంతకుముందు అక్టోబరులో దాదాపు ఎనిమిదివేల కిలోలు, పన్నెండు కోట్ల రూపాయల విలువైన మత్తుమందును దహనం చేశారు. మత్తుమందులతో చాక్లెట్లు తయారు చేస్తున్నవారిని కూడా పట్టుకుంటున్నారు. ఇక గత నవంబరులో గుజరాత్‌లోని సముద్రతీరంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, భారత నౌకాదళం, గుజరాత్ పోలీసు యాంటీ టెర్రరిస్ స్కాట్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో దాదాపు మూడువేల కోట్లకుపైగా విలువ ఉన్న మత్తు పదార్థాలను పట్టుకున్నారు. ఇకపోతే విదేశాల నుండి భారీ ఎత్తున డ్రగ్స్ తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో ఇరవైవేల కోట్ల రూపాయల విలువైన మూడువేల కిలోల

ఒక్క మాట

హెరాయిన్ పట్టుబడిన కేసు దర్యాప్తు విజయవాడ లింకులు వెలుగులోకి వచ్చాయి. మత్తుమందు సరఫరాకు కోట్లడాలర్ల వ్యవహారంలో ఎక్కువ భాగం ఉగ్రవాద సంస్థలకే చేరుతున్నదని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌తోపాటు మరికొన్ని ఆఫ్రికా దేశాలు ఇందులో విరి విగా పాల్గొంటున్నాయి. కాశ్మీరులోని ఉగ్రవాదులకు పంజాబ్ లోని మత్తుమందుల సరఫరాదారులకు గట్టి సంబంధమే ఉన్నట్టు బయటపడింది. అయితే పట్టుబడుతున్నది వందో వంతు కూడా ఉండకపోవచ్చు. అన్నింటికంటే ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేర ముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చుకున్నాయి. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు కూడా చెప్తున్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పరచుకున్నారు. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలకు విస్తరించడంతోపాటు రసాయనాలు తయారు చేసే యాంఫెటమైన్ ట్రైప్‌సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవు తున్నాయి. బ్యాంకులు, ఇతర వ్యవస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయగలిగే క్రిప్టో కరెన్సీ వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపులేకుండాపోతున్నది. ఇండియాలో మారుమూల ప్రాంతంలో కూర్చొని ఎక్కడో విదేశాల్లో ఉన్న మత్తుమందుల వ్యాపారికి ఆర్డరు ఇవ్వొచ్చు. మత్తు మందు రవాణా చెల్లింపులు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగి పోయాయి. చివరకు పోస్టల్ పార్సిల్ ద్వారా మత్తుమందులు రవాణా చేస్తున్న విషయం తరుచుగా బయటపడుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పట్టుబడిన కేసుల్లో కూడా పటిష్టంగా వ్యవహరించ లేకపోవడమో, లేక చట్టంలో ఉన్న లొసుగులు ఏమోకానీ జైళ్ల నుంచి బయటకు వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు పట్టుబడుతున్న కేసులను సమర్థవంతంగా దర్యాప్తు జరిపి రుజువు చేయడంలో అధికారులు విఫలం కావడంతో అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. గతంలో హైదరాబాద్‌లో ఇలాంటి వ్యాపారం బయటపడడంతో పోలీసులు కొందరిని అదుపులోకి తీసు కొని పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అప్పట్లో కొందరు రాజకీయ నాయకుల పుత్రరత్నాల పేర్లు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఆతర్వాత ఆ కేసు ఏమైందో తెలియదు. ఎక్సైజ్ అధికారులదాడుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు ప్రముఖులను పిలిపించి విచారణ పేరుతో పెద్దఎత్తున హడావుడి చేశారు. ఆ కేసులో కూడా ఎవరిపై చర్యలు తీసుకున్నారో చివరికి ఏమైందో వెలుగు చూడలేదనే చెప్పొచ్చు. విచారణ చేసే సమయంలో చేసిన హడావుడి ఆ తర్వాత ఉండడం లేదు. ఇలాంటి సంఘటనలతో చట్టాలు, అధికారులన్నా మత్తు వ్యాపారులకు, వినియోగదారులకు భయభక్తులు లేకుండా పోయాయి. రానురాను ఈరక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. చివరకుఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒకవ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దాదాపు యుద్ధమే ప్రకటించారు. తెలంగాణ స్టేట్ నార్కోటిక్ డైరెక్టర్‌గా ఉన్నత స్థాయిపోలీసు అధికారిని నియమించి రాష్ట్రంలో మత్తుమందులకు స్థానం లేకుండా చూడాలని ఆదేశించారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. ఎక్కడో ఒకచోట పట్టు బడుతూనే ఉన్నాయి. ఈ మహమ్మారిని పారద్రోలేందుకు ఒక నార్కోటిక్ విభాగమే కాదు స్థానిక పోలీసుల సహకారం కూడా ఎంతో అవసరం. వారి సహాయ సహకారాలు తోడ్పాటు లేకుండా సమాచారం సేకరించి వీటిని నిరోధించడం సాధ్యం కాకపోవచ్చు. స్థానిక పోలీసులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలి.వారి పరిధిలో పెద్దఎత్తునమాదకద్రవ్యాలు పట్టుబడితే వారిని కూడా బాధ్యులను చేయాలి. మానవ జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ మాదక ద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. ఏదో ఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే ఆగే అవకాశాలు లేవు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలు చేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా మాదకద్రవ్యాల ఉత్పత్తిలో, రవాణాలో, వినియోగంలో పట్టుబడితే జీవితకాలం జైళ్లలో మగ్గిపోవాల్సి వస్తుందనే భయం నేరస్తుల్లో ఏర్పడితే తప్ప ఆ మహమ్మారికి అడ్డుకట్టవేయలేం. రాజకీయలకు అతీతంగా అందరూ నేతలు, స్వచ్ఛంధ సంస్థలు, కలిసికట్టుగా ఈ రక్కసిని మట్టుపెట్టే యజ్ఞంలో పాలుపంచుకోవాలి. ●

# బీమారు రాష్ట్రాల కోసం దేశాన్ని విభజించి పాలిస్తారా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ఏ దేశానికైనా రాష్ట్రాల సాధికారిత ముఖ్యమం. కేంద్రం కింద రాష్ట్రాలు నలిగిపోకూడదు. తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఒకరకమైన విధానాలు, ఇతర పార్టీలు పాలనలో ఉన్న రాష్ట్రాలలో వేరే రకమైన విధానాల వలన దేశ సమైక్యత సమగ్రత దెబ్బతింటుంది. భారతదేశం కేంద్రీకృత సమాఖ్య వ్యవస్థగా పుట్టింది. ఈ సమాఖ్య వ్యవస్థలో అన్ని రాష్ట్రాలకు సమానావకాశాలు కేంద్రప్రభుత్వం కల్పించాలి. నేడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం జనాభా ప్రాతి పదికన పార్లమెంటరీ స్థానాలను, అసెంబ్లీస్థానాలను,నిర్ణయిస్తూ డీలిమిటేషన్ చేపట్టడం చూస్తున్నాం. బిజెపి పాలిత రాష్ట్రాలలో (వీటినే భీమారు స్టేట్స్) అధిక జనాభా గల రాష్ట్రాలుగా ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే ప్రస్తుత దక్షిణాది రాష్ట్రాల129 లోక్‌సభ సీట్లలో 20సీట్లు కోల్పోయి వారి భాగస్వామ్యం లోక్‌భలో 24 శాతం నుంచి 16 శాతానికి తగ్గిపోతుంది. పెరుగుతున్న జనాభాకి కావలసిన వసతులు కల్పించలేమని 1970లలో జనాభా పెరుగుదలను గణనీయంగా దక్షిణాది రాష్ట్రాలు తగ్గించుకుంటే అదే నేడు దక్షిణాది రాష్ట్రాలకు శాపంగా మారింది. దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు పాలనాపరమైన విషయాలలో పార్లమెంట్లో వారి పాత్ర ఉత్తరాది రాష్ట్ర జనాభా ఆధిక్యం వలన తగ్గిపోతున్నది. ఐదు దక్షిణాది రాష్ట్రాల పన్నుల రాబడివాటా 36శాతం కాగా 24 ఉత్తరాది రాష్ట్రాల పన్నుల వాటా 64శాతమే. దక్షిణాది రాష్ట్రాల వాటా 36శాతం అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి దక్షిణాది రాష్ట్రాలు పొందుతున్నది కేవలం 18.6 శాతం మాత్రమే. ఆదాయం కొద్ది జీఎస్టీ జనాభా కొద్దీ ఆదాయ పంపిణీ అంటూ దక్షిణాది రాష్ట్రాలు రూపాయి ఇస్తే వారికితిరిగి 30పైసలు మాత్రమే ఇస్తూ, అదే ఉత్తరాది రాష్ట్రాలు రూపాయి ఇస్తే నాలుగు రూపాయల వరకు వారి జనాభా పేదరికంలో ఉంటుందని ఇతర కారణాలు చెప్పి దేశఆదాయ వనరులను నేడు అప్పగించడం సమాఖ్య వ్యవస్థకు పూర్తిగా వ్యతిరేకమైనది. ఆశిష్‌బోస్ అనే జనాభా శాస్త్రవేత్త 1980 లలో బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలను భీమారు రాష్ట్రాలుగా అంటే జనాభా పరంగా ఆయుష్ ప్రమాణం పేదరికం, నిరుద్యోగం తలసరి ఆదాయం అత్యల్పస్థాయిలో ఉండి కనీస జీవన ప్రమాణాన్నికూడా పొందని జనాభా ఎక్కువగా ఉండడంతో భీమారు రాష్ట్రాలుగా బీమా రు అంటే వ్యాధిగ్రస్థమైన రాష్ట్రాలుగా పేర్కొంటారు. ప్రజల జీవన ప్రమాణాల రీత్యా ఈబీమారు రాష్ట్రాలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే చాలా వెనుకబడి ఉన్నాయి. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ ఇండెక్స్ 2024లో మన దేశం 112దేశాలలో 105నది. దీనికి కారణంపైన పేర్కొన్న బీమారు రాష్ట్రాలలో అనేక జిల్లాల్లో కడు పేదరికంలో అల్పాభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలుగా ఉండడంప్రధాన కారణం. ఇక్కడ ప్రజలు పేదరికంలో ఉపాధి అవకాశాలు లేక కొనుగోలుశక్తి అతి తక్కువగా, పోషక ఆహార లోపంతో ఆయుష్ ప్రమాణం అత్యల్ప స్థాయిలో ఉన్నది. దీనికి ప్రధానమైన కారణం ఈ రాష్ట్రాలలో జనాభా నియంత్రణ అమలు ఆశించిన మేరకు ఆనాడు జరగలేదు. 1970లలో అప్పటి ప్రభుత్వాలు జనాభా నియంత్రణ చేస్తే తప్ప మానవ వనరులను విద్య,వైద్య ఆదాయపరంగా అభివృద్ధి చేయలేమని కుటుంబ నియంత్రణతోనే మానవాభి వృద్ధి జరుగుతుందని కుటుంబ నియంత్రణ దేశవ్యాప్తంగా చేపట్టగా దక్షిణాది రాష్ట్రాలు ఈ విధానాన్ని అమలుచేయడం వలన నేడు దక్షిణాది రాష్ట్రాల జనాభా తగ్గుతూ వచ్చింది. అయితే ఈ బీమారు స్టేట్స్ కుటుంబ నియంత్రణను తూతూ మంత్రంగా అమలు చేయడంవలన జనాభా పెరిగింది. ఇప్పుడు జనాభాపరంగా దేశంలో డీలిమిటేషన్ చేసి పార్లమెంట్ సీట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వంచూస్తోంది. బీమారు స్టేట్స్‌లో పార్లమెంటరీ సభ్యులను పెంచి పార్లమెంటును వారి అజమాయిషిలో అంటే ఉత్తరాది లేదా బీమారి స్టేట్స్ కనుసనుల్లోపెట్టి దేశ ఖజానాను కైవసం చేసుకునేందుకేనా? ఇప్పటికే ఉత్తరాది రాష్ట్రాలు పెట్టుబడిదారుల కనుసనుల్లో దేశంలోని ఖనిజ నిక్షేపాలు, ఓడరేవులు, బ్యాంకులు ఉన్నాయి. ఖనిజ సంపదను దోచుకునేందుకు అడ్డు వస్తున్నారని అడవులలో గిరిజనులను సైతం వదలడం లేదు. నేడు బీమారి రాష్ట్రాలకు తోడుగా ఉత్తరాఖండ్, జార్ఖండ్,చత్తీస్గఢ్ కొత్తగా బీమారి స్టేట్స్ పక్కన చేరినందున ఉత్తర భారత దేశం అంతా బీమారిగానే గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ ఇండెక్స్ ద్వారా నిరూపింపబడినది. జనాభాను నియంత్రించండి దేశ అభివృద్ధికి తోడ్పడండి అన్న నాటి కేంద్రప్రభుత్వం ఆదేశానుసారం కుటుంబ నియంత్రణను పాటించడమేకాదు గణనీయ ఆర్థిక అభివృద్ధిని సాధించాయి.దక్షిణ భారత రాష్ట్రాలు కానీ దీనికి భిన్నంగా జనాభా నియంత్రణను పాటించని ఉత్తరాది రాష్ట్రాలు చాలావరకు అధిక జనాభాకు పేదరికానికి నిలయాలై బీమారి రాష్ట్రాలుగాఉన్నాయి. నేడుజనాభాను బట్టి దేశ ఆదాయాన్ని పంపిణీ చేస్తే కష్టపడి అభివృద్ధి సాధించిన దక్షిణాది రాష్ట్రాల ఆదాయమంతా ఈ బీమారి రాష్ట్రాలకు బదలాయించడం ఉత్తర భారత దేశ పాలకుల రాజనీతి పరిపక్వతఎంత మాత్రమూ సందేహించవలసిన అవసరంలేదు.ప్రజలు ఉద్యమాలకు పూనుకోకముందేభారత జాతీయ సమైక్యతను కాపాడుతారని ఆశిస్తున్నారు. ●

# ఉద్యమకారుల పెన్షన్లకు తొలగనున్న తెర



ప్రొ. ననుమాస స్వామి

తెలంగాణ నిత్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుంది. 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం మొదలై 1970దాకా కొనసాగింది. అప్పుడు 369మంది ఉద్యమకారులు పోలీస్ కాల్పుల్లో మరణించినప్పటికీ ప్రధాని ఇందిరా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయలేదు. అప్పుడే 'ఇందిరాగాంధీని బలి దేవతం'టూ ప్రజలు నిరసించారు. అయితే, అదే సమయంలో హిమాచల్ ప్రదేశ్‌ని కొత్త రాష్ట్రంగా ప్రకటించడం పుండు మీద కారం చల్లినట్లైంది. చింత చచ్చినా పులుపు చావలేదనే సామెతగా కాంగ్రెస్, తెలుగుదేశం పాలనలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగినప్పుడల్లా ఉద్యమం తెరమీదికి వచ్చేది. అరవై ఏండ్ల ఉద్యమ తెలంగాణ కోసం 'ఎన్నారై'లు సైతం నడుం బిగించి ఉద్యమం చేశారంటే అతిశయోక్తిగాదు.ప్రత్యేక తెలంగాణరాష్ట్రం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన తొలి(1969)తెలంగాణ ఉద్యమకారుల అనంత త్యాగాలపై పాలకులు చూపుతున్న తీవ్ర వివక్షతను మండలిలో, అసెంబ్లీలోనూ ప్రజా ప్రతినిధులు కొందరు లేవనెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమకారుల బాధ్యతను అప్పజెప్పిన ప్రజా ప్రతినిధిగాక వేరే సభ్యులు శాసనసభల్లో లేవనెత్తడం శుభ పరిణామం. అడుగంటిన ఉద్యమకారుల ఆశలు చిగురించడమేకాదు భావికి భరోసానిచ్చాయి. పదేండ్లుగా నలుగుతున్నతొలి ఉద్యమకారుల పెన్షన్ల సమస్య పరిష్కారమయ్యే దిశగా అడుగులు పడ్తున్నాయి. 2018 నుండి తెలంగాణ హై కోర్ట్ మెట్లెక్కి గుర్తింపు పొందిన 278 మంది తొలి ఉద్యమకారుల మనస్సులు ఇప్పుడు నెమ్మదించాయి. తల్లి ఎదమీద పాలకుపునుకులాడే శిశువుల్లా తెలంగాణ తొలి ఉద్యమకారులు తండ్లాడిండు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే 1969 ఉద్యమకారుల నాయకుడొకరు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని 2015లో కల్సి జైలుపాలైన ఉద్యమకారులకు పెన్షన్లను ఇవ్వాలని




కోరారు. ఆయన భూరి మనస్సుతో నూతన తెలంగాణ రెండో అవతరణ(2016) దినోత్సవ వేడుకల్లో 100మంది ఉద్యమకారులకు పెన్షన్ అమలుకు ఒక జాబితా తయారు చేసి ప్రకటించబోయారు. నకిలీ ఉద్యమకారులు ఆ పెన్షన్ జాబితాను వేడుకల సభలోనే తీవ్రంగా అడ్డుకొన్నారు. ఉద్యమ కిశోరాలు షాక్‌కు గురయ్యారు. అంతేగాదు సభ రసాభాసమవుతుందని ముఖ్యమంత్రి ముందేగ్రహించి రాష్ట్ర గవర్నర్ మాట్లాడ్డం ఆపగానే తాను ప్రసంగించకుండానే ఆ వేదిక దిగి పోయిన దుర్గతి పట్టింది. అంతే ఆనాటి నుండి 2018వరకు ఉద్యమకారుల పెన్షన్ల ఊసేఎత్తలేదు. న్యాయానికి ఊపిరి పోసిన హైకోర్ట్ ఉద్యమంలో చావడమే తప్ప చంపడం తెలియని వారు తెలంగాణ తొలి ఉద్యమకారులు. అంతేగాదు బుల్లెట్లకు గుండె చూపారేగానీ ఆత్మహత్యలకు ఎవరూ పాల్పడలేదు. 1969లో సెంట్రల్ జైలు, యూనివర్సిటీ కాలేజీలు, ప్రభుత్వ కాలేజీలు, పాఠశాలలు జైలుగా మార్చి ఉద్యమకారుల్ని నిర్బంధించిన దారుణమైన కాలం. పోలీస్ కాల్పుల్లో చనిపోయిన వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. పి.డి.చట్టం, 353,341,143 సెక్షన్స్ కింద కేసులు పెట్టి ప్రభుత్వం సెంట్రల్ జైల్లో తోసేసింది.1969 ఉద్యమంలో లాఠీదెబ్బలు, జైలులో శిక్షలవల్ల కుటుంబాలు విచ్ఛిన్నం అవడమేకాదు ప్రభుత్వ ఉద్యోగాలకు దూరమైపోయారు. దానితో కటిక పేదరికాన్ని ఇన్నాళ్లుగా అనుభవిస్తూ వచ్చారు. కాటికి కాలుచాచి, రాణుగుల్లా దుర్భరమైన జీవితాన్ని భరించలేక 2018లో తొలి ఉద్యమకారులు కొందరు హైకోర్ట్ మెట్లెక్కారు. ఉద్యమకారుల త్యాగాలవల్లే రాష్ట్రం ఏర్పడిందని పెన్షన్లు వారి హక్కు అంటూ ఉద్యమకారులు పెన్షన్ రూపొందించమని, పెన్షన్లతోబాటు ఇతర రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తే వారికి పెన్షన్లు కల్పించాలని తెలంగాణ హైకోర్ట్ 2023లోనే ప్రభుత్వాన్ని ఆదేశించింది. సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించిన 278 మంది ఉద్యమకారులు ఇటీవల తెలంగాణ హైకోర్టు నుండి పెన్షన్ అర్హత సంపాదించారు. నూతన రాష్ట్రాలు,ఉత్తర్ ఖండ్, జార్ఖండ్ రాష్ట్ర ఉద్యమకారులకు 2011లో, కేంద్ర పాలిత ప్రాంతమైన లక్ష్యదీప్ రాష్ట్రంలో ఇటీవల పెన్షన్లు అమలు చేస్తున్నారు. ఈ రేవంత్ ప్రభుత్వం తరఫున త్యాగఘనుల వారసులు రాహుల్, ప్రియాంక గాంధీ హామీ ఇచ్చిన తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్లు, భూమి, ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తే కబోదుల కళ్లు తుడిచినట్టవుతుంది. ●

# గుంటూరు నగరంలో నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటుకు సన్నహాలు

**గుంటూరు కార్పొరేషన్,మార్చి 28,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఫుడ్ జోన్ ఏర్పాటుకు గుర్తించిన ప్రాంతాల్లో స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాలు, సూచనలు తీసుకొని



త్వరలో ఒక ప్రాంతాన్ని నిర్ణయిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ తెలిపారు. శుక్రవారం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి అధికారులతో కలిసి అరండల్ పేట 4వ లైన్, పిచ్చుకల్ గుంట ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ల ఏర్పాటు పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, ఇప్పటికే పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే లతో కలిసి బ్రాడీపేట 4వ లైన్ ని పరిశీలించామన్నారు. అరండల్ పేట 4వ లైన్, పిచ్చుకల గుంట లైన్ లు కూడా ఫుడ్ జోన్ల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటాయన్న సూచనలకు అనుగుణంగా పరిశీలించామన్నారు. ప్రధానంగా నివాస ప్రాంతాలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే రోడ్లపై ఆక్రమణల తొలగింపు, విస్తరణ పనులు త్వరలో చేపట్టి వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ, నగరంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని ఎప్పటి నుండో ప్రజలు కోరుతున్నా రని, అందుకు అనుగుణంగా అనుకూలమైన ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తున్నా మన్నారు. అలాగే శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభానికి ముందే ట్రాఫిక్ రద్దీ నియంత్రణ కోసం బ్రాడీపేట అరండల్ పేటల్లో రోడ్ల ఆక్రమణలను తొలగించుకోవడం, అవసరమైన ప్రాంతాల్లో విస్తరణ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పర్యటనలో కార్పొరేటర్ ఎం.శ్రీవల్లి, డిఈఈ రమేష్ బాబు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జిల్లాలో10పరీక్షలకు 28475మంది విద్యార్థులు హాజరు

**గుంటూరు విద్య,మార్చి 28,ప్రభాతవార్త :** జిల్లాలో శుక్రవారం జరిగిన 10వ తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 28475మంది విద్యార్థులు హాజరయ్యారు. 10వ తరగతి రెగ్యులర్ విద్యార్థులు 27574మందికి గాను, 27403 మంది హాజరయ్యారు. 171మంది గైర్హాజరయ్యారు. ప్రవేటుగా పరీక్షకు 353మంది హాజరు కావలసి ఉండగా 275మంది హాజరయ్యారు. 78మంది గైర్హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ ద్వారా 1051మంది హాజరు కావలసి ఉండగా 797మంది హాజరయ్యారు. 254మంది గైర్హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక 4పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ బృందాలు 45పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు వెల్లడించారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన 21మంది పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలు అందించిన బాపట్లజిల్లా ఎస్పీ

**బాపట్ల,మార్చి28,ప్రభాతవార్త:** విధి నిర్వహణ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 21 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రత్యేకంగా



అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసినారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడికి నేరం జరిగిన 9 నెలల లోపే జీవిత ఖైదు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న ఇంకొల్లు సీఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్సై రమేష్, కోర్టు కానిస్టేబుల్ నాగేశ్వరరావు లను, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులోని నిందితునికి యావజ్జీవ కరాగర శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, బాపట్ల రూరల్ కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ శివయ్య లను లోక్ అదాలత్ లో రాజీమార్గంలో ఎక్కువ కేసులు పరిష్కరించిన కర్లపాలెం ఎస్సై రవీంద్ర, అద్దంకి సీఐ సుబ్బరాజు, చీరాల వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు లను, సైబర్ నేరాలను ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్ఐ శ్రీకాంత్, చీరాల టూ టౌన్ సిఐ నాగభూషణం, అమర్తలూరు ఎస్సై అమరవర్ధన్, సైబర్ సెల్ మహిళా కానిస్టేబుల్ కీర్తి, ఐటీ కోడ్ మహిళా కానిస్టేబుల్ తబిత, ఐటి కోర్ కానిస్టేబుల్ రామ్మోహన్ రావు లను, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సోషల్ మీడియా సెల్ కానిస్టేబుల్ రాజకుమార్, డిసిఆర్బి కానిస్టేబుల్ సువర్ణరాజు, వెంకటేశ్వర్లు లను, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల సాధికారత మరియు లింగ సమానత్వం చాటే విధంగా వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన ఉమెన్ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, మహిళా కానిస్టేబుల్ వెన్నెల లను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ సెల్ సీఐ శ్రీనివాసులు, ఎస్సై శ్రీనివాసరావు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి స్వయంగా ప్రశంసా పత్రాలు అందజేసినారు.

# పల్నాడుజిల్లా కలెక్టర్,ఎస్పీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు, జేసి సూరజ్‌గనోరే ల ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు



చేసింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ, జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే, రంగిశెట్టి రామకృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఉపవాస దీక్షలు విరమించిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును వడ్డించారు. అదే విధంగా ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, ప్రత్తిపాటి పుల్లారావులు ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలను తెలియజేశారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరికీ సుఖ సంతోషాలను అందించాలని ఆకాంక్షించారు. ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రేమ, సోదరభావం, దయ కలిగి ఉండటమే రంజాన్ పర్వదిన సందేశమని తెలియజేశారు.

# ట్రాఫిక్ విభాగ పోలీసు అధికారులు,సిబ్బందికి సమ్మర్ టోపీలు, కళ్లజోళ్ళను అందించిన గుంటూరుజిల్లా ఎస్పీ

**గుంటూరు క్రైమ్,మార్చి 28,ప్రభాతవార్త :** ట్రాఫిక్ విభాగ పోలీసు అధికారులు,సిబ్బందికి సమ్మర్ టోపీలు,కళ్ళజోళ్ళను ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పంపిణీచేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి సతీష్‌కుమార్ మాట్లాడుతూ మండుతున్న ఎండల్లో వేసవి తాపానికి తట్టుకొని ట్రాఫిక్ విదులు నిర్వర్తించడానికి పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఎంతో ఉపయోగ పడతాయన్నారు. గ్రేటర్ వాసవి క్లబ్ తరపున సుమారు 200యూనిట్లు టోపీలు,కళ్ళజోళ్ళు బహుకరించిన చీతిరాల శేఖర్ ,కొత్తూరు అశోక్ లను అభినందించి వారి తరుపు హాజరైన కొత్తూరు హేమంత్‌ను దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎస్పీ,ట్రైనీ ఐపిఎస్ దీక్ష,ట్రాఫిక్ డీఎస్పీ పాటు ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్‌కుమార్,వెస్ట్ ట్రాఫిక్ సిఐ సింగయ్య,ఎస్సైలు రవీంద్రబాబు,హరి,ఇతర ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడలతో శారీరక,మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్,మార్చి 28,ప్రభాతవార్త :** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో టిడిపి నాయకుడు "తిరివీధి హరికృష్ణ" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టి-20నాక్ అవుట్ టోర్నమెంట్ సీజన్-2 ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవి ముఖ్యఅతిధిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఒత్తిడి జీవితంలో ప్రతి ఒక్కరు సతమతం అవుతున్నారని, వారంలో ఒక రోజు ఖచ్చితంగా క్రీడలకు కేటాయిస్తే మానసిక ఉల్లాసంతో పాటు మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కొల్లి అనిల్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ రాజా, కొండబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.



గుంటూరు వార్త

# సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టరు

**గుంటూరు,మార్చి 28,ప్రభాతవార్త :** తుళ్ళూరు మండలం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో మార్చి 30న పీ-4 విధానాన్ని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభించనున్న నేపద్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్,జేసి ఏ.భార్గవ్‌తేజ తో కలసి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సీఎం మార్చి 30న ప్రభుత్వ,ప్రైవేట్,ప్రజల భాగస్వామ్యంతో పి-4 విధానాన్ని లాంఛనంగా



ప్రారంభించనున్నారన్నారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని, తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అధికారులందరూ తమకు కేటాయించిన విధులనుతప్పకుండా పాటించి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ జ్యోతిబసు, పిడి డ్వామా శంకర్, డిపిఓ నాగసాయి కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ కళ్యాణచక్రవర్తి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వేంకటేశ్వర్లు, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, డిసిహెచ్ ఎస్ మయానా మజీదాబి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి, తుళ్ళూరు, గుంటూరు పశ్చిమ మండల తహసీల్దార్లు సుజాత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయాలి


**-బాపట్లజిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**



**బాపట్ల,మార్చి28,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రిశ్రీ నారాచంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఏప్రిల్ 1వ తేదీన ముఖ్యమంత్రి పర్యటించనున్న చిన్నగంజాం మండలం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రంలోగా ముఖ్యమంత్రి హెలిప్యాడ్ పనులను పూర్తి చేయాలని ఆర్ బి ఇంజనీర్లకు చెప్పారు. ముఖ్య మంత్రిపాల్గొనే సభా వేదిక వద్ద బ్యారికెడ్ లను ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ముఖ్య మంత్రి పాల్గొనే ప్రజావేదికను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ప్రజా వేదికను సౌకర్య వంతంగా తయారు చేయాలని ఆయన అన్నారు. ముఖ్య మంత్రి సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్య మంత్రి సభకు వచ్చే ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్త కుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ముఖ్య మంత్రి కోసం మరియు ప్రజా ప్రతినిధుల కోసం గ్రీన్ రూమ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా వేదిక వద్ద 2వేల మంది కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. పేదల సేవలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించవలసిందిగా జిల్లారెవెన్యూ అధికారికి చెప్పారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన సూచించారు

# పిఎం విశ్వకర్మ యోజనపై సమావేశం

**గుంటూరు ,మార్చి 28,ప్రభాతవార్త :** జిల్లాలో పిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు నిర్దేశించిన కార్యక్రమాలపై శిక్షణను అందించి బ్యాంకర్ల ద్వారా రుణాలు మంజూరు చేయించి యూనిట్లు సక్రమంగా గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన పిఎం విశ్వకర్మ యోజన జిల్లా



ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం విశ్వకర్మ యోజనలో శిక్షణ పూర్తయిన 2760మంది అభ్యర్థులకు స్టైయిఫండ్, టూల్ కిట్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకర్లు తిరస్కరించిన సీఎం విశ్వకర్మ యోజన దరఖాస్తులకు కారణాలను వివరిస్తూ వాటిని పరిష్కరించడానికి ఉన్న అవకాశాలపై నివేదిక అందించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ.జయలక్ష్మి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, పిఎం విశ్వకర్మ యోజన జిల్లా మేనేజర్ మహేష్, నగరపాలక సంస్థ పీవో రామారావు, గ్రామ, వార్డు సచివాలయ కోఆర్డినేటర్ మోహన్‌రెడ్డి, డోమైన్ ఎక్స్‌ఫర్ట్స్ పాటిబండ్ల రామకృష్ణ, తులిమెళ్ళ రామకృష్ణ, చరకా కుమార్‌గౌడ్, శిక్షణకేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద ముస్లీం ఇంట ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

**మంగళగిరి మార్చి 28,ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ వేళ మంగళగిరి బస్టాండ్ సమీపంలోని పేద ముస్లీం మైనార్టీ సోదరుడు షేక్ షహెన్షా నివాసాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా సందర్శించారు. షహెన్షా కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి లోకేష్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా షహెన్షా నివాసానికి చేరుకున్న మంత్రి లోకేష్ వుధూ(కాళ్లు, చేతులు కడుక్కోవడం) నిర్వహించి ముస్లీంల సంప్రదాయ కుఫీ టోపీ ధరించారు. అనంతరం సదరు ముస్లీం సోదరుడితో పాటు కుటుంబ సభ్యులకు పండ్లు



తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

**కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి లోకేష్ :** ఇఫ్తార్ విందు సందర్భంగా షహెన్షా నివసిస్తున్న ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను మంత్రి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. షెహెన్షా తల్లిదండ్రులు షేక్ జమాలుద్దీన్, రెహ్మాతున్నీసాలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏం పనిచేస్తారని జమాలుద్దీన్ ను మంత్రి ప్రశ్నించగా తాను టైలర్ నని, 50 ఏళ్లుగా టైలరింగ్ వృత్తి చేసుకుని కుటుంబాన్ని పోషించానని, ఇప్పుడు తన వయసు 70 ఏళ్లు పైబడటంతో ఆరోగ్యం సహకరించక ఇంటివద్దనే ఉంటున్నానని బదులిచ్చారు. కూటమి ప్రభుత్వం సకాలంలో అందించే రూ.4వేల వృద్ధాప్య పెన్షన్ తో ఎంతో భరోసా లభిస్తోందని చెప్పారు. పెన్షన్ ఒకటో తేదీనే అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఆదేశించారని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా కూటమి ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ ను రూ.4వేలు అందిస్తోందని మంత్రి చెప్పారు. ఎంతమంది సంతానం అని మంత్రి ప్రశ్నించగా.. తనకు ఆరుగురు కుమార్తెలు, ఒక కుమారుడని బదులిచ్చారు. అందరికీ వివాహాలు పూర్తయి, మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారని బదులిచ్చారు. తన నలుగురు కుమార్తెలు మంగళగిరి పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటారని, ఇద్దరు కుమార్తెలు గుంటూరులో నివసిస్తారని బదులిచ్చారు. కుమారుడు షహెన్షా కష్టపడి పనిచేస్తాడని, అతనికి ముగ్గురు కుమార్తెలని బదులిచ్చారు.

**ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం:** మాలుద్దీన్ మనవళ్ల, మనవరాళ్లను ఏం చదువుతున్నారని మంత్రి వాకబు చేశారు. తాము దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నామని బదులిచ్చారు. ఇష్టమైన సబ్జెక్ట్ ఏంటని ప్రశ్నించగా.. ఇంగ్లీష్ అని బదులిచ్చారు. అందరూ గర్వపడేవిధంగా చదవాలని మంత్రి వారిని ప్రోత్సహించారు. పిల్లలను చదివించే ఆర్థిక స్థోమత లేదని జమాలుద్దీన్ బదులివ్వగా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని, పిల్లలను బాగా చదివించాలని, కనీసం 12వ తరగతి వరకు చదివిస్తే.. వృత్తి విద్య శిక్షణ ద్వారా హెల్త్ కేర్, పర్యాటక రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, ఇంటర్ విద్య కరిక్యులమ్ లోనూ అనేక మార్పులు తీసుకువస్తున్నామని చెప్పారు. స్వచ్ఛతలో మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దుతామని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ వాటర్ పనులు మే నెల నుంచి ప్రారంభిస్తామని తెలిపారు.

**కుటుంబ బాధ్యత తీసుకుంటానని, ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ:** షహెన్షా నివసిస్తున్న



ఇంటిని మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. సెంటు స్థలంలో ఇప్పుడుంటున్న రేకుల ఇంటిని తన తండ్రి నిర్మించి ఇచ్చారని, ఇరుకుగా మారడంతో ఇబ్బందులు పడుతున్నామని జమాలుద్దీన్ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ.. కుటుంబ బాధ్యత తాను తీసుకుంటానని, నూతన ఇల్లు నిర్మించి ఇస్తానని, దిగులుపడవద్దని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించాలని, ఉద్యోగాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. ధాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ అని, ఈ మాసంలో ముస్లీం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తారన్నారు. తాను పుట్టిపెరిగింది హైదరాబాద్ లోనని, హలీమ్ ను ఇష్టంగా తింటామని చెప్పారు. తమ ఇంటిని సందర్శించి.. మంత్రి నారా లోకేష్ ఇఫ్తార్ విందు స్వీకరించడంపై షహెన్షా, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ షహెన్షా కుటుంబానికి పవిత్ర ఖురాన్ గ్రంథంతో పాటు రంజాన్ బహుమతిని అందజేశారు.

# ఆస్తి పన్ను చెల్లించటానికి 3రోజులే గడువు


**గుంటూరు కార్పొరేషన్,మార్చి 28,ప్రభాతవార్త :** ఆస్తి పన్ను చెల్లించటానికి ఈ నెలాఖరు వరకే (3 రోజులే) గడువు ఉన్నందున ఈ నెల 30,31 తేదీల్లో ఉగాది, రంజాన్ పండుగ సెలవు రోజులైనప్పటికీ పన్ను చెల్లింపుదారులకు



సౌలభ్యంగా జీఎంసి ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లు ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పని చేస్తాయని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఆస్తి పన్ను వడ్డీపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 50 శాతం రాయితీని వినియోగించుకొని పన్ను చెల్లించడానికి 3 రోజులే గడువు ఉన్నందున, సెలవు రోజుల్లోనూ పన్ను చెల్లించడానికి వచ్చే వారికి వీలుగా ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. కౌంటర్ల పెంపు చేయడంతో పాటు ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పని చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. వడ్డీ రాయితీతో పన్ను చెల్లించడానికి చివరి అవకాశం కనుక ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని జీఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లోని ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లలో పన్ను చెల్లించి, నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. శుక్రవారం రూ.2.50 కోట్లు పన్ను వసూళ్లు జరిగిందన్నారు. ఆస్తి అలాగే రెవెన్యూ సిబ్బంది, అధికారులు, ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్ల సిబ్బందికి కూడా ఈ 3 రోజులు సెలవులు రద్దు చేశామని, నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సేవా, సమానత్వం, సోదర భావం, క్షమా గుణాల కలయికే రంజాన్ మాస సారాంశం : గుంటూరు జిల్లా ఎస్పీ

**గుంటూరుతూర్పు,మార్చి28,ప్రభాతవార్త:** ఇఫ్తార్ విందు మత సామరస్యాన్ని చాటిందని, ముస్లిం సోదరుల(పోలీస్ అధికారులు మరియు సిబ్బంది) తో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ముస్లిం మార్గంలో నడవడానికి దోహదం చేస్తుందన్నారు. ఉపవాసాలు ఉండే ముస్లింలు వేసవి కాలంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు అన్ని పండుగలను ప్రశాంత వాతా వరణంలో కలిసి మెలిసి



సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తా యన్నారు. రంజాన్ మాసం త్యాగానికి, దానధర్మాలకు, దైవచింతనకు ప్రతీక అని, ఈ మాసంలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు చేయడం ద్వారా మనలోని చెడు ఆలోచనలను, అలవాట్ల ను విడిచిపెట్టి మంచి ఆనందోత్సవాల మధ్య నిర్వహించు కోవాలని సూచించారు. ఆకులవారి తోటలోని నూర్ మసీద్ నుండి వచ్చిన షేక్ ముఫ్తీ మన్సూర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ(క్రైమ్స్) సుప్రజ,ఎస్ బి డిఎస్పీ సీతారామయ్య డిఎస్పీలు అబ్దుల్ అజీజ్, అరవింద్, భానోదయ లు, సీఐలు అల్తాఫ్ హుస్సేన్, నజీర్ బేగ్, ఆర్ ఐ శ్రీహరి రెడ్డి , శివరామకృష్ణ, రామకృష్ణ రెడ్డి , ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు అకడమిక్ సెనెట్ సమావేశం

**గుంటూరు,మార్చి 28,ప్రభాతవార్త :** వర్సిటీ అకడమిక్ సెనెట్ సమావేశం జరగనుంది. ఉదయం 11గంటలకు ఇన్‌చార్జి విసి ఆచార్య కె.గంగాధరరావు అధ్యక్షతన సమావేశం జరగనుంది. సమావేశంలో వార్షిక బడ్జెట్, యాన్యువల్ రిపోర్టు, విద్యా విషయక సంబంధిత అంశాలపై సెనెట్ సభ్యులు చర్చిస్తారు. శుక్రవారం జరిగిన పాలకమండలి నిర్ణయాలుకూడా ఈ సేనేట్‌లో చర్చించనున్నారు. అలాగే వర్సిటీలో ఉన్న కొత్తకోర్సుల్లో కొన్నిటిని మూసివేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ సమావేశంలో ఇన్‌చార్జీ రెక్టార్ ఆచార్య రత్నషీలా మణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, మాజీ విసిలు, డీన్లు, బిఓఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, పాలకమండలి సభ్యులు, సెనెట్ సభ్యులు హాజరవుతారు.

# ఉపాధ్యక్షుని ఎన్నికకు దూరంగా వైకాపా ఎంపీటీసీలు

**- ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లనున్న ఎన్నికల అధికారి**

**కారంపూడి, మార్చి 28 ప్రభాతవార్త:** కారంపూడి మండల పరిషత్ ఉపాధ్యక్షుని ఎన్నికల హైడ్రామా మధ్య జరుగుతుంది. ఈ నెల 27న ఉపాధ్యక్షుని ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ఆదేశించడంతో మండలంలోని 14 ఎంపీటీసీలు ఉండగా అందులో 12 ఎంపీటీసీలో వైకాపాలో ఉన్నారు. హైకోర్టును ఆశ్రయించి ఉపాధ్యక్షుని ఎన్నికకు వస్తారని ఊహించిన అధికారులకు వైకాపా ఎంపీటీసీలు షాకిచ్చారు. శుక్రవారం వాయిదా పడిన ఉపాధ్యక్షుని ఎన్నికకు రాకపోవడం గమనార్హం. వైకాపాలోని కొందరు ఎంపీటీసీలు కూటమి నేతలతో కుమ్మక్కు అయినట్లు సమాచారం. రెండో రోజు కూడా ఉపాధ్యక్షుని ఎన్నిక వాయిదా పడింది. తెదేపాకు చెందిన పేటసన్నెగండ్ల ఎంపీటీసీ సభ్యులు గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య మాత్రమే హాజరు కావడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి సిద్ధలింగమూర్తి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఎదురు చూసిన అధికారులు సభ్యులు ఎన్నికకు రాకపోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరుణ్‌బాబు, రాష్ట్ర ఎన్నికల కమీషన్ దృష్టికి



తీసుకెళ్లనున్నట్లు సిద్ధలింగమూర్తి తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు జరిగిన నాటి నుంచి మండల పరిషత్ సభ్యులు కార్యాలయానికి దూరంగా ఉంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో వైకాపా ఎంపీటీసీ సభ్యులు రాకపోవడం గత రెండు, మూడు మండల పరిషత్ సమావేశాలకు అందుబాటులో లేకపోవడంతో అధికారులు సభ్యుల వద్దకు వెళ్లి సంతకాలు చేయించుకోవడం జరిగినట్లు తెలుస్తుందది. సభ్యులు కార్యాలయానికి దూరంగా ఉండటంతో అభివృద్ధి కుంటుపడింది. కూటమి నేతలు మండల పరిషత్‌పై కన్నేయడంతో వైకాపా ఎంపీటీసీలు దూరందూరంగా ఉంటున్నారు. మండల పరిషత్ పదవీ కాలం మరో సంవత్సరంపాటు ఉండటంతో ఏమి జరుగుతుందనేది వేచి చూడాల్సిందే.

# బడ్జెట్లో తాగునీరు, సైడు డ్రైయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యత

**పిడుగురాళ్ల, మార్చి 28 ప్రభాతవార్త:** గురజాల నగర పంచాయతీ కార్యాలయంలో 2025-2026 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్లో తాగునీటి అవసరాలకు, సైడు డ్రైయిన్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిచ్చారు. గురజాల నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇన్‌చార్జి చైర్మన్ షేక్ బడేజాని అధ్యక్షతన బడ్జెట్, సాధారణ సమావేశం నిర్వహించారు. 2025-2026 సంవత్సరానికి రూ. 3,75,06,500ల రాబడిని అంచనా వేయగా రూ. 2,87,80,000లను ఖర్చుగా అంచనా వేశారు. పట్టణంలో వీధి కుక్కలు, కోతుల బెడదను అరికట్టేందుకు నిధులు కేటాయించారు. 15వ ఆర్థిక సంఘం స్టేట్ డెవలప్‌మెంట్ ఫండ్ మైనింగ్ తదితర వాటి ద్వారా రూ. 6,40,70,000 నిధులు వస్తాయని బడ్జెట్ రూపొందించారు. ఈ సమావేశంలో కమిషనర్ శివన్నారాయణరావు, టీడీపీ ఫ్లోర్ లీడర్ వరలక్ష్మి బొల్లయ్య, ఏఈ మహ్మద్ ఖాసీం, టౌన్ ప్లానింగ్ అధికారిణి అనురాధ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎంలో జాతీయ పర్యావరణ పరిరక్షణ ప్రదర్శన

## -ఎగ్జిబిట్స్‌తో ఆకట్టుకున్న వివిధ యూనివర్సిటీల విద్యార్థులు

**మంగళగిరి, మార్చి 28,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జాతీయ పర్యావరణ పరిరక్షణ ప్రదర్శన జరిగింది.దేశవ్యాప్తంగా ఉన్న 58 యూనివర్సిటీలకు చెందిన 208మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శనలో



పాల్గొన్నారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎన్విరాన్‌మెంట్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ పర్యావరణ పరిరక్షణ ఎగ్జిబిషన్ ను యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. సదస్సులో ఎన్విరాన్‌మెంట్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రంగభాష్యం ప్రదర్శన ప్రాముఖ్యత,లక్ష్మాన్ని వివరించారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన రెండో ఎగ్జిబిషన్ కు పెద్దసంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం పర్యావరణ పట్ల వారికున్న ఆసక్తిని తెలియజేస్తుందన్నారు.

**-వివిధ రాష్ట్రాల నుంచి 58 ఎగ్జిబిట్స్ :** జాతీయ పర్యావరణ ప్రదర్శనకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఎగ్జిబిట్స్‌తో విద్యార్థులు హాజరయ్యారు. కేరళ, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన అగ్రికల్చర్ యూనివర్సిటీ, సింఘానియా యూనివర్సిటీ (రాజస్థాన్), గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్(ఒడిషా), ఇందిరాగాంధీ యూనివర్సిటీ (ఒడిషా), ఎస్ఆర్ యూనివర్సిటీ (వరంగల్), విజ్ఞాన్ వర్సిటీ (ఏపి),సవితా యూనివర్సిటీ (చెన్నై) తదితర యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి .పర్యావరణ పరిరక్షణ ప్రేరణతో కూడిన ఎగ్జిబిట్స్‌ను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు .పర్యావరణ స్థిరత్వానికి సంబంధించిన అంశాలతో తయారు చేసిన ఎగ్జిబిట్స్ విశేషాలను విద్యార్థులు వివరించారు. రాబోయే తరాలకు ఆరోగ్యకర సమాజాన్ని అందించాలన్న ఉద్దేశ్యాన్ని ఎగ్జిబిట్స్ ద్వారా విద్యార్థులు ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలుగా ఎంపికైన మొదటి మూడు ఎగ్జిబిట్స్‌కు నిర్వాహకులు నగదు బహుమతులను అందజేశారు. డ్రెహ్రాడూన్ కు చెందిన డూన్ గ్లోబల్ యూనివర్సిటీకి ప్రథమ బహుమతి రూ.20వేలు,విజ్ఞాన్ యూనివర్సిటీకి ద్వితీయ బహుమతి రూ.15వేలు,ఎస్ఆర్ యూనివర్సిటీ వరంగల్‌కు తృతీయ బహుమతి రూ.10వేలు నగదు బహుమతిని ప్రధానం చేశారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ సివి టామ్,డాక్టర్ షోజీ,డాక్టర్ శుభశ్రీ తదతరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో జాతీయ స్థాయి ఈతల పోటీలు

**తాడేపల్లి,మార్చి 28,ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఈనెల 29న జాతీయస్థాయి ఈత పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వర్సిటీలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పూల్లో ఈత పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.దేశ వ్యాప్తంగా వివిధ రకాల ఇంజనీరింగ్ కళాశాలలు,యూనివర్సిటీల నుండి విద్యార్థిని,విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొంటున్నారన్నారు.100మీటర్ల దూరం ఫ్రీస్టైల్,బ్యాక్ స్ట్రోక్,బ్రెస్ట్‌స్ట్రోక్,బట్టర్ ఫ్లై స్ట్రోక్ వంటి నాలుగు రకాల ఈత పోటీలతో పాటు ఫ్రీస్టైల్ రిలే 400మీటర్ల దూరం ఒక రకం ఈత పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రథమబహుమతి రూ.5000లు,ద్వితీయ బహుమతి రూ.3000లు తృతీయబహుమతి రూ.2000ల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఉదయం 8.30గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ,ప్రొఫెసర్ విసీలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ కె.రాజశేఖరరావు,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్,తదితరులు పాల్గొన్నారు.

# గోసంరక్షణ ఆశ్రమ నిర్మాణ గోడ ప్రతులను ఆవిష్కరించిన జీవీ

**వినుకొండ, మార్చి28,ప్రభాతవార్త:** కొండమెట్ల వద్ద వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం విశ్వమాత గోసంరక్షణ ఆశ్రమ నిర్మాణం గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమం ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ నిత్య



అన్నదాన సేవలను జాజుల మాల్యాద్రిని ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు వల్ల ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మికత నైతిక బలం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఏజీపీ ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు, పి. సైదారావు, పి.వి సురేష్‌బాబు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రమణారావు, కృష్ణవేణి, రామా వెంకటేశ్వర్లు, వై. నాగలక్ష్మి, గద్దం భ్రమరాంబ, పిచ్చయ్య భక్త బృందం పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల హృదయాలలో తెదేపా స్థానం సుస్థిరం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మార్చి28, ప్రభాతవార్త:** తెలుగు ప్రజల హృదయాలలో తెలుగుదేశం స్థానం ఎప్పుడూ సుస్థిరంగా ఉంటుందని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయాపార్టీకి లేని విలక్షణ, విభిన్నత, వినూత్నత తెలుగుదేశం పార్టీ స్వంతమని అన్నారు. ఆ లక్షణాలే పార్టీని తెలుగుజాతి ప్రజల మనసుల్లో నిలిపియాని అన్నారు. పార్టీ నిర్మాణం, బలోపేతంలో బాగస్వామ్యులైన కార్యకర్తలకు, నాయకులకు హృదయపూర్వక పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ అభినందనలు, శుభాకాంక్షలు ప్రత్తిపాటి తెలియచేశారు. తెలుగు ప్రజల ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ ఏర్పాటు చేసి ప్రకటన చేసిన మహూర్తబలం, వేళావిశేషం చాలా గొప్పదని అన్నారు. పేద,బడుగు, బలహీనవర్గాల స్వేచ్ఛ, సమానత్వం, ఆర్థిక పురోభివృద్ధి కోసం ఎన్టీఆర్ ఎంతో పాటుపడ్డారని అన్నారు. ఎన్టీఆర్ తరువాత పార్టీ పగ్గాలు చేపట్టిన చంద్రబాబు తెలుగుదేశం పార్టీ జాతిని ఖండాంతరాలలో ఇనుమడింపచేశారని అన్నారు. తెలుగువారి శక్తియుక్తులను ప్రపంచానికి పరిచయం చేసిన దార్శనీకుడిగా, తెలుగుమహిళల ఆర్థిక క్రమశిక్షణకు, ఓర్పు, నేర్పులతో కూడిన వారి నిర్వహణా సామర్థ్యాలను డ్వాక్రా సంఘాల రూపంలో బహిర్గతం చేసిన గొప్ప నాయకుడిగా చంద్రబాబు నిలిచారని అన్నారు.

# ఆత్మకూరులో సిమెంట్ బల్లలు ఏర్పాటు

**తాడేపల్లి,మార్చి 28,ప్రభాతవార్త :** ఆత్మకూరు ఇప్పటం రోడ్డు ఆంజనేయ నగర్‌లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో మంగళగిరి ఉమా యాదవ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఐదు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు.ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ తాడిబోయిన మహేష్‌యాదవ్ మాట్లాడుతూ పేదలు నివసించే ఆంజనేయనగర్‌లో సుమారు రూ.20వేలతో 5సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తమ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి లోకేష్ స్ఫూర్తితో నియోజకవర్గంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు గలవర్తి నాగేశ్వరరావు,నగర్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అవగాహనలో ఉగాది వేడుకలు

**గుంటూరు కల్చరల్,మార్చి 28,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో ఉగాది వేడుకలు నిర్వహించబడతాయని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఈ ఉగాది వేడుకల సందర్భంగా ఉగాది కవితాగోష్టి,హాస్యవల్లరి ,మంచిపాట-మాట కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహించబడతాయన్నారు.వేడుకలకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొంటారు.కవులు,కళాకారులు ఈ ఉగాది వేడుకల్లో పాల్గొనాల్సిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# వి అప్పాపురం ఇనాం భూములపై అభ్యంతరాలు తెలియజేయాలి

**నూజెండ్ల, మార్చి28,ప్రభాతవార్త:** మండలంలోని వి.అప్పాపురం గ్రామంలో ఇనాం భూముల సమస్య పరిష్కారం కొరకు ఫార్మ్ 5 నోటిఫికేషన్ తహశీల్దార్ జి. రమేష్‌కుమార్ శుక్రవారం విడుదల చేశారు.



భూముల సర్వే పూర్తి చేయడం జరిగిందని రైతులకు పట్టాలిచ్చేందుకు వారి భూ పత్రాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇనామ్ భూములు ఉన్న రైతులు అభ్యంతరాలను తహశీల్దార్ కార్యాలయంలో తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో విఆర్వో నాసర్‌సాహెబ్, పంచాయతీ కార్యదర్శులు ఎస్.కె జానీబాషా, టి. శివ, కోటేశ్వరరావు, సర్వే సహాయకులు పి. ప్రియాంక పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ఏప్రిల్ 2న ఇంటర్వ్యూలు

**వినుకొండ,మార్చి28,ప్రభాతవార్త:** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, సహాయకుల పోస్టుల భర్తీ కోసం అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం పూర్తయిందని వినుకొండ సీడిపివో ఎం. అనురాధ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వినుకొండ, నూజెండ్ల, శావల్యాపురం మండలాల్లో మొత్తం 12, కార్యకర్తలు-3, సహాయకులు-9 పోస్టుల భర్తీకి వచ్చే నెల ఏప్రిల్ 2న జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం నందు జరిగే ఇంటర్వ్యూలకి అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలియజేశారు.

# పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన కమిషన్ సభ్యురాలు

**యడ్లపాడు, మార్చి 28, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని ఎంపీయూపి పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ కమీషనర్ బత్తుల పద్మావతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ కిషోర వికాసం, డ్రాప్‌అవుట్స్ బాల్య వివాహాలు గురించి వివరించారు. పదవ తరగతి పరీక్షలు పూర్తిఅయిన తదుపరి పిల్లలు ఎక్కడ చదువుతున్నది గమనించాలని, వివిధ మాధ్యమాల ద్వారా



గ్రామాలలో మైకు ప్రచారం చేయించాలని, బాల్యవివాహాలు చేయరాదన్నారు. తదుపరి ఎర్రచెరువులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలచే యాక్టీవిటీస్ అడిగి తెల్సుకున్నారు. పిల్లలకు పెడుతున్న అహారాన్ని పరిశీలించారు. పిల్లల అండర్ వెయిట్, పిల్లల బరువులు తీసి 11వ నెంబరు రిజిష్టర్ పరిశీలించారు. అమెతోపాటు అయా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ఉన్నారు.

# గడువులోగా ఈకెవైసీ పూర్తిచేసుకోండి : తహశీల్దార్

**యడ్లపాడు, మార్చి 28, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలో జరుగుతున్న పౌర సరఫరాల శాఖ నిత్యాఅవసర సరుకుల ప్రజా పంపిణీకి సంబంధించిన ఈకెవైసీ కార్యక్రమాన్ని తహశీల్దార్ విజయశ్రీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఈనెల 31వ తేదితో గడువు పూర్తిఅవుతుందని,



డీలర్ల వద్ద, విఆర్వోల వద్ద ఈకెవైసీ నమోదు కాని లబ్దిదారుల వివరాలు ఉన్నాయని, వారి వద్దఉన్న పేర్లు వారు విధిగా తమ ఈకెవైసి పూర్తిచేసుకుంటేనే తదుపరి మాసంలో మీకు సంబంధించిన రేషన్ అందుతుందన్నారు. కార్యక్రమంలో ఉపతహశీల్దార్ మరియు సిఎస్‌డిటి ఎన్ అరురాధ, రెవెన్యూ అదికారులు పాల్గొన్నారు.

# స్వయం సంఘాల జీవనోపాధుల ప్రణాళికలపై అవగాహన

**యడ్లపాడు, మార్చి 28, ప్రభాతవార్త :** స్వయం సహాయ సంఘాలకు సంబంధించిన 2025-26సంవత్సరానికి గాను సంఘాల వార్షిక అప్పులు మరియు జీవనోపాదుల ప్రణాళికల తయారిపై వివోఎలు, ఉన్యుమరేటర్‌లకు మండల స్థాయిలో అవగాహన సమావేశం నిర్వహించారు. యడ్లపాడు గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ



సమావేశంలో ఎన్యూమరేటర్ ఎంపిక ఉండవలసిన అర్హతలు, సమాచార సేకరణలో రాజీలేని అంశాలపై అవగాహన కలుగ జేసారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు అర్ నాగలక్ష్మీ, సెక్రటరీ ఎ శ్రీలక్ష్మీ, ఎస్ఇఆర్‌పి ప్రాజక్టు ఎగ్జిక్యూటీవ్ టీమ్ మెంబర్ శివప్రసాదరెడ్డి, ఎపివో రవింద్రకుమార్, సీసీలు, సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# నేడు నాదెండ్ల మండలంలో విద్యుత్తు సరఫరా నిలిపివేయు ప్రాంతాలు

**నాదెండ్ల,మార్చి28,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామ పరిధిలో జాతీయ రహదారిపైన విద్యుత్‌లైన్ల మార్పిడి కారణంగా వేలూరురోడ్డు, జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న పరిశ్రమలు, ఐసియం కంపెనీ రోడ్డు, ముప్పావారి వీధి, తిమ్మాపురం పరిధిలోని పరిశ్రమలు, యంయల్ కంపెనీ గెస్ట్‌హౌస్ రోడ్డు ప్రాంతాలలో ఉదయం 9గంటలనుండి మద్యాహ్నం 1గంటవరకు గృహ, వాణిజ్య,చిన్న,భారీ తరహా పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా విద్యుత్ శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ శుక్రవారం కోరారు.

# గార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ

**చిలకలూరిపేట,మార్చి27,ప్రభాతవార్త:** గార్డ్స్ సంస్ద ఆధ్వర్వంలో రంజాన్ పండుగను



పురస్కరించుకొని పేద ముస్లీం కుటుంబాలకు 15కిలోల బియ్యంతోపాటు పండుగకు అవసరమైన నిత్యావసర సరుకులు, చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్ద ఉపాధ్యక్షులు గేరా యాకోబు మాట్లాడుతూ పట్టణం, పరిసర గ్రామాలలో 120 పేద ముస్లిం కుటుంబాలను గుర్తించి వారి నివాసాలకు వెళ్లి వీటిని అందచేసినట్లు తెలిపారు. స్నేహితులు, దాతల ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ పివి సుబ్బారావు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, వడ్డాన చంద్రం, న్యాయవాది శివనాగరాజు, యన్ దానయ్య, షేక్ బాజీ, జె బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేటరూరల్,మార్చి28,ప్రభాతవార్త:** మండలంలోని దండమూడి గ్రామంలో చప్పిడి బాలస్వామి వారి తల్లిదండ్రులు పెదచెన్నయ్య, పేరమ్మల జ్ఞాపకార్థం ఆర్‌సియం చర్చి గ్రౌండ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ప్రారంభించారు. కాటూరి మెడికల్ కళాశాల, మల్లెల శివనాగేశ్వరరావు సహకారంతో ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో గ్రామంలోని పేదలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. అదేవిధంగా పేద మహిళలకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఫాస్టర్ చప్పిడి



బాలస్వామి, మల్లెల శివనాగేశ్వరరావు, ఫాస్టర్ మరియదాసులు చేతులమీదుగా అందచేసారు.

# ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## -ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పవన్ కుమార్ ఏకా

**పొన్నూరు, మార్చి 28,ప్రభాతవార్త:** ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్), పొన్నూరు పుల్ అడిషనల్ చార్జి ఛైర్మన్ మండల న్యాయసేవాధికార సంస్థ, న్యాయమూర్తి పవన్‌కుమార్ ఏకా తెలిపారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన న్యాయ అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. బాలికల



పట్ల ఎవరైనా అసభ్యకరంగా, అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రులకు, ఆ తర్వాత పోలీసులకు తెలియజేయాలని, అటువంటివారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. 2012లో వచ్చిన పోక్సో చట్టంపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, ఈ చట్టం కింద కేసు నమోదైతే తీర్పులు కూడా వెను వెంటనే వస్తాయన్నారు. శిక్షలు కూడా కఠినంగా ఉంటాయన్నారు. ఈ విషయంలో న్యాయ వ్యవస్థ ఎప్పుడూ బాలబాలికలకు అండగా ఉంటుందని, న్యాయసేవాధికార సంస్థ సహాయపడుతుందని తెలిపారు. 18సంవత్సరాలలోపు బాల బాలికలకు చట్టాలపట్ల అవగాహన కల్పించడం కోసమే ఈ సదస్సును ఏర్పాటు చేశామన్నారు. చిన్నతనం నుంచే తల్లిదండ్రుల పట్ల, పెద్దల పట్ల గౌరవంతో మెలగాలని నైతిక విలువలు నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే లక్ష్యాలను చేరుకోవడం సులభమవుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల కదలికలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. పిల్లలను టీవి, సెల్‌ఫోన్ తదితర వాటికి దూరంగా ఉండాలన్నారు. పిల్లలు చదుపైనే ధ్యాస పెట్టే విధంగా తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి పవన్‌కుమార్ ఏకాతో పాటు పారా లీగల్ వాలంటీర్ జల్లి రమేష్ బాబు, పంచాయితీ కార్యదర్శి జి.రామకృష్ణ, గ్రామ సర్పంచి షేక్ బుడే తదితరులు పాల్గొన్నారు.

# నివాస ప్రాంతాల మధ్యలో మద్యం దుకాణం వద్దు

**రేపల్లె(నిజాంపట్నం), మార్చి 28, ప్రభాతవార్త :** నివాస ప్రాంతాల మధ్యలో మద్యం దుకాణం వద్దు అంటూ మండలంలోని పేటేరులో ప్రజలు, ఎంఆర్‌పి



ఎస్ నాయకులు, సిపిఐ, సిపిఎం నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నివాసం ఉండే చోట మద్యం షాపు ఏర్పాటు తగదన్నారు. నిబంధనలు ఎలా ఉన్నా ప్రజలు వ్యతిరేకిస్తే అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకుని మద్యం షాపు మరో చోట ఏర్పాటు చేయించా లన్నారు. ప్రజల, సిపిఎం, సిపిఐ, ఎంఆర్‌పిఎస్ నాయకుల ఆందోళనతో స్పందించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ షాపు యజమానితో చర్చించి మద్యం షాపు మరో చోటుకు తరలింపుకు ప్రయత్ని స్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పేటేరు కొత్తపేట, చందోలుగూడెం ప్రజలు, సిపిఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, పి నాగాంజనేయులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు భాస్కర్, కిషోర్, నాగేశ్వరరావు, భిక్షాలు, సిపిఎం పట్టణ కార్యదర్శి మణిలాల్ తదితరులున్నారు.

# సుమేధా హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ

**గుంటూరు విద్య,మార్చి 28,ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీవో కాలనీలోని సుమేధా హైస్కూల్ విద్యార్థులు యురేకా సైన్స్ ఎక్స్‌పో 2025రాష్ట్రస్థాయి పోటీల్లో మూడో స్థానం సాధించారని స్కూల్‌డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా నగరంలోని యూటిఎఫ్ కార్యాలయంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావుఅభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యురేకా సైన్స్ ఎక్స్‌పోరాష్ట్రస్థాయి పోటీల్లో గుంటూరు



నగరం నుంచి సుమేధా హైస్కూల్ విద్యార్థులు మూడో స్థానం సాధించడం నగరానికి గర్వకారణమని భవిష్యత్తులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు మొదటి స్థానం సాధించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు డాక్టర్ ఏఎస్ ప్రసాద్,జన విజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి ప్రసాద్,జన విజ్ఞాన వేదిక సభ్యులు టిఆర్ రమేష్,అక్బర్,జన చైతన్య వేదిక అధ్యక్షులు లక్ష్మణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు

## -రెవ.పాస్టర్ ఇసుకపాటి శ్యామ్‌కుమార్

**గుంటూరు విద్య,మార్చి 28,ప్రభాతవార్త :** దైవసేవకులు,దైవజనులు,సువార్తికులు,క్రైస్తవ తత్వం విశ్లేషకులు రెవ.పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం యావత్ క్రైస్తవ సమాజాన్ని కలవర పరిచిందని ఆయన మరణం తీరని లోటని,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తున్నట్లు ఏఈఎల్‌సి సొసైటీ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ రెవ.పాస్టర్ ఇసుకపాటి శ్యామ్ కుమార్ పేర్కొన్నారు.పాస్టర్ ప్రవీణ్‌కు నివాళులర్పిస్తూ శ్యామ్‌కుమార్ మాట్లాడారు.దేవుని సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన ప్రవీణ్ పగడాల దైవ సేవానిరతి ఎనలేనిదని,ఆయన ఆత్మకు శాంతి చూకూరాలని,ఇలాంటి సమయంలోనే కుటుంబ సభ్యులు గుండె ధైర్యంతో ఉండాలని,యావత్ దైవజనులు కూడా దు:ఖ సంద్రంలో మునిగి ఉన్నారని,కుటుంబ సభ్యులు గుండె నిబ్బరంతో ఉండాలని పాస్టర్ శ్యామ్‌కుమార్ ఓదార్పును అందించారు.ప్రవీణ్ మరణంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో దర్యాప్తు జరపాలని నిజానిజాలను వెలికి తీయాలని యావత్ క్రైస్తవ సమాజం ఆయన మరణం పట్ల నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని రెవ.శ్యామ్‌కుమార్ రాష్ట్రప్రభుత్వానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**తెనాలి, మార్చి 28 (ప్రభాతవార్త) :** పట్టణంలోని చంద్రబాబునాయుడు కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం



నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటిని సందర్శించి దోమల కారణమైన నీటి నమూనాలను తొలగించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దోమలు నిల్వనీటి యందు గుడ్లు పెట్టి పెద్ద దోమలుగా మారటానికి కనీసం 8నుంచి పది రోజులు సమయం పడుతుందన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసుకుంటే దోమ యొక్క గుడ్లు పెద్ద దోమలుగా మారకుండ చేయవచ్చునని, దోమలు తగ్గడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సైడ్ కాలువల యందు చెత్తాచెదారం వేసిన ఎడల నీటి ప్రవహానికి అడ్డుపడి నీరు నిలిచి దోమలు తయారు అవ్వడానికి అవకాశం కలుగుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడుటయే కాక దోమల సంఖ్యను కూడా నివారించవచ్చునని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధకాలు, మెదడువాపువ్యాధి, జింకా వైరస్ తదితర వ్యాధులు వ్యాప్తి చెందడానికి అవకాశం ఉంటుందని నీటి నిలువలేనని తెలిపారు. దోమల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, యుఎల్‌బి ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, హెల్త్ సూపర్‌వైజర్లు దీపాల శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్ సయ్యద్ కరిముల్లా, షేక్ నవీద్, సంకాశరత్‌బబు, ఏఎన్ఎంలు కె.రాజ్యం సిహెచ్ సునీత, ఆశా కార్యకర్తలు కె.నాగలక్ష్మీ, ఏ.యశోద తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో వాటర్ ఫిల్టర్ బాక్సులు ఏర్పాటు



**కొల్లూరు, మార్చి 28 (ప్రభాతవార్త) :** అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించేందుకు ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం సొంత భవనాలు కలిగిన అంగన్‌వాడీ కేంద్రాల్లో వాటర్ ఫిల్టర్ బాక్స్‌లను ఏర్పాటు చేసిందని ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని గన్నవరపు విజయలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో ప్రాజెక్టు పరిధిలో 63బాక్సులు మంజూరైనట్లు వాటిలో అమృతలూరు మండలంలో 22, కొల్లూరు మండలంకు 14, చుండూరు మండలానికి 18, భట్టిప్రోలు మండలంలో 6, వేమూరు మండలమునకు మూడు బాక్సులు కేటాయించినట్లు తెలిపారు. శుక్రవారం కొల్లూరులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో వాటర్ ఫిల్టర్ బాక్సును బిగించినట్లు తెలిపారు. కేంద్ర పరిధిలోనే గర్భవతులు బాలింతలు పిల్లలకు స్వచ్ఛమైన నీటిని కార్యకర్తలు అందించాలన్నారు. పిల్లలకు ప్రతి గంటకు వాటర్‌ను అందించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం, వస్తువులను అందజేయాలని కోరారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**రేపల్లె(నిజాంపట్నం), మార్చి 28, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమ ఇంటి, కార్యాలయ, విద్యాలయం తదితర ప్రాంతాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సిసి యూనిట్ విద్యార్థులు ప్రభుత్వ వైద్యశాల ఆవరణలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ పరిసరాలలో



ఉన్న పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించి శుభ్రపరిచారు. విద్యార్థి దశ నుంచి పరిశుభ్రత అలవర్చుకోవటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కేర్‌టేకర్ కె బాలగురవయ్య, సీనియర్ ఎన్‌సిసి సార్జంట్ కె రామశేఖర్, రెడ్ క్రాస్ సిబ్బంది, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

# పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ

**రేపల్లె(నిజాంపట్నం) , మార్చి 28, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమ పండుగలను ఆనందంగా



జరుపుకోవటానికి తమ వంతు సహాయం అందిస్తామని వైకాపా రేపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని న్యూహ్ హాస్పటల్స్ అధినేత, బాపట్ల జిల్లా వైకాపా మైనార్టీ సెల్ అధ్యక్షుడు నసీరున్నీసా బేగ్, డాక్టర్ అతిక్ సౌజన్యంతో పేద ముస్లిం మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను పేద ధనిక తేడాలు లేకుండా జరుపుకుంటారనా న్నరు. ఆర్థికంగా ఉన్నవారు పేదలకు చేతనైనంత సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకటకృష్ణారెడ్డి, రేపల్లె పట్టణ వైకాపా కన్వీనర్ కరేటి శేషగిరిరావు, మేడికొండ అనిల్, పెట్టెం శ్రీనివాస రావు, చిమటా బాలాజీ, ఒబేదు, రత్నాకర్, సూర్యనారాయణ, బాలకృష్ణ, అబ్దుల్ ఖుద్దూస్, లియాఖత్‌బాషా, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులకు మజ్జిగ పంపిణీ

**పొన్నూరు, మార్చి 28,ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిసి మస్ జిద్ ఏ ఫాతిమా కాలనీ దగ్గర ఉన్న మసీదులో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లీంలకు మజ్జిగ, బిస్కట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. హిందూ-ముస్లీం బాయ్ అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.



ఈకార్యక్రమంలో చిలకపాటి సింహాద్రి, గోపిశెట్టి సురేష్, అనిల్‌నాయుడు, తిరుమలశెట్టి జాహ్నవి, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌పి కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని రైతులు శుక్రవారం ఎన్ఎస్‌పి ఎస్.ఇ. కార్యాలయం ఎదుట



ఆందోళనకు దిగారు. రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు ఏ.గోపాలరావు, కామినేని రామారావు మాట్లాడారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఒక వైపు రైతులు ఆందోళన చెందుతుంటే మరో వైపు చేతికి అందిన పంట సాగునీరు లేకపోవడంతో ఎండిపోతుందన్నారు. కనీసం ప్రభుత్వం పంటలను కాపాడే ప్రయత్నం చేయడం లేదన్నారు. గతంలో డెడ్ స్టోరేజ్‌లో నీరు ఉన్నప్పటికీ మోటార్ల సహాయంతో తోడి ప్రభుత్వాలు పంటలను కాపాడాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, పిచ్చారావు, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, అప్పిరెడ్డి, నాగేశ్వరరావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్తుకార్యాలయం ఎదుట నిరసన :** విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఎన్నికలలో విద్యుత్ ఛార్జీలను పెంచమని చెప్పి హామీ ఇచ్చి ఇష్టానుసారంగా ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లను బిగించి కూటమి ప్రభుత్వం భారాలను మోపుతుందన్నారు. అదనపు భారాలు తగ్గించకపోగా కార్మికులు, పేదలపై అధిక బిల్లులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, డి.శివకుమారి, ఆంజనేయ నాయక్, పెద్దిరాజు, నాగేశ్వరరావు, ఆంజనేయులు, రాజు, సుభాష్‌చంద్రబోస్ ఉన్నారు.

# రుణ అర్హత మేళాకు 122 మంది హాజరు

**రొంపిచర్ల, మార్చి 28 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం రుణ అర్హత మేళాను నిర్వహించారు. బిసి, ఓసి కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న 122 మంది హాజరయ్యారు. ఎంపిడిఓ కె.మ్యాథ్యూబాబు బిసి కార్పొరేషన్ ద్వారా 81 మందిని, ఓసి కార్పొరేషన్ ద్వారా 41 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆయా కార్పో రేషన్ల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి సబ్సిడీ రుణాలను అందజేస్తామన్నారు. రొంపిచర్ల ఎస్‌బిఐ, యూబిఐ, సిజిజిబి, సంతగుడిపాడు జిడిసిసి బ్యాంక్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇసుక రీచ్‌లలో ఇసుక నిల్వల పెంపుపై చర్యలు తీసుకోవాలి : బాపట్లజిల్లా కలెక్టరు

**బాపట్ల,మార్చి28,ప్రభాతవార్త:** రాబోవు వర్షా కాలం దృష్ట్యా ఇసుక రీచ్ లలో ఇసుక నిల్వల పెంపుపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇసుక రీచ్ లో ఉన్న ఇసుక నిలువులపై గనుల శాఖ అధికారులను ఆయన ఆరా తీశారు. గాజులంక1, జువ్వలపాలెం బీచ్ నుండి ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు ముగిసినందున వాటిని రెన్యువల్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. గాజులంక1 బీచ్ లో 50 వరకు ఇసుక తవ్వకాలు చేయడమైనదని, జువ్వలపాలెంలో ఎటువంటి తవ్వకాలు జరగలేదని ఆయన అన్నారు. ప్రస్తుతం గాజులంక



2 బీచ్ లో 40 వేల టన్నులు ఇసుక నిలువలు మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు. జూన్ 15 నుండి అక్టోబర్ మాసం వరకు వర్షాకాలం కారణంగా బీచ్‌ల నుండి ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా జిల్లాలో ఇసుక డిమాండ్ మేరకు ముందుగా మే నెలాఖరు నాటికి ఇసుక నిల్వ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఓలేరు బీచ్ నుండి ఇసుక తవ్వకాలకు అన్ని అనుమతులు ఉన్నందున ఇసుక తవ్వకాలకు చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. ఓలేరు బీచ్ లో 74 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు. వాటి తవ్వకాలకు సంబంధించి ఏజెన్సీ ఎన్నికకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలో వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇసుకను జిల్లా అవసరాలకు మాత్రమే వాడుకోవాలని, ఇతర జిల్లాలకు తరలించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. గాజులంక 1, జువ్వలపాలెం బీచ్ ల రెన్యువల్ కొరకు సంబంధిత అధికారులతో చర్చించి అనుమతులు పొందాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ఏడి మైన్స్ రాజేష్ బాబు, జిల్లా రవాణా అధికారి పరంధామ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ అనంతరాజు, రేపల్లె ఆర్డీవో రాజ్యలక్ష్మీ మరియు పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మార్చి28,ప్రభాతవార్త:** భూరక్ష- భూసర్వే పేరుతో గత ప్రభుత్వం నిర్వహించిన భూములు సర్వేప్రక్రియ తలాతోక లేకుండా సాగిందని, సర్వేనెంబర్లు, రైతుల వివరాలు, భూమి విస్తరణకు సంబంధించిన వివరాలలో



ఖచ్చితత్వం లేకుండా పోయిందని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం సిబ్బంది ఏర్పాటుచేసిన మంచినీటి, మజ్జిగ చలివేంద్రాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో భూ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం రైతుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా భూముల సర్వే నిర్వహించిందని, రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న భూముల పిర్యాదులలో ఎక్కువ భాగం సర్వేకి సంబంధించినవే ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు, పొరపాట్లు సరిదిద్దుతూనే సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ భూహక్కు, భూరక్ష పేరుతో ఒక సర్వేను లోపభూయిష్టంగా నిర్వహించిందని, దానివల్ల హక్కు పత్రాలలో తప్పులు, విస్తీర్ణం తగ్గటం, పేర్లు మారటం వంటి అనేక సమస్యలు తలెత్తాయన్నారు. ఇప్పటికి సర్వే పూర్తయిన గ్రామాలలో భూముల సమాచారం సరిగా లేదని, కొన్ని చోట్ల ఆన్‌లైన్‌లో వివరాలు కూడా కనిపించలేదని అన్నారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని భూ యజమానులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. రెవెన్యూ సిబ్బంది తక్షణమే భూ పిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు న్యాయం చేయటాన్ని మించిన పురస్కారాలు, గౌరవాలు మరేమి ఉండవనే విషయాన్ని అధికార యంత్రాంగం గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యాలయ ఆవరణలో సిబ్బంది తమ సొంత నిధులతో మంచినీటి, మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేయటాన్ని ఆయన అభినందించారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ముందుకు రావడం మంచి విషయమని కొనియాడారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ప్రక్కనే ఉన్న సబ్‌ట్రెజరీ కార్యాలయాన్ని ప్రత్తిపాటి సందర్శించారు. సబ్‌ట్రెజరీ అధికారి బి.శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బందితో ప్రజల సమస్యల పరిష్కారంలో పోషించాల్సిన పాత్రపై వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్, ఆర్ఐ రమీజా, సర్వేయర్ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇన్‌చార్జి తోట రాజారమేష్, టీడీపీ నాయకులు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, కందుల రమణ, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మండలపరిషత్ ఉపాధ్యక్ష పదవిని కైవసం చేసుకుంటాం : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** నరసరావుపేట మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవిని తెలుగుదేశంపార్టీ కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు.



శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నుండి గెలుపొందిన 16 మంది ఎంపిటిసిలు తెలుగుదేశంపార్టీకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకత్వాన్ని వారు నమ్మడం లేదని తెలిపారు. మంచి పాలన తెచ్చిన సంక్షేమ, అభివృద్ధి పట్ల వారు ఆకర్షితులై ఉపాధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే ఆ పార్టీ నాయకులు ఎంపిటిసిలను అక్రమంగా నిర్బంధించారని తెలిపారు. స్వచ్ఛందంగా ఎంపిటిసిలు ఓటు వేసేందుకు తాము తగిన వాతావరణాన్ని కల్పించామన్నారు. మంచి పాలన చేయాలని, ప్రజలకు సంక్షేమం అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గౌరవంగా ఉప ఎన్నికలు జరగాలన్నదే తమ అభిప్రాయం అన్నారు. వైఎస్సార్‌సీపీ వారికి దమ్ము ధైర్యం ఉంటే బయటకు రావాలన్నారు. మరికొద్ది రోజుల్లోనే వాయిదా పడిన మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించి విజయం సాధిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలియజేశారు.

# వృద్ధురాలి హత్యకేసులో నిందితులు అరెస్టు

**వినుకొండ,మార్చి28,ప్రభాతవార్త:** ఈ నెల 17న పట్టణంలో వృద్ధురాలు కొప్పరపు సావిత్రిని హత్య చేసి బంగారం, నగదు దోపిడి చేసిన ఘటనలో నిందితులైన మండలంలోని పెదకంచర్ల గ్రామానికి చెందిన కట్టెంపూడి సాంబయ్య,ఆవుల మంగమ్మలను అరెస్ట్ చేయడం జరిగిందని నర్సరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు, పట్టణ సీఐ శోభన్‌బాబు పేర్కొన్నారు.



# యడవూరులో న్యాయ చట్టాలపై అవగాహన సదస్సు

**అమృతలూరు, మార్చి 28, ప్రభాతవార్త:** వేధింపులు, హింస, అశ్లీల చిత్రాల నుంచి చిన్నారులను




రక్షించేందుకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకువచ్చిందని తెనాలి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.రాజశేఖర్ తెలిపారు. యడవూరు గ్రామంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో జడ్జి రాజశేఖర్ మాట్లాడుతూ 18ఏళ్ల లోపు పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించేందుకు 2012సం.లో ప్రభుత్వం ఫోక్సో చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. మాతా శిశు సంక్షేమ, రక్షణ శాఖలు సమన్వయంతో సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. బాధితులు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకొని వెళ్లినట్లయితే సంబంధిత వ్యక్తులపై తగు చర్యలు తీసుకుంటారని చెప్పారు. సదస్సులో మండల న్యాయ సేవాధికార సంస్థ పర్యవేక్షకులు షేక్ మహబూబ్, పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్‌తోఫా పంపిణీ

**బాపట్ల,మార్చి28,ప్రభాతవార్త:** పేద వారికి సహాయం చేయడమే రంజాన్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని వేగేశన ఫౌండేషన్ చైర్మన్,బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు



అన్నారు. శుక్రవారం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేగేశన ఫౌండేషన్ ద్వారా బాపట్ల నియోజకవర్గం లో ఉన్న మసీదులలో ఉండే ఇమామ్ లు, మోజన్ లకు రంజాన్ తోఫా పంపిణీ చేసి అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యం లేనివారికి సహాయం చేయడం, శాంతి సౌభ్రాత్వం అందుకే ఆ దేవుడు నాకు ఇచ్చినంతలో ఇలా ముస్లిం సోదరులకు అండగా నిలుస్తున్నానని అన్నారు. వేగేశన ఫౌండేషన్ ద్వారా గత తొమ్మిదేళ్ళుగా రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు, ఇమామ్‌లు, మోజన్‌లకు రంజాన్ తోఫాలు అందించడంతో పాటు, మసీదుల అభివృద్ధికి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పిట్టలవాని పాలెం మండల అధ్యక్షులు అఫ్జల్,రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఫరీద్ మస్తాన్, యూనిట్ ఇన్ ఛార్జ్ ఖాన్ గారు,కాలేషా మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# బిసి కార్పొరేషన్ క్రెడిట్ క్యాంపుకు 121మంది హాజరు

**అమృతలూరు, మార్చి 28, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి ఉపాధి కల్పించేందుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన క్రెడిట్ క్యాంపుకు 121 మంది హాజరయ్యారని ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పలు



యూనిట్‌ల ఏర్పాటుకు 121మంది నిరుద్యోగ యువత ధరఖాస్తు చేసుకున్నారని, శుక్రవారం నిర్వహించిన క్రెడిట్ క్యాంపుకు అందరూ హాజరయ్యారని తెలిపారు. వారి ధృవీకరణ ప త్రాలను పరిశీలించామని ఎంపిడిఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, అమృతలూరు, కూచిపూడి, మూల్పూరు, గోవాడ, ఇంటూరు బ్యాంక్ మేనేజర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**కారంపూడి, మార్చి 28 ప్రభాతవార్త:** పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. కారంపూడి పట్టణానికి చెందిన బిక్కం మంగమ్మకు రూ.30 వేలు చెక్కును సీఎం సహాయనిధి నుంచి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులుసద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, ఎస్వీఆర్ కృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.



# బాలికలు దృఢ సంకల్పంతో చదవాలి

**రెంటచింతల, మార్చి 28 ప్రభాతవార్త:** బాలికలు దృఢ సంకల్పంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రముఖ సైకాలజిస్టు అశోక్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని



మిట్టగుడిపాడు కస్తూరిబా పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బాలికల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించడానికి ఉన్నత విద్యయే కారణమన్నారు. విద్యాభ్యాసానికి వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, ఆహ్లాదకర వాతావరణం ముఖ్యమన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగేందుకు నిర్ధేశించుకున్న లక్ష్యాన్ని చేరేందుకు ఆయా రంగంలో రాణించేందుకు మానసిక దృఢత్వం కలిగి ఉండాలని బాలికలకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శైలజ, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# పాముకాటుకుగురై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఇన్విజిలేటర్

**చిలకలూరిపేట,మార్చి28,ప్రభాతవార్త:** మండలంలోని కోమటినేనివారిపాలెం గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఘంటసాల కరిముల్లా 10వతరగతి పరీక్షలకు ఛీఫ్ ఇన్విజిలేటర్‌గా నియమితుల య్యారు. కాగా శుక్రవారం పట్టణంలోని వేదపాఠశాలలో 10వతరగతి పరీక్షల నిర్వహణ సందర్భంగా పరీక్షా ప్రారంభదశలో ఒక గదిలో పరిశీలిస్తుండగా అకస్మాత్తుగా బయట నుంచి ఒక పాము ఆ రూములోకి చొరబడింది.



ప్రారంభంలోనే ఉన్న కరిముల్లా కాలు దగ్గరకు రావడం, కాలు పక్కకు తీసే సమయంలోనే కాలుమీద కాటు వేసింది. కిందకు వంగి బల్లలు సరిచేసే సమయంలో చేతిమీద మరొక కాటు వేసింది.వెంటనే పాఠశాల సిబ్బంది వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ వైద్యశాల వైద్యులు పాముకాటుకు సంబందించిన ఇంజక్షన్లు చేసి ప్రాధమిక చికిత్స అందచేయడంతో కరిముల్లా ప్రమాద పరిస్థితినుంచి బయట పడ్డారు. కరిముల్లా ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నది. ఎటువంటి ప్రాణభయం లేదని వైద్యులు తెలిపారు.

# పురోహితుడు లక్ష్మీనారాయణ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేటరూరల్, మార్చి28, ప్రభాతవార్త:** మండలంలోని యడవల్లి గ్రామ శివాలయం పురోహితుడు శంకరమంచి లక్ష్మీనారాయణ శుక్రవారం వేకువఝూమున స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ యడవల్లి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి లక్ష్మీనారాయణ భౌతికకాయాన్ని సందర్శించి



పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు వేజెర్ల కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కె తిరుమల, తోట పుల్లారావు, మహంకాళి వెంకయ్య, కె శ్రీనివాసరావు, ఆలా కోటేశ్వరరావు, బి విశ్వనాథం, బి కొండలు, ఆలా మస్తాన్, దొడ్డి సుబ్బారావులు పాల్గొని నివాళులు అర్పించారు.

# మండేకు ఉగాది పురస్కారం అందజేత

**పొన్నూరు, మార్చి 28,ప్రభాతవార్త:** చెన్నైలోని మెరీనా ఆవరణలో తెలుగు మద్రాసు విశ్వ




విద్యాలయం నిర్వహించిన శ్రీ విశ్వావసు ఉగాది వేడుకల్లో మండే సుబ్రహ్మణ్యంకు ఉగాది పురస్కారం లభించింది. బాపట్ల జిల్లా, అమర్తలూరు మండలం, బోడపాడుకు చెందిన మండే సుబ్రహ్మణ్యం లెస్స భాష విశ్వతార విజేత, గురవంటే అనే తన స్వీయ కవిత పఠనంతో తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేశారు. తన స్వీయ రచనతో సభికులను అబ్బురపరిచారు. తెలుగు శాఖాధ్యక్షుడు విస్తాలి శంకరరావు, సినీ గేయ రచయిత భువనచంద్ర, ప్రముఖ సినీ నటి కుమారుడు అనంత పద్మనామూర్తి, తమిళనాడు సంస్కృతిక సంఘం అధ్యక్షుడు తుమ్మలనేని బాబు, ప్రముఖ రచయిత్రి డాక్టర్ తిరుమల ఆముక్తమాల్యద కవులు తదితరులు మండే సుబ్రహ్మణ్యంకు పురస్కారాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా మండే సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమిళనాట తెలుగు భాష గొప్పతనాన్ని చాటే అవకాశం తనకు కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మండేను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు అభినందించారు.

# ప్రశంసా పత్రం అందుకున్న కర్లపాలెం ఎస్సై రవీంద్ర

**కర్లపాలెం,మార్చి28,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లాలోని మెగాలోక అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేసి ప్రథమ స్థానం సాధించిన కర్లపాలెం ఎస్సై ఎస్ రవీంద్ర ను జిల్లా ఎస్పీ తుషార్ డుండి ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్పీ చేతులు మీద ప్రశంసా పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా ఎస్పీ



తుషార్ నుండి మాట్లాడుతూ లోక్ అదాలత్ ను వినియోగించుకుని పరస్పర అంగీకారంతో కేసులు రాజీ చేసుకోవాలి అని తెలిపారు. దీనిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలి అన్నారు.

# అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు

**కర్లపాలెం,మార్చి28,ప్రభాతవార్త:** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతకర్లపాలెం 12 మంది నిరుపేద మహిళలకు ఎంవిరాజుపాలెంలో 12 కి నూతన దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ముఖ్య అతిథిగా జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ



సమన్వయకర్త నామన శివన్నారాయన పాల్గొని మహిళలకి చీరెలు అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర ,జిడుగు రాజేష్ ,కొండపాటురు వీరాంజనేయులు, ఆశీర్వాదం, హుస్సేన్ బేగ్ ,హైదరాబాద్ సుభాని, షేక్ బహదూర్ బాష,షేక్ హబీబ్ ,షేక్ ఇబ్రహీం,షేక్ జిలాని,పఠాన్ కరిముల్లా ,మహబూబ్ ఖాన్,శ్రీనివాసరెడ్డి, ప్రభాస్ పాల్గొన్నారు..

# సమగ్ర ఆరోగ్య సర్వేలో క్యాన్సర్ నివారణపై అవగాహన

**కారంపూడి, మార్చి 28 ప్రభాతవార్త:** అంటువ్యాధులు కాని నాన్ కమ్యూనికబుల్ వ్యాధులను గుర్తించే కార్యక్రమం



సందర్భంగా కారంపూడి మండలం గాదెవారిపల్లె పీహెచ్‌సీ పరిధిలోని పేటసన్నెగండ్ల గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఆరోగ్య విస్తరణాధికారి రసూల్ పరిశీలించారు. నేషనల్ హెల్త్ మిషనర్, రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖలు సంయుక్తంగా 18 ఏళ్ల నిండిన ప్రతి పౌరుడికి ఉచిత పరీక్షలు నిర్వహిస్తూ గుండె జబ్బులు, మధుమేహం, దీర్ఘకాలిక శ్వాస కోశ వ్యాధులు, రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్లను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా రసూల్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సంపూర్ణమైన జీవనశైలిని అవలంబిస్తూ, పోషకాహారం తీసుకుంటూ ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ వీలైనంత ఎక్కువకాలం తల్లి పాలిస్తూ క్యాన్సర్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు. ధూమపానం, మద్యపానం, గుట్కా, కైనీ తంబాకు, పాన్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. పలు రకాల అనారోగ్య సమస్యలకు మూలకారణాలను వివరించారు. క్యాన్సర్ వ్యాధి దరిచేరకుండా నివారించుకోవడంపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సునీత, పీహెచ్ఎం విజయలక్ష్మి, హెచ్‌వీ సరళ, సీహెచ్ఓ రాము, ఆశ కార్యకర్తలు సల్మా, శాంతిబాయి, కోటేశ్వరమ్మ, లీలారాణి పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునఃప్రారంభించాలి

**-ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు**

**పొన్నూరు, మార్చి 28,ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పున: ప్రారంభించాలని, అపరిష్కృతంగా ఉన్న 46వేల క్లెయిములను పరిష్కరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు డిమాండ్ చేశారు.




ఢిల్లీలో జరుగుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం ధర్నాకు సంఘీభావంగా స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఎఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుంటూరు ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఆరేటి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, వివిధ యూనియన్లనాయకులు పాల్గొన్నారు.

# కార్పోరేషన్ రుణ క్రెడిట్ క్యాంపుకు విశేష స్పందన

**పొన్నూరు, మార్చి 28,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కార్పోరేషన్ రుణాలకు సంబంధించి రున అర్హత క్రెడిట్ క్యాంప్‌ను నిర్వహించారు మండల వ్యాప్తంగా మొత్తం 371మంది అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా దరఖాస్తులు చేసుకొన్నట్లు ఎంపిడిఓ ఎ.ఉమాదేవి తెలిపారు. వీరిలో 328 మంది అభ్యర్థులు క్యాంపుకు హాజరైనట్లు చెప్పారు.



లబ్దిదారులను 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బిసి, ఈబీసి, కాపు, జనరిక్ ఫార్మసీలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా బ్యాంకు రుణాలు 50శాతం సబ్సిడీతో స్వయం ఉపాధిలో భాగంగా ఈ రుణ అర్హతను పరిశీలించడం జరుగుతుందన్నారు.క్యాంపులో మండలంలోని ఎస్‌బిఐ, చేబ్రోలు నారాకోడూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, సుద్దపల్లి ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, వేంజర్ల కెనరా బ్యాంకు, వడ్లమూడి, నారాకోడూరు, శేకూరు బ్యాంకు శాఖల అధికారులు, సెలక్షన్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# సహకార సూత్రాలపై వ్యాసరచన పోటీలు

**నరసరావుపేట టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :** సహకార సూత్రాలపై వ్యాసరచన పోటీలను శుక్రవారం స్థానిక శంకరభారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. లింగంగుంట్ల సహకార పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి స్వర్ణ చిన్నరామిరెడ్డి విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సొసైటీ యాజమాన్యం తరపున అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.అంజమ్మ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ కె.వెంకటరెడ్డి, లింగంగుంట్ల నాయకులు పెద్దిరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు సహకార రంగం చరిత్ర, దేశంలో సహకార సంఘాల ఏర్పాటు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణయ్య, సంఘం సిబ్బంది రాంబాబు, కంటు శ్రీను, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమకు అండ పాడి రైతులకు ప్రోత్సాహం

**రెంటచింతల, మార్చి 28 ప్రభాతవార్త:** గ్రామీన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే పాడి పరిశ్రమకు అండగా ఉంటూ పాడి రైతులకు పూర్తి సహకారాన్ని చేయూతనిస్తూ డెయిరీ ప్రోత్సహిస్తుందని సంఘం డెయిరీ పాలక వర్గ సభ్యులు పులుకూరి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని రెంటాల గ్రామంలో జరిగిన పాల ఉత్పత్తిదారుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పాడి రైతు కొర్ర శ్రీనునాయక్ ఇటీవల అకాల మృతి చెందడంతో మృతుడి భార్య లక్ష్మికి డెయిరీ తరపున ఆర్థిక సాయంగా రూ.10 వేల చెక్కును ఈ సందర్భంగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమమే పరమావధిగా డెయిరీ కృషి చేస్తోందన్నారు. డెయిరీకి పాలు పోసే రైతులకు పలు ప్రయోజనాలు చేకూర్చుతుందన్నారు. అంతేగాక రాయితీ రుణాలు సైతం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పాల కేంద్రం నిర్వాహకులు జిక్కిరెడ్డి శివారెడ్డి, పాల శీతలీకరణ యూనిట్ మేనేజరు శివరామకృష్ణ, రూట్ సూపర్‌వైజర్ శివ పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

# ఏఎంరెడ్డి కళాశాలలో ప్రతిష్ఠాత్మకంగా 2కె25

**నరసరావుపేట టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల సాంకేతిక కార్యక్రమం 2కె25 పేరుతో శుక్రవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటి సొల్యూషన్ ఫౌండర్ సి.హెచ్.రామిరెడ్డి హాజరయ్యారు. అదే విధంగా ప్రముఖులు కొణతం వేణుగోపాల్, రాజశేఖరరెడ్డి, విజయ్‌కుమార్, శ్రీరాంరెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచడం అన్నారు. సుమారు 500 మంది విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల కార్యక్రమం విద్యార్థులలో ఉండే సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించే గొప్ప వేదికగా నిలిచిందన్నారు. వారి సామర్థ్యాలను మరింత మెరుగుపరచుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ సి.హెచ్.మల్లికార్జున, కె.కృష్ణారెడ్డి, కిషోర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం పై ఉక్కు పాదం మోపాలి: బాపట్లజిల్లా ఎస్పీ

**బాపట్ల, మార్చి28, ప్రభాతవార్త:** బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ అధికారులతో శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలోని సమావేశ హాలులో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సిసిటిఎన్ఎస్ నివేదికను ఆధారం చేసుకొని కేసుల దర్యాప్తు, ఛార్జ్ షీట్ నమోదు, మిస్సింగ్ కేసుల దర్యాప్తు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికల పై నిఘా, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రాత్రి సమయాలలో గస్తీ విధులు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై తీసుకోవలసిన చర్యలు, శక్తి యాప్ గురించి అవగాహన, పి.జి.ఆర్.ఎస్ అర్జీల విచారణ తదితర విషయాల పై జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడాన్ని పూర్తిస్థాయిలో కంట్రోల్ చేయాలన్నారు. హైవే ల దగ్గరలో ఉన్న వెంచర్లు, శిథిలావస్థలో, నిరుపయోగంగా ఉన్న భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు



అడ్డలుగా మారుతున్నాయన్నారు. అటువంటి ప్రదేశాల పై నిఘా ఉంచాలన్నారు. తరచూ ఆ ప్రదేశాలను సందర్శిస్తూ ఉండాలన్నారు. డ్రోన్ ల సహాయంతో నిర్మానుష్య ప్రదేశాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైతే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆ ప్రదేశాలను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు తరచూ జరగడానికి గల కారణాలను అధ్యయనం చేయాలన్నారు. అ ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు, బ్లింకింగ్ లైట్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయడం, చెట్ల పొదలను తొలగించడం వంటి చర్యలతో పాటు ఆ ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. శక్తి యాప్ గురించి మహిళలకు విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. శక్తి యాప్ ఏ విధంగా వినియోగించుకోవాలి, దానిలో నిక్షిప్తం చేయబడిన సమాచారం, యాప్ మహిళలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అను అంశాలను గురించి వారికి వివరించాలన్నారు. సబ్ డివిజన్ లలో ఉన్న శక్తి బృందాలు పాఠశాలలో, కళాశాలలో, వివిధ కార్యాలయాలు, రైల్వే స్టేషన్, బస్టాండ్ లను సందర్శించి యాప్ యొక్క ఆవశ్యకత గురించి మహిళలకు వివరించాలన్నారు. శక్తి యాప్ నుండి పోలీస్ స్టేషన్లకు ఏదైనా సందేశం లేదా కాల్ వస్తే వెంటనే స్పందించి పది నిమిషాల లోపు ఘటనా స్థలానికి చేరుకోవాలన్నారు. శక్తి యాప్, డయల్ 100, 112 కాల్స్ కు త్వరితగతిన స్పందించకుంటే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టిపి.విఠలేశ్వర్, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, చీరాల డిఎస్పి మోయిన్, రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పి విజయ సారథి, ట్రైనీ డిఎస్పి రావూరి అభిషేక్, జిల్లా ఎస్ బి ఇన్స్పెక్టర్ నారాయణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ బాల మురళీకృష్ణ జిల్లాలోని ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా ఫ్యాప్టో నూతన కమిటీ ఎన్నిక

## -జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్‌గా కట్టెబోయిన నరసింహారావు

**గుంటూరు విద్య, మార్చి 28, ప్రభాతవార్త :** ఫ్యాప్టో గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎం.కళాధర్ అధ్యక్షతన యూటిఎఫ్ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణ కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు ముఖ్యఅతిధిగా పాల్గొని ఎన్నిక నిర్వహించారు. నూతన కమిటీ చైర్మన్‌గా కె.నరసింహారావు (ఏపిటిఎఫ్ 1938), సెక్రటరీ జనరల్ గా కె.వీరాంజనేయులు (ఎస్సీ ఎస్టీ సంఘం) ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కోచైర్మన్లుగా బి.సత్యం(హెచ్ఎంఏ) ఎస్‌కె ఫైజుల్లా (డిటిఎఫ్) డిప్యూటీ సెక్రటరీ జనరల్స్‌గా యు రాజశేఖర్‌రావు (యుటిఎఫ్), బి.సుబ్బారెడ్డి (ఎస్టీయు) ఎండి ఖలీదు (ఏపిటిఎఫ్ 257) లను ఎన్నుకోవడం జరిగింది. మరియు కార్యవర్గ సభ్యుల ను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన చైర్మన్, సెక్రటరీ జనరల్‌లు కె.నరసింహారావు, కె.వీరాంజనేయులు మాట్లాడుతూ అన్ని సంఘాల సహకారంతో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఫ్యాప్టో తరపున కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో సంఘాల ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.



# శ్రీనివాసరావును సత్కరించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేటటౌన్, మార్చి28, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభిరుచి, ఆసక్తి, ఆలోచనలు గ్రహించి, వారిని ఆ దిశగా ప్రోత్సహించడమే నిజమైన బోధన అని, పాఠశాలలను ఆధునిక వికాసకేంద్రాలుగా నిర్వహించే అతికొద్ది మంది ఉపాధ్యాయులలో శ్రీనివాసరావు ఒకరని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. విద్యతోపాటు, విద్యార్థులకు చేతిరాతకు, స్వచ్ఛత, శుభ్రతలో పాఠశాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కేలా చేయడం నిజంగా గర్వించాల్సిన విషయమని ప్రత్తిపాటి కొనియాడారు. యడ్లపాడు మండలం కొండవీడు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల జాతీయస్థాయిలోస్వచ్ఛపాఠశాలగా గుర్తింపు పొందటం వెనుక ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు సమిష్టికృషి ఉందని తెలిపారు. పాఠశాల వార్షికోత్సవానికి ప్రత్తిపాటిని ఆహ్వానించేందుకు శుక్రవారం వారి నివాసానికి వచ్చిన శ్రీనివాసరావు పాఠశాల గుర్తింపు విషయాన్ని, విద్యార్థులు ప్రతిభాపాటవాలను తెలియచేశారు. అందమైన చేతిరాతలో వండర్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవటాన్ని ప్రత్తిపాటి ప్రశంసించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును ప్రత్తిపాటి సత్కరించారు. తనకు తగిన విధంగా గౌరవించిన ప్రత్తిపాటికి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.



# బొగ్గవరపు వీరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, తెదేపా నాయకులు

**చిలకలూరిపేట, మార్చి28, ప్రభాతవార్త:** శివస్వాతి టెక్స్‌టైల్స్ డైరక్టర్ బొగ్గవరపు అంకమ్మరావు, ప్రత్తిపాటి వెంకటకుమారి తండ్రి అయిన బొగ్గవరపు వీరయ్య ప్రథమ వర్ధంతిని పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తి పాటి పుల్లారావు, ఆయన సతీమణి ప్రత్తిపాటి వెంకటకుమారి వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మానం వెంకటేశ్వర్లు, షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, అంబటి సోంబాబు, గట్టినేని రమేష్, కందుల రమణ, తూబాటి శ్రీహరి, గుర్రం నాగపూర్ణచంద్రరావు, మద్దుమాల రవి, స్థానిక పారిశ్రామికవేత్తలు, మహిళా నాయకులు షేక్ జరీనా సుల్తానా, అమరా రమాదేవి, పోపూరి లక్ష్మీ, అద్దంకి అనితాబాయి, టిడిపి మహిళా కౌన్సిలర్లు పాల్గొని నివాళులు అర్పించారు.



# మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా కోమటినేని శోభారాణి

**సత్తెనపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా కోమటినేని శోభారాణి పేరును తెలుగుదేశంపార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా సిఎం నారా చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణలకు శోభారాణి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశంపార్టీకి అందించిన సేవలకు గౌరవం లభించిందని వారు అన్నారు. మార్కెట్‌యార్డులో రైతుల కోసం సేవలందిస్తానని శోభారాణి తెలియజేశారు. ఈ సందర్భంగా శోభారాణి దంపతులు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను కలిసి దుశ్శాలువాతో ఘనంగా ఆయనను సత్కరించారు.



# మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో ఏజెండాలోని



అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. వైస్ ఛైర్మన్ కోటేశ్వరనాయక్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని కాలువలలో పూడికతీత తీయాలన్నారు. కోఆప్షన్‌మెంబర్ స్వాతి మాట్లాడుతూ తమ వార్డులో కాలువలు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. పరిశుభ్రత లేదని తెలియజేశారు. కౌన్సిల్ సత్యవాణి మాట్లాడుతూ ఆర్టీసీ కార్యాలయం ఎదుట అనధికార కట్టడాలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. జనసేన కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ మాట్లాడుతూ ఈకేవైసీకి సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని, ఈ నెలాఖరు వరకు మాత్రమే సమయం ఉందన్నారు. ప్రజలకు ఈకేవైసీ పై అవగాహన కల్పించాలని కోరారు. ఆయా సమస్యలపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ , కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలు

**సత్తెనపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలలో సీనియర్ న్యాయవాది గంగూరి అజయ్‌కుమార్ విజయం సాధించారు. అదే విధంగా ఉపాధ్యక్షునిగా చిన్నం మణిబాబు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బార్ అసోసియేషన్ బలోపేతానికి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



# విచ్చలవిడిగా రెస్టారెంట్‌లు, హోటల్స్

**సత్తెనపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** పట్టణంలో విచ్చలవిడిగా రెస్టారెంట్‌లు, టిఫెన్ సెంటర్లు, నూడిల్స్ పాయింట్లు వెలుస్తున్నాయి. వాటిలో వంట చేసేందుకు డోమెస్టిక్ సిలెండర్లను బహిరంగంగా వినియోగిస్తున్నారు. అధికారులు ఎవరూ పట్టించుకునే పరిస్థితి ఇక్కడ లేకుండా పోయింది. బహిరంగంగానే దుకాణదారులు ఇటువంటి వ్యాపారాలు చేస్తున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేదలకు సబ్సిడీపై అందించాల్సిన సిలెండర్లను ఈ విధంగా వినియోగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో స్ట్రోక్ శస్త్ర చికిత్స విజయవంతం

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్లిష్టమైన స్ట్రోక్ కేసును విజయవంతంగా నిర్వహించారు. 76 సంవత్సరాల వ్యక్తి కుడి వైపు శరీరభాగం తరచూ బలహీనతకు గురి కావడంతో ఇబ్బంది పడుతున్నారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డిని వారు సంప్రదించడంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే కరోటిడ్ దమనులలో కొవ్వు కొలస్ట్రాల్, ఇతర పదార్థాలు పేరుకుపోవడం గుర్తించారు. రోగికి చికిత్స అందించడం క్లిష్టతరంగా ఉన్నట్లు వారికి తెలియజేశారు. దూయల్ ఆంటీప్లేట్లెడ్ థెరపిని ఉపయోగించి రోగికి చికిత్స అందించాలని నిర్ణయించారు. ఈ పద్ధతిలో ప్రయోజనాలతో పాటు ప్రమాదాన్ని అంచనా వేశారు. ఏకకాలంలో డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డితో పాటు వైద్యులు డాక్టర్ వివేక్‌లు శస్త్ర చికిత్సను విజయవంతంగా డాక్టర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో పూర్తి చేశారు. న్యూరోలాజికల్ సమస్యలు లేకపోవడాన్ని గుర్తించినట్లు డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి తెలియజేశారు.




# వ్యక్తిపై మహిళ కత్తితో దాడి

**మంగళగిరి, మార్చి 28 ప్రభాతవార్త :** మండలం చిన్నకాకాని గ్రామంలో తనతో సహజీవనం చేస్తున్న వ్యక్తిపై మహిళ కత్తితో దాడి చేసిన ఘటన వెలుగు చూసింది. చిన్న కాకాని గ్రామానికి చెంది న ప్రమీల అనే మహిళ జైపాల్ అనే వ్యక్తితో కొన్నిఏళ్ల నుంచి సహజీవనం చేస్తున్నట్లు తెలిసింది. గురువారం రాత్రి ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో ప్రమీల కత్తితో జైపాల్ పై దాడి చేసినట్లు తెలుస్తుంది. గాయపడిన జైపాల్ ను స్థానికులు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనకు గల కారణాలను విచారించారు. మంగళగిరి రూరల్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ సి.హెచ్, వెంకట్ పూర్తి విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు

**మాచర్ల, మార్చి 28 ప్రభాతవార్త:** మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని హస్నాబాద్ తండా, చింతల తండా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో నాటుసారా వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలనుద్దేశించి అధికారులు మాట్లాడుతూ సారా తాగడం ఆరోగ్యానికి హానికరమన్నారు. సారాయితో సంబంధం ఉన్న నేరాలలో కఠిన చర్యలు ఉన్నాయన్నారు. యువత తమ భవిష్యత్తును కాపాడుకోవాలన్నారు. నాటుసారా వల్ల కలిగే ఆరోగ్య దుష్ఫలితాల గురించి, సారాయి నేరాలకు సంబంధించి



చట్టపరంగా చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సారాయి తయారుచేయడం, రవాణా చేయడం, కలిగి ఉండటం, విక్రయించడం చట్టరీత్యా నేరాలన్నారు. నాటుసారా గురించి 14405కి కాల్ చేసి సమాచారం ఇవ్వొచ్చన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.రవికుమార్‌రెడ్డి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.సూర్యనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మాచర్ల అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ సోమ్లానాయక్, విజయపురిసౌత్ అటవీశాఖ అధికారులు, మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వెంకటరమణ, అధికారులు, సిబ్బంది, గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణ సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు

## -తహశీల్దారు, మునిసిపల్ కమిషనర్‌తో జూలకంటి భేటీ

**మాచర్ల, వెల్దుర్తి, మార్చి 28 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గ కేంద్రం మాచర్ల పట్టణ సర్వతోముఖాభివృద్ధికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా మాచర్ల పట్టణం నలుదిశలా అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా, ప్రాథమికంగా అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాలు, సౌకర్యాలు, ప్రభుత్వ రంగ సేవలు, వినోదం, ఆహ్లాదం, క్రీడలు వంటి వాటిపై స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి



దృష్టి కేంద్రీకరించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు, ప్రజాసేవలకు ఒకే ప్రాంగణంలో సమగ్ర ప్రభుత్వ కార్యాలయాలు, వినోదం, ఆనందం, ఆరోగ్యం కోసం రెండు ఎకరాల్లో గ్రీన్ గార్డెన్ పార్క్, వాకింగ్ ట్రాక్, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా స్టేడియం వంటి నూతన నిర్మాణాలు చేపట్టేందుకు ఎమ్మెల్యే జూలకంటి సంకల్పించి నట్లు తెలుస్తోంది. ఇవన్నీ కార్యరూపం దాల్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించే దిశగా శుక్రవారం వెల్దుర్తి క్యాంపు కార్యాల యంలో మాచర్ల తహశీల్దారు కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబుతో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. అభివృద్ధికి సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పనకై మాచర్ల గ్రామ కంఠం రెవెన్యూ ల్యాండ్స్ మ్యాప్‌ను పరిశీలించారు.

**5 ఎకరాల్లో 100 పడకల ప్రభుత్వాసుపత్రి:** మాచర్ల ప్రభుత్వాసుపత్రిని 100 పడకలుగా ఆధునీకరించేందుకు కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదనలు పంపారు. ఈ మధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామాత్యులు సత్యకుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్థానిక ఆసుపత్రి అప్‌గ్రేడ్‌కు సంబంధించిన ప్రతిపాదనలు అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాసుపత్రి 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ కానుంది. అలా జరగాలంటే అందుకు అవసరమైన భూమి, మౌలిక వసతులపై దృష్టి సారించాల్సి ఉంది. ఇందుకుగాను కనీసం 5 ఎకరాల భూమి, ఆసుపత్రి అప్‌గ్రేడ్‌కు అవసరం. ఆసుపత్రి నూతన భవనాలకు, మౌలిక వసతులకు సంబంధించి రెవెన్యూ వారి వద్ద అందుబాటులో ఉన్న భూములను ఎమ్మెల్యే సమీక్షించారు. అలానే సాధ్యమైనంత త్వరలో కావాల్సిన ప్రభుత్వ భూమిని సమీకరించి, నిర్మాణాలు చేపట్టే దిశగా అడుగులు పడేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దారు కిరణ్‌కుమార్‌కు ఎమ్మెల్యే సూచించారు.

**10 ఎకరాల్లో క్రీడా స్టేడియం :** రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నది ఎన్డీయే ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. ఈ నేపథ్యంలో మాచర్ల పట్టణ శివారులో ఎక్కడైనా 10 ఎకరాల ప్రభుత్వ భూమిని సమీకరించి, స్టేడియం నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులకు సూచించారు. తహశీల్దారు, మున్సిపల్ కమిషనర్ భేటీలో దీనిపై ఎమ్మెల్యే ప్రస్తావించారు. స్థానికంగా పట్టణ ప్రజలకు రెండు ఎకరాల్లో పార్కు నిర్మాణానికి కూడా కావాల్సిన భూమి, మౌలిక వసతుల కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ వేణుబాబుకు ఎమ్మెల్యే సూచించారు. మాచర్ల నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వేస్తున్న అడుగులు భవిష్యత్తులో మాచర్ల రూపురేఖలు మారిపోవడం ఖాయంగా కనిపిస్తుందని రాజకీయ విశ్లేషణలు ఊపందుకున్నాయి. ఎమ్మెల్యేతో భేటీ అయిన వారిలో రెవెన్యూ, మున్సిపల్, పీడబ్ల్యూడీ శాఖల అధికారులు ఉన్నారు.

# తహఫజ్-ఇ-షరియల్ జమాయత్ ముస్లిం సోదరుల ఇఫ్తార్‌విందు

**మాచర్ల, మార్చి 28 ప్రభాతవార్త:** తహఫజ్-ఇ-షరియల్ జమాయత్ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ హాలులో గురువారం రాత్రి ఇఫ్తార్‌విందు ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముక్తి అబ్దుల్ రజాక్ సాబ్ హాజరై మాట్లాడారు. మతాలు వేరైనా అందరికీ దేవుడు ఒక్కడేనని సూచించారు. మానవులంతా సమానమేనన్నారు. హిందూ, ముస్లింలు ఐక్యతతో ముందుకు నడవాలన్నారు. రంజాన్ పండును పురస్కరించుకుని ముస్లిం సోదరులు అల్లా కోసం ఉపవాస దినాలు చేస్తారన్నారు. ఈ మాసంలో పేదలకు తోచిన సహాయం చేస్తారన్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా ఒకే వరుసలో కూర్చొని మానవులంతా సమానమేనని అందరి కోసం మంచి జరగాలని అల్లాను ప్రార్థిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, న్యూటన్స్ విద్యాసంస్థల అధినేత జున్నా శ్రీనివాసరెడ్డి, డాక్టర్ దశరథ్, కాళంగి నాగేశ్వరరావు, అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషావలి, షేక్ మస్తాన్‌వలి, సుభాని, ఫారుఖ్‌బాయి, ఖాన్‌బాయి, అనిఫ్ మేస్త్రి, న్యాయవాదులు షేక్ గౌస్‌బాషా, డిప్యూటీ డీఈఓ గాదె రామకృష్ణ, పఠాన్ జాన్‌ఖాన్‌తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# చరిత్రకారుడు సయ్యద్ నసీర్ అహ్మద్‌కు కళారత్న పురస్కారం

పిడుగురాళ్ల, మార్చి 28 ప్రభాతవార్తః ప్రముఖ చరిత్రకారుడు, బహుగ్రంథ రచయిత అయిన పిడుగురాళ్లకు చెందిన సయ్యద్ నసీర్ అహ్మద్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేడాది ఉగాది పండుగ సందర్భంగా ప్రకటిస్తున్న కళరత్న పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి ముఖ్య కార్యనిర్వహణాధికారి మల్లికార్జునరావు నుంచి నసీర్ వర్తమానం అందుకున్నారు. దేశ స్వాతంత్రోద్యమంలో భారతీయ ముస్లిం జనసమదాయాలు నిర్వహించిన పాత్రను వివరిస్తూ గత మూడు దశాబ్ధాలుగా కృషి చేస్తున్న నసీర్ తెలుగులో 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి వెలువరించారు. ఈ గ్రంథాలు ఆంగ్లం, ఉర్దూ, హిందీ, తమిళం, కన్నడం, గుజరాతి బాషలలో అనువదించబడి వెలువడ్డాయి. చరిత్ర గ్రంథ రచనలో సరిపెట్టుకోకుండా మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగమయ, సాహసోపేత పాత్రను ప్రజలకు, ప్రధానంగా యువత, విద్యార్థులకు తెలియపరుస్తూ పలు ప్రచార కార్యక్రమాలను దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ అవిశ్రాంతంగా నిర్వహిస్తున్నారు. చరిత్ర గ్రంథాల రచన, ప్రచురణను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృష్టితో నిర్వహిస్తున్న నసీర్ అహ్మద్ తన కుటుంబ, మిత్రుల ఆర్థిక సహకారంతో ప్రచురించిన గ్రంథాలను ఎంపిక చేసిన వందలాది గ్రంథాలయాలను, చరిత్రకారులకు జర్నలిస్టులకు తమ వదాన్యుల చిరుకా నుకగా అందిస్తున్నారు. ఈ గ్రంథాల పీడీఎఫ్ ఫైళ్లను ప్రత్యేకంగా తయారు చేయించి కోరిన వారికి అంతర్జాలం ద్వారా లక్షలాధి పాఠకులకు అందిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాఠకుల సౌకర్యార్థం తన గ్రంథాలన్నింటిని అంతర్జాలం మాధ్యమాల ద్వారా అందుబాటులో ఉంచారు. ఈ విధంగా సమారు మూడు దశాబ్ధాలుగా నసీర్ అహ్మద్ అవిశ్రాంతంగా సాగిస్తున్న కృషికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక కళారత్న పురస్కారం ప్రకటించింది. ఈ పురస్కారం కింద రూ. 50 వేల నగదు, జ్ఞాపికతో రాష్ట్ర ప్రభుత్వం నసీర్ అహ్మద్‌ను మార్చి 30వ తేదీన రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్కరించనన్నారు.



# 30న అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, మార్చి 28, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహించబడే ఆరోగ్యసభలో భాగంగా ఈవారం ఎముకలు, కీళ్ళు, కండరాల వ్యాధులపై సభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. మార్చి 30వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించబడే ఆరోగ్యసభలో ప్రధానవక్తగా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కె.రాజశేఖర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. ఆ

# ధాతృత్వం-ధార్మిక చింతనల కలయికే రంజాన్

## -విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

**పొన్నూరు, మార్చి 28, ప్రభాతవార్త:** ధాతృత్వం, ధార్మిక చింతనల కలియికే రంజాన్ పండుగని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం ఇఫ్తార్ వేడుకలను ఘనంగా




నిర్వహించారు. ముందుగా విద్యార్థులు, వడ్లమూడి గ్రామ ముస్లీం సోదరులతో కలిసి విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ వెనుక మానసిక, శారీరక వికాసం వంటి ఎన్నో విశేషాలు కూడా ఉన్నాయన్నారు. నెలవంక దర్శనంతో మొదలై, మళ్ళీ నెలవంక దర్శనంతోనే ముగుస్తుందని తెలిపారు. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన రోజా ఉపవాస దీక్షలు, దాన ధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుందన్నారు. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకే ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోందన్నారు. ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేయాలన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతో కొంత దాన ధర్మాలు చేస్తారని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, వడ్లమూడి గ్రామ ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ కళాశాలల వైస్ ప్రెసిడెంట్‌గా నాతాని వెంకటేశ్వర్లు

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. పల్నాడు జిల్లాకు చెందిన కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు రాష్ట్ర అసోసియేషన్‌కు ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కెరిడ్జ్ పాఠశాలలోనూ, కృష్ణవేణి డిగ్రీ కళాశాలలోనూ ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై అభిమానంతో సత్కరించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. డిగ్రీ కళాశాలలు రాష్ట్రంలో ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెరిడ్జ్ పాఠశాల ప్రిన్సిపాల్ బర్నబాస్, క్యాంపస్ ఇన్‌చార్జి కోట బాపూజీ ఉన్నారు.




# జిల్లా ఫ్యాప్టో నూతన కార్యవర్గ నూతన ఛైర్మన్‌గా యల్‌వి రామిరెడ్డి

**నరసరావుపేట టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :** జిల్లా ఫ్యాప్టో నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్.మంజుల కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన ఛైర్మన్‌గా యల్.వి.రామిరెడ్డి ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీగా సంపత్‌బాబు, కోఛైర్మన్‌గా అశోక్‌కుమార్, పి.చంద్రయ్య, మొహిద్దీన్‌బాషా నియమితులయ్యారు. డిప్యూటీ సెక్రటరీగా మోహన్‌రావు, ఉస్మాన్, కోశాధికారిగా ఆర్.గోవిందరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎస్‌టియు నాయకునిగా ఉన్న రామిరెడ్డి ఫ్యాప్టో ఛైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. పెదగార్లపాడు ప్రాథమిక పాఠశాలలో సింగిల్ టీచర్‌గా వెళ్ళి పది మంది విద్యార్థులతో పాఠశాలను ప్రారంభించి 786 మంది విద్యార్థులకు ఆ పాఠశాలలో చదువును బోధించారని, తొలి ఇంగ్లీష్ మీడియంగా మార్చారన్నారు. అటువంటి ఉపాధ్యాయుని నాయకత్వం ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రజిత్‌యాదవ్, కరిముల్లా, యామండీ, రామలింగయ్య, సుభాని, ఏసయ్య, శ్రీనివాసరావు, భీష్మారావులు అభినందించారు.




# నరసరావుపేట మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా పూనాటి శ్రీనివాసరావు

**నరసరావుపేట టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :** నరసరావుపేట వ్యవసాయ మార్కెట యార్డు ఛైర్మన్‌గా పూనాటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు మార్కెట్‌యార్డులకు ఛైర్మన్ పదవులను ప్రకటించింది. ప్రభుత్వం పూనాటి శ్రీనివాసరావును యార్డు ఛైర్మన్‌గా ప్రకటించడం పట్ల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మార్కెట్‌యార్డు ఛైర్మన్ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఛైర్మన్ పూనాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ తన సేవలను గుర్తించి సముచిత స్థానం కల్పించిందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు, తనకు సహకారం అందించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి యార్డు ద్వారా వారికి చేయూతను అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పూనాటి శ్రీనివాసరావు తెలియజేశారు.



# టిడ్కో ఇళ్ళకు నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి : కమిషనర్

**నరసరావుపేట టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో ఉన్న టిడ్కో ఇళ్ళకు తక్షణమే నగదు చెల్లించి రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని కమిషనర్ ఎం.జశ్వంత్‌రావు కోరారు. 1504 ఇళ్ళ గృహ లబ్దిదారులు తమకు కేటాయించిన బ్యాంక్‌ల ద్వారా రూ.3.15 లక్షలు అందించాలన్నారు. బ్యాంక్‌లలో సివిల్ స్కోర్ లేకపోతే వ్యక్తిగతంగా ఆ మొత్తాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్దిదారులకు చివరి నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. 15 రోజుల కాల వ్యవధిలో బ్యాంక్ నుండి రుణం పొందాలన్నారు. లేదంటే స్వయంగా రూ.3.15 లక్షలు చెల్లించాలన్నారు. లబ్దిదారుల నుండి ఎటువంటి స్పందన లేకపోతే వారి గృహాలను రద్దు చేసి వేరొక దరఖాస్తుదారులకు ఆ గృహాన్ని కేటాయించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కొరకు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలన్నారు.

# నేడు తెదేపా ఆవిర్భావ దినోత్సవం

**సత్తెనపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ 43వ వార్షికోత్సవం శనివారం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి నూర్‌జానీబాషా తెలియజేశారు. ఉదయం 10 గంటలకు ప్రజావేదిక నందు పార్టీ జెండా ఆవిష్కరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్లినేడి రామస్వామి ముఖ్యఅతిథిగా హాజరౌతారన్నారు.

# అమెరికా అధ్యక్షుల్లో టాప్ బిలియనీర్‌గా ట్రంప్

## అధికారంలోకి రాగానే మూడురెట్లు పెరిగిన సంపద



**వాషింగ్టన్, మార్చి 28:** హురూన్ బిలియనీర్‌ల జాబితాలో అమెరికా అధ్యక్షుడు అత్యంత సంపన్నుడుగా నిలిచారు. ఇప్పటివరకూ పనిచేసిన అమెరికా అధ్యక్షులను లెక్కిస్తే ట్రంప్ మొదటి స్థానంలో నిలిచారు. 78 ఏళ్ల అమెరికా అధ్యక్షుడు టాప్ 500 బిలియనీర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ట్రూట్ సోషల్ మీడియాలో 53శాతం వాటాతో ఆయన సంపద ఒక్కసారిగా 7.2 బిలియన్ డాలర్లకు పెరిగింది. ట్రంప్ సంపద దాదాపుగా మూడురెట్లుపెరిగింది. ఆయనకున్న ఫ్యాన్‌బేస్, ఆయన స్థాపించిన ప్లాట్ ఫామ్‌పవర్‌తో ఆయనకు సంపద అనుకోకుండాప ఎరుగుతూ వస్తోంది. ట్రంప్ ఆయన బిలియనీర్ భాగస్వామి ఎలాన్‌మస్క్, పీటర్ థీల్‌లు కూడా ఎన్నికలనంతరం ఎంతో లాభపడినట్లు తెలుస్తోంది. ఆయన అత్యంత సన్నిహితులు ఎలాన్ మెస్క్ టెక్ ఇన్వెస్టర్ పీటర్ థీల్‌ల సంపద సుమారు 82శాతం పెరిగి 420 బిలియన్ డాలర్లకు పెరిగింది. పీటర్‌థీల్ సంపద 67శాతం పెరిగి 14 బిలియన్ డాలర్లకు చేరింది. అమెరికా అధ్యక్షుడుకాగానే ట్రంప్ సంపద సుమారుగా మూడురెట్లు పెరిగి 7.2 బిలియన్ డాలర్లకు చేరినట్లు హురూన్ నివేదిక ప్రకటించింది. ఎలాన్ మస్క్ మరోసారి ప్రపంచంలోనే అత్యంత బిలియనీర్‌గా నిలిచారు. ఈసందర్భంగా ఎన్నికల తర్వాత డొనాల్డ్‌ట్రంప్ సంపద కొత్తశిఖరాలకు చేరింది. ఫోర్బ్స్ అంచనాలప్రకారంచూస్తే ఆయన సంపద 6.7 బిలియన్ డాలర్లకు చేరింది. రిలయ్‌ఎస్టేట్‌నుంచే ఎక్కువగా సమకూరుతున్నట్లు తేలింది. ట్రంప్ ఆర్గనైజేషన్‌లో లగ్జరీ గోల్ఫ్ రిసార్టులు, ఐకానిక్ మారాలాగో ఎస్టేట్‌లు నుంచి ఆయనకు లాభాల పంటపండింది. ట్రంప్ మెమెకాయిన్‌నుంచి కూడా భారీ ఎత్తున వచ్చింది. ఆకాశమే హద్దుగా మెమెకాయిన్ విలువలుపెరిగాయి. ఇపుడు మెమెకాయిన్ ఆయన సంపదలో 89శాతం వాటాతో ఉంది. 47వ యుఎస్ అధ్యక్షుడుగా రెండోసారి పగ్గాలుచేపట్టిన ట్రంప్ ఆర్థిక సామ్రాజ్యం రానురాను పెరుగుతూ పోతోంది. సాంప్రదాయ ఆస్తులతోపాటు డిజిటల్ వెంచర్లు కూడా కొత్తగా వస్తున్నాయి. అమెరికాలో 2024 నాటికి 870మంది బిలియనీర్లు ఉన్నారు. వీరిలో 96 మంది కొత్తగా వచ్చిచేరారు. ఫ్రాన్స్ బెర్నార్డ్ ఆర్నాల్ట్ మాత్రం టాప్ టెన్‌లో నిలిచారు. ఎల్వీఎంహెచ్ లగ్జరీ సంస్థ సుమారు 18 బిలియన్ డాలర్లు నష్టపోయింది. దీనితో ఆయన 157 బిలియన్ డాలర్లతో ఏడోస్థానానికి వచ్చేసారు. హురూన్ టాప్ 100లో 45 మంది అమెరికన్ బిలియనీర్లు ఉన్నారు. అమెరికాలోని టాప్ మూడు పరిశ్రమలు సాఫ్ట్‌వేర్,సర్వీసస్ 106మంది బిలియనీర్లుఉన్నారు. మీడియా ఎంటర్‌టైన్‌మెంట్‌లో 111 మంది, ఆర్థికసేవల్లో 170 మంది బిలియనీర్లున్నారు. ఇక మహిళల్లో చూస్తే 130 మంది బిలియనీర్లున్నారు. చైనాతో 823మంది ఉంటే రెండోస్థానాలో అమెరికా ఉంది. వీరిలో 129 మంది న్యూయార్క్‌లోనే ఉన్నారు. మూడోస్థానంలో భారత్‌నిలిచింది. 284 మంది బిలియనీర్లున్నట్లు అంచనా.



# అరవింద్ కేజ్రీవాల్‌పై మరో కేసు నమోదు

## ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించిన ఆరోపణలు

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఆప్ అధినేత మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌పై ఢిల్లీపోలీసులు మరోకేసు నమోదు చేసారు. రాజధాని నగరంలోని ద్వారక ప్రాంతంలో ప్రభుత్వ ఆస్తుల సుందరీకరణను పాడుచేసారన్న అభియోగంపై ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. మార్చి 11వ తేదీ కోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ఆధారంగా ఈ కేసును నమోదుచేసారు. ముందు కేసు నమోదు చేసి కోర్టుకు నివేదిక ఇవ్వాలని కోరారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగానే ఢిల్లీపోలీసులు తమ నివేదికను అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ నేహా మిట్టల్‌కు అందచేసారు. రౌస్ అవెన్యు కోర్టుపరిధిలో ఈ కేసు నమోదయింది. ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని, పాతకాలం తేదీలున్నందున కొంత విచారణకు అదనపు సమయం పడుతోందని, సమగ్ర దర్యాప్తు అనంతరమే నివేదిక ఇస్తామని కోర్టుకు తెలిపారు. ఏప్రిల్ 18వ తేదీకి కోర్టు తదుపరి విచారణ వాయి దా వేసింది. కేజ్రీవాల్, గులాబ్‌సింగ్; తదితర నేతల భారీ చిత్రాలతో ఉన్న భారీ హోర్డింగ్‌లు ఏర్పాటుచేసి చట్టవ్యతిరేకంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటుచేసారని ద్వారకకు చెందిన శివకుమార్ సక్సేనా ఫిర్యాదులు చేసారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగంచేస్తూ ఈభారీ బ్యానర్లు ఏర్పాటు చేసారని ఢిల్లీ ప్రభుత్వ ఆస్తుల వికృతీకరణ నిరోధక చట్టం 2007 ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రాథమికంగా 2022లో ద్వారక సౌత్‌పోలీసులు ప్రగతినివేదిక దాఖలుచేసారు. ఫిర్యాదులో చెప్పిన ప్రాంతాల్లో ఎలాంటి హోర్డింగ్‌లు లేవని వెల్లడించారు. అందుకు అనుగుణంగానే చీఫ్‌మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఈకేసును 2022 సెప్టెంబరు 15న డిస్మిస్‌చేసారు.

అయితే రౌస్ అవెన్యూకోర్టులో సక్సేనా రివిజన్ పిటిషన్ దాఖలుచేసారు. దీనితో కేసు పునర్విచారణకు వచ్చింది. సిఆర్ పిసి 156(3) కింద ఈకేసును పరిగణనలోనికి తీసుకని శిక్షార్హమైన నేరంగాపరిగణించాలా వద్దా అనేందుకు పోలీసు నివేదిక రావాల్సి ఉందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

# రంజాన్ చివరి శుక్రవారం ప్రార్థనల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన

## వక్ఫ్ సవరణ బిల్లుపై అఖిలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు పిలుపు



**న్యూఢిల్లీ, మార్చి 28:** వక్ఫ్‌సవరణ బిల్లుపై తమ నిరసనలకు అఖిలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు పిలుపునిచ్చింది. రంజాన్ మాసంలోని చివరి శుక్రవారం ప్రార్థనలకుగాను కుడిచేతికి నల్ల బాడ్జీని ధరించి ప్రార్థనలకు వెళ్లాలని పిలుపునిచ్చింది. ముస్లిం లాబోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మహ్మద్ ఫజ్లురహీమ్ ముజాద్దీదీ ఈసందర్భంగా విడియో సందేశం ఇచ్చారు. ఈ సందేశాన్ని బోర్డు ఎక్స్ హ్యాండిల్‌లో విడుదలచేసారు. వక్ఫ్‌సవరణ బిల్లుకు ముస్లిం లాబోర్డు తన నిరసనలను కొనసాగించాలని జుమా తుల్ విదా రోజున కూడా మన నిరసనలు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. ముస్లింలు తాము ధరించిన నల్లబాడ్జీతో విడియోలు తీసుకుని వాటిని ఆన్‌లైన్‌లో ముస్లిం పర్సనల్ లాబోర్డుకు పంపించాలని సూచించారు. అంతకుముందు దేశవ్యాప్తంగా వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనలు ఆందోలనలు కొనసాగించాలని పిలుపనిచ్చింది. రాష్ట్ర అసెంబ్లీల ముందు భారీ ఎత్తున ముస్లింలతో నిరసనలు చేయాలని సూచించింది. పాట్నా, విజయవాడల్లో 29వ తేదీ నిర్వహించాలని మొదటిదశ నిరసనల్లో ఈ బైఠాయింపులు నిర్వహించాలని సూచించింది. వక్ఫ్‌సవరణ బిల్లులపై నిరసనలు బీహార్‌ను వణికించాయి. రాజకీయ పార్టీలు కూడా ఎఐఎంపిఎల్‌బికి నిరసనగా మహాధర్నాలో పాల్గొన్నాయి. విధానసభ ప్రాంతంనుంచి కిలోమీటరు దూరంవరకూ ముస్లిం ప్రజానీకం నిరసనల్లో పాల్గొన్నారు. వెంటనే ఈ బిల్లును పస31 మంది పర్సనల్‌లాబోర్డు సభ్యుల యాక్షన్ కమిటీ రాజ్యాంగబద్ధమైన న్యాయమైన ప్రజాస్వామ్యయుత నిరసనలన్నింటినీ చేపట్టి బిల్లును వ్యతిరేకించాలని కోరారు. అలాగే హైదరాబాద్, ముంబయి, కోల్‌కత్తా, బెంగళూరు, మలేర్‌కోట్ల, రాంచిల్లో కూడా నిరసనలు చేయాలని పిలుపునిచ్చింది. ఈ సవరణబిల్లుపై 31 మంది ఉనన ప్యానెల్ అనేకసార్లు సమావేశం నిర్వహించి విచారణలుచేసింది. లెక్కకుమించిన సవరణలు తీసుకురవాలని సూచించింది. 655 పేజీల నివేదికను లోక్‌సభ స్పీకర్‌ఓంబిర్లాకు గత జనవరి 30నే అందచేసింది.ఆతర్వాత ప్యానెల్ కమిటీ ఈ నివేదికను కొన్ని సవరణలుచేసింది. 15-11 మెజార్టీ ఓటుతో ఇందుకు ఆమోదం లభించింది. ఆతర్వాత మళ్లీ జెపిసికి నివేదించారు.



# 19 నుంచి రాహుల్ అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, మార్చి 28:** లోక్‌సభలో ప్రతి పక్షనేత రాహుల్‌గాంధీ అమెరికా పర్యటనకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు కథనాలు వస్తున్నాయి. ఆ కథనాల ప్రకారం ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్సిటీని సందర్శించారు. బోస్టన్‌లోని ప్రవాసభారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశంఉంది. అయితే ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనలేదు. ఇక గతేడాది సెప్టెంబర్‌లో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారంరేపాయి. ప్రస్తుతం భారత్‌లో అదివాసీలు, దళితులు , ఒబిసిలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్ని వర్గాల వారికి పాదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. బిజెపి ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దే శిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బిజెపి మద్దతున్న ఒకగ్రూప్ ఢిల్లీలోని సోని యాగాంధీ నివాసంవెలుపల నిరసనలు తెలియజేసింది.

# నేను రాయల్‌బెంగాల్ టైగర్‌ని, నిరసనలతో భయపెట్టలేరు..

## లండన్‌లో ఎదురైన నిరసనలకు మమతా బెనర్జీ దీటుగా కౌంటర్



**కోల్‌కత్తా, మార్చి 28:** బ్రిటన్ పర్యటనలో ఉన్న పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రికి ఎదురయిన నిరసనలపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో సామాజిక అభివృద్ధి మహిళా సాధికారత అంశంపై మమతా బెనర్జీ ప్రసంగించారు. ఆమె ప్రసంగాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. బెంగాల్ రాష్ట్రంలో చెలరేగిన హింస, ఆర్జీకర్ వైద్యురాలి హత్యా చారఘటనపై నిరసనవ్యక్తం చేసారు.ఈ సంఘటనపై సమాధానం చెప్పాలంటూ నినా దాలు చేసారు. అయితే విద్యార్థులకు నిరసనకు ఏమాత్రం చలించని దీదీ వారికి ధీటుగా జవాబి చ్చారు. ఇలాంటి నిరసనలతో తనను భయ పెట్టలేరని తాను రాయల్‌బెంగాల్ టైగర్‌ని అని అన్నారు. మీరు చెప్పేది వినపడట్లేదని గట్టిగా చెప్పండి అంటూ విద్యార్థులకు సూచించాచు. మీరు చెప్పేదంతా వింటాను కాస్త ప్రశాంతంగా మాట్లాడండి అని చెప్పారు. విద్యార్థులు లేవనెతినతన అంశాలు పూర్తిగా విన్న దీదీ ఇక్కడ రాజ కీయాలు చేయొద్దని చెప్పారు. రాజకీయాలకు ఇది వేకదికాదని తాను దేశం తరపున ప్రతినిధిగా ఇక్కడకు వచ్చానన్నారు. ఇలాచేస్తే మీరు మన దేశాన్ని అవమానించినట్లే అంటూ విద్యార్థులకు బదులిచ్చారు. అయినప్పటికీ నిరసన కారులు వెనక్కి తగ్గకపోవడంతో మమతా బెనర్జీ 1990 నాటి ఒక ఫోటోను ప్రదర్శించారు. తీవ్ర గాయాలతో తలకు కట్టుతో ఉన్న తనఫోటోను ఆమె చూపించారు. ముందు ఈచిత్రాన్ని చూసి తనను చంపేందుకు ఎలాంటి కుట్రలు జరిగాయో తెలుసుకోండి అంటూ చేసిన వ్యాఖ్యలతో సభలో ఒక్కసారిగా మౌనం ఆవహించింది.

# అమెరికాతో పాత సంబంధాలకు తెర

## కెనడా ప్రధాని మార్క్ కార్నీ



**ఒట్టావా, మార్చి 28:** అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సుంకాల పేరుతో పొరుగుదేశం కెనడాతో అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఇప్పటికే ఆ దేశ ఉత్పత్తులపై భారీగా టారిఫ్ లు విధించగా. తాజాగా వాహన దిగుమతులపైనా 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. దీనిపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. ఈ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య ఉన్న పాత బంధం ముగిసిపోయిందన్నారు. ట్రంప్ టారిఫ్ ప్రకటనతో తన ఎన్నికల ప్రచారాన్ని అర్థంతరంగా ముగించుకొని మార్క్ కార్నీ.. ఒట్టావాకు తిరిగొచ్చి కేబినెట్ సభ్యులతో హుటాహుటిన సమావేశమయ్యారు. అమెరికాతో వాణిజ్య యుద్ధంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు. 'ట్రంప్ సుంకాలు అన్యాయమైనవి. ఈ చర్యలతో ఇరుదేశాల మధ్య ఇప్పటివరకు ఉన్న స్నేహబంధాన్ని ట్రంప్ శాశ్వతంగా మార్చేస్తున్నారు. ఆర్థికవ్యవస్థ బలోపేతం, భద్రత, సైనిక సహకారం విషయంలో అమెరికా-కెనడా మధ్య ఉన్న పాత బంధం నేటితో ముగిసిపోయింది. అమెరికా విధిస్తున్న ఈ సుంకాలను మేం ప్రతీకార వాణిజ్య చర్యలతోనే ఎదుర్కొంటాం. ఆ నిర్ణయాలు అగ్రరాజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. మా దేశాన్ని రక్షించుకోవడం కోసమే ఈ టారిఫ్‌లకు మేం ప్రతీకార చర్యలు తీసుకుంటున్నాం' అని కెనడా ప్రధాని వెల్లడించారు. ఏప్రిల్ 3 నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వాహనాలపై 25 శాతం సుంకాలు అమలులోకి వస్తాయని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం కెనడా ఆటో పరిశ్రమకు పెద్ద ఎదురుదెబ్బేనని విశ్లేషకులు భావిస్తున్నారు. దాదాపు 5 లక్షల ఉద్యోగాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉందన్నారు. దీంతో కెనడా సర్కారు తీవ్రంగా స్పందించింది. ఇది తమ కార్మికులపై ప్రత్యక్ష దాడి అని అభివర్ణించిన మార్క్ కార్నీ.. అగ్రరాజ్యంపై త్వరలో ప్రతీకార సుంకాలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. దేశీయ తయారీని వేగవంతం చేసేందుకు ఈ సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. అయితే విడిభాగాలు, తయారీ అంతర్జాతీయ సరఫరాఐ ఆధారపడిన అమెరికా వాహన కంపెనీలకు తాజా పరిణమాం ఆర్థిక భారం అవుతుందన్నదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.


# పేరుకే వసుదైక కుటుంబకం..సొంతవారితోనే విభేదం!



## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, మార్చి 28:** కుటుంబసభ్యులమధ్య అనుబంధాలు ఆప్యాయతలు తగ్గిపోతుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ప్రపంచమంతా కలిసి ఉండాలనే వసుధైవ కుటుంబకం సూత్రాన్ని భారతీయులు గాఢంగా విశ్వసిస్తారని కానీ రక్తసంబందీకులందరూసఖ్యతతోఐక్యంగా ఉండడంలోమాత్రం విఫలం అవుతున్నారని జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ఎస్‌విఎన్‌భట్ ధర్మాసనం పేర్కొంది. తన ఇంటినుంచి పెద్దకుమారుడిని ఖాళీ చేయించాలని కోరుతూ ఓ తల్లి దాఖలుచేసిన పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తూ ధర్మాసనం ఈ వ్యాఖ్యలుచేసింది. కల్లుమాల్, సమతోలదేవి దంపతులకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కుమారులతో తల్లి తండ్రులకు సత్సంబంధాల్లేవు. అనారోగ్యం ఆసరాగా చేసుకుని తాను నిర్వహించే దుకాణం పెద కుమారుడు స్వాధీనం చేసుకున్నాడని, స్వార్జితమైన ఇంటిని విక్రయించాలని ఒత్తిడిచేస్తున్నాడని కల్లుమాల్ ఆరోపించారు. భరణం కూడా చెల్లించడంలేదని కనుక దుకాణం ఖాళీచేయాలని పెద్దకుమారుడిని ఆదేశించాలని ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ కేసు కుటుంబ, అప్పిలేట్‌ట్రిబ్యునల్‌ను దాటి అలహాబాద్ హైకోర్టుకు చివరిగా సర్వోన్నత న్యాయస్థానానికి చేరింది. కుమారుడికి కూడా ఆస్తిలో భాగం ఉంటుందని, దుకాణాన్ని ఆతడు ఖాళీచేయాల్సిన అవసరం లేదన్న హైకోర్టు తీర్పును తల్లితండ్రులు సుప్రీంకోర్టులో సవాల్ చేసారు. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుపై వ్యాఖ్యలు చేసింది.

# యుఎస్-గ్రీన్‌ల్యాండ్ వ్యవహారంతో మాకు సంబంధం లేదు: పుతిన్



**మాస్కో, మార్చి 28:** గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికాలో విలీనం చేసుకోవాలన్న ట్రంప్ ప్రణాళికలతో తమకు ఏ సంబంధం లేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఆయన ఆర్కిటిక్ పోర్టు నగరం మురుమాన్స్క్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'సంక్షిప్తంగా చెప్పాలంటే గ్రీన్‌ల్యాండ్ విషయంలో అమెరికావి చాలా సీరియస్ ప్రణాళికలు. వీటికి లోతైన చారిత్రక మూలాలున్నాయి. అమెరికా ప్రణాళిక ప్రకారం.. దాని భౌగోళిక-వ్యూహాత్మక, సైనిక-రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రయత్నాలు చేస్తుంది. గ్రీన్‌ల్యాండ్ అంశం రెండు దేశాలకు సంబంధించింది. రష్యాతో దానికి ఎలాంటి సంబంధం లేదు' అని పుతిన్ పేర్కొన్నారు. రష్యా సహా ప్రపంచ దేశాల్లో ఆర్కిటిక్ ప్రాధాన్యం పెరుగుతోందని పుతిన్ అభిప్రా యపడ్డారు. కానీ, దురదృష్టవశాత్తూ భౌగోళిక రాజకీయ పోటీ, ఈ ప్రాంతంలో పొజిషన్ కోసం ప్రయత్నాలు తీవ్రమయ్యాయి. ఇక గ్రీన్‌ల్యాండ్ యాజమాన్యం విషయం నేరుగా ఎక్కడా జోక్యం చేసుకోకపోయినా ఘర్షణలకు ఉత్తర ప్రాంతం వేదికగా మారుతుందన్న ఆందోళన మాస్కోలో ఉందన్నారు. ఓ రకంగా ఇవి ట్రంప్ ప్రణాళికలపై తమకే అభ్యంతరం లేదని పరోక్షంగా చెప్పినట్టయిందని నిపుణులు చెబుతున్నారు.


**వాన్స్ పర్యటనకు ముందు వ్యాఖ్యలు:** గ్రీన్‌ల్యాండ్‌పై పుతిన్ వ్యాఖ్యలు చాలా వ్యూహాత్మక సమయంలో వెలువడ్డాయి. శుక్రవారం అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్ గ్రీన్‌లాండ్‌లోని అమెరికా సైనిక స్థావరాన్ని సందర్శించనున్నారు. ఈ పర్యటనపై ఇప్పటికే గ్రీన్‌ల్యాండ్, డెన్మార్క్ గుర్రుగా ఉన్నాయి. తొలుత ఉషా ఒక్కరే అక్కడికి వెళ్లాల్సి ఉంది. కానీ, తన సతీమణిపై వస్తున్న విమర్శలు గమనించి జెడి వాన్స్ కూడా టూర్‌కు సిద్ధమయ్యారు. మరోవైపు ఈ పర్యటనలో డెన్మార్క్ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.



# జస్టిస్ వర్మ బదలీని నోటిఫైచేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీచేయడాన్ని కేంద్ర న్యాయశాఖ నోటిఫై చేసింది. అలహాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ సుప్రీంకోర్టు కొల్లిజియం చేసిన సిఫారసులు ఆమోదించాల్సిందేనన్న భావనతో కేంద్రం జస్టిస్‌వర్మ బదలీని ఆమోదించింది. దీనితో ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీచేసినప్పటికీ న్యాయపరమైన కీలక విధులేవీ అప్పగించరు. అలహాబాద్ హైకోర్టునుంచే వచ్చినందున ఆయన్ను రీపాట్రియేషన్‌ను కేంద్రం ఆమోదిస్తున్నట్లు ప్రకటించింది. ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని బాయ్‌కాట్‌చేస్తామని మాన నిరసనను కొనసాగిస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ తివారి అన్నారు. ప్రభుత్వంపై ఏవిధమైన ఒత్తిడి వచ్చిందనేది అంతుబట్టకుండా ఉందని, ఆయన బదలీ ఉత్తర్వులను నోటిఫైచేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఆయన్ను హడావిడిగా బదలీచేయడం సహేతుకం కాదని అన్నారు. ఇప్పటికే కొల్లిజియం ఆయన ఇంట్లో నోట్లకట్టల వ్యవహారంపై ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది. ఈ బృందం జస్టిస్ వర్మ నివాసం సందర్శించి నోట్లకట్టలు వెలుగుచూసిన ప్రాంతాన్ని కూడా పరిశీలించారు.

# జిన్‌పింగ్‌తో యూనస్ భేటీ



**బీజింగ్, మార్చి 28:** బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం గద్దెదిగిన తర్వాతనుంచి భారత్ బంగ్లాదేశ్సంబంధాలు ఒత్తిడికి గురవుతున్న సంగతి తెలిసిందే.చిరకాల మిత్రదేశంగా ఉన్న భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం పాకిస్థాన్, చైనాలకు దగ్గరవుతూ వస్తోంది. ఈ క్రమంలోనే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో బంగ్లా తాత్కాలిక సారధి మహ్మద్ యూనస్ భేటీ అయ్యారు. శుక్రవారం ఉదయం వీరిద్దరూసమావేశంనిర్వహించినట్లు చైనా మీడియా కోడైకూసింది. నాలుగురోజుల పర్యటనలో భాగంగా యూనస్ ప్రస్తుతంచైనాలో పర్యటిస్తున్నారు. హైనాన్ ప్రావిన్స్‌లో బోవో ఫోరమ్‌ఫర్ ఆసియా వార్షిక సదస్సులో యూనస్ పాల్గొన్నారు. అనంతరం చైనా రాజధాని బీజింగ్‌చేరుకుని చైనా అగ్ర నాఆయకత్వంతో భేటీ అయ్యారు. చైనా ఇస్తున్న రుణాలకు వడ్డీలను తగ్గించాలని ఆదేశ నిధులు అందుతున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్‌ఫీజును మాఫీ చేయాలని కోరారు. అలాగే పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలన్నారు. జపాన్, ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు తర్వాత చైనా దగ్గరినుంచే బంగ్లా ఎక్కువ రుణాలు తీసుకుంటున్నది. 1975నుంచి ఇప్పటివరకూ బంగ్లాదేశ్ అప్పులు 7.5 బిలియన్ తడాలర్లవరకూ తీసుకున్నట్లు అంచనా.

# వైట్‌హౌస్‌లో ట్రంప్ ఇఫ్తార్ విందు



**వాషింగ్టన్, మార్చి 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లోముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లింలతో కలిసి ట్రంప్ విందు ఆరగడించారు. ఇటీవల జరిగిన అమెరికా ఎన్నికల్లో రికార్డుస్థాయిలో ఓట్లువేసినందుకు ముస్లింలకు ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. 2024లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ట్రంప్ భారీ విజయం సాధించారు. ఇఫ్తార్ విందు సందర్భంగా ట్రంప్ ఈ విషయాలను గుర్తుచేసారు. లక్షలాదిమంది ముస్లింలు ఈ ఎన్నికల్లో పాల్గొని తనకు మద్దతుగా నిలిచారని ట్రంప్ అన్నారు. ముస్లిం సమాజం అంతా తనకు అండగా నిలిచిందని, అధ్యక్షుడిగా ఉన్నంతకాలం ముస్లింలకు అండగా ఉంటానని ట్రంప్ హామీ ఇచ్చారు.

# కేన్సర్ చికిత్స దుష్ఫలితాలతో ఆసుపత్రిలో చేరిన కింగ్ ఛార్లెస్



**లండన్, మార్చి 28:** యునైటెడ్‌కింగ్‌డమ్ రాజు ఛార్లెస్ (76) ఆసుపత్రిలోచేరారు. కేన్సర్ చికిత్సలోభాగంగా వచ్చిన స్వల్ప మార్పులకు అస్వస్థతకు లోనయిన కింగ్ ఛార్లెస్ ఆసుపత్రిలో చేరినట్లు బకింగ్‌హామ్‌ప్యాలెస్ ప్రకటించింది. కేన్సర్ చికిత్సలో ఎదురయిన దుష్పరిణామాల నేపథ్యంలో ఆసుపత్రిలో చేరినట్లు పేర్కొంది. ప్రస్తుతం లండన్ ఆసుపత్రిలో వైద్యులు ఛార్లెస్‌కు వైద్యం అందిస్తున్నారు. చార్లెస్‌ను వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లుగా డాక్టర్లు తెలి పారు. ఇదిలా ఉంటే కింగ్ చార్లెస్ ఆసు పత్రిలో చేరడంతో అదికారిక కార్యక్రమాల న్నింటినీ వాయిదావేసారు. 2024 ఫిబ్రవరిలో కింగ్ ఛార్లెస్‌కు కేన్సర్ నిర్ధారణ అయింది. అప్పటి నుంచి ఆయన చికిత్స తీసుకుంటున్నారు. బెంగళూరుకు సైతం వచ్చి చికిత్సతీసుకున్నట్లు ప్రచారం జరిగింది. ఛార్లెస్ త్వరగా కోలుకుని ప్రజావిధుల్లోపాల్గొనాలని బకింగ్‌హామ్ ప్యాలెస్ పేర్కొంది. ఛార్లెస్ ఏవిధమైన కేన్సర్‌తో బాధ పడుతున్నారన్నది మాత్రం ప్యాలెస్ వివరించలేదు.

# త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళగ వెట్రి కజగం పార్టీ తీర్మానం



**చెన్నై, మార్చి 28:** జాతీయ విద్యావిధానంలోని త్రిభాషా సూత్రం, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై కేంద్రం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం జరుగుతున్న సంగతిత తెలిసిందే. ఈ క్రమంలోనే వీటిని వ్యతిరేకిస్తూ తమిళగ వెట్రి కళగం పార్టీ తీర్మానాలను ఆమోదించింది. శుక్రవారం తిరువన్మయూర్‌లో తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో వక్ఫ్ సవరణ బిల్లుతో సహా మొత్తం 17 తీర్మానాలను ఆ పార్టీ ఆమోదించింది.

ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు. సమావేశంలో వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరాలని పార్టీ నిర్ణయించింది. తాము ద్విభాషా విధానానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. విద్యావిధానంలో మూడు భాషల విధానం అమలు ప్రతిపాదన ఫెడరలిజానికి విరుద్ధమని, దీన్ని ఎప్పటికీ తాము అంగీకరించమని స్పష్టం చేసింది. డీలిమిటేషన్‌కారణంగా దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయని తీర్మానంలో పేర్కొంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని, దీన్ని నియంత్రించడంలో అధికారి డిఎంకె ప్రభుత్వం విఫలమైందని ఆరోపించింది. ఉద్యోగులకు పాత పెన్షన్ పథకంపై ఆ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేస్తోందని పేర్కొంది.

శ్రీలంకలో అరెస్టయిన భారతీయ మత్స్యకారుల సమస్యను తమిళగ వెట్రి కళగం పార్టీ లేవనెత్తింది. మత్స్యకారులకు అండగా ఉంటామని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది.

29-3Pg6exHMNWJQE.qxd:29-3Pg6exHMNWJQE.qxd 01/01/01 9:46 AM Page 1



## పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై దర్యాప్తు ముమ్మరం, పుకార్లపై హెచ్చరిక

**రాజమహేంద్రవరం:28,ప్రభాతవార్త** జిల్లాలో పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ అనుమానాస్పద మృతి కేసును పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, విచారణను ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కేంద్ర కార్యాలయంఇద్దరు సభ్యులు గల ఫోరెన్సిక్ నిపుణుల బృందం సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. కేసు దర్యాప్తు కోసం ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు హైదరాబాద్ నుండి విజయవాడ వరకు, విజయవాడ నుండి రాజమహేంద్రవరం వరకు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నాయి. అలాగే, కేసుతో సంబంధం ఉన్న వ్యక్తుల సమాచారాన్ని సేకరించి, వారిని విచారిస్తున్నాయి ఒక దర్యాప్తు బృందం హైదరాబాద్‌లో పాస్టర్ ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులను విచారించి, వారి వాంగ్మూలాన్ని నమోదు చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేసు దర్యాప్తు పురోగతిని పోలీసు ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నారు. కేసు దర్యాప్తుకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని పోలీసులు ప్రజలను హెచ్చరించారు. పుకార్లు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుల, మత, రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా, మతపరమైన తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సహాయం కోసం కేసు గురించి ఎవరి వద్దైనా సమాచారం ఉంటే, కొవ్వూరు డీఎస్పీ శ్రీ దేవ కుమార్ ఫోన్ నంబర్: 9440796620)కు తెలియజేయాలని పోలీసులు కోరారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటామని అన్నారు. ఈ కేసుకు సంబంధించి మరింత సమాచారం అందుబాటులోకి వస్తే, దానిని కూడా తెలియజేస్తాము.

## వంశీకి రిమాండ్ పొడిగింపు విజయవాడ జైలుకు తరలించిన పోలీసులు..

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి న్యాయస్థానం ఏప్రిల్ 9 వరకు పొడిగించింది. గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో వంశీ సీఐడీ కోర్టుకు హాజరైయ్యారు. ఈ రోజుతో రిమాండ్ ముగియనుండటంతో సీఐడీ అధికారులు వంశీని కోర్టులో హాజరుపరిచారు. విజయవాడ జిల్లా కారాగారం నుంచి విజయవాడ కోర్టుకు తరలించారు. రిమాండ్ పొడిగించటంతో వంశీని తిరిగి జైలుకు తరలించారు. ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

ఒక రోజు పోలీస్ కస్టడీకి వల్లభనేని వంశీ....

మాజీ వల్లభనేని వంశీని గన్నవరం కోర్టు ఒక రోజు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆత్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ భూ వివాదానికి సంబంధించి శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదుతో ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో వంశీపై కేసు నమోదైంది. దీనిపై విచారించేందుకు కస్టడీకి అనుమతించాలని కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఒక రోజు కస్టడీకి అనుమతిచ్చింది.



ఇఫ్తార్ విందులో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి

# మైనారిటీలకు అండ: వారి ఆస్తులకు భద్రత

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,మార్చి 28 ప్రభాతవార్త** మైనారిటీలకు అండ గా ఉంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని అలాగే మైనారిటీల ఆస్తులకు భద్రత కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి,తెలుగుదేశం నాయకులు నారాచంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంఎల్‌ఏ శ్రీకాళహస్తిలోని మైనారిటి ముస్లింలకు రంజాన్ పండగ సందర్భంగా ఉపవాస దీక్షలు ఆచరించే వారికి 'ఇఫ్తార్' విందును ఏర్పాటు చేసారు. పట్టణంలోని ఈదుల గుంట ఈద్‌గాహ్ నందు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా పట్టణంలోని మైనారిటి ముస్లింలు సాయంత్రం నమాజులను ఇక్కడే ఆచరించారు. అలాగే దువా చేసారు. ముస్లింలను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్వాగతం పలికారు. శ్రీకాళహస్తిలో సుమారు 18వేల మంది మైనారిటి ముస్లింలు ఉన్నారని అయితే వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. ఓ వైపు సామాజికాభివృద్ధితో పాటు వారి వ్యక్తిగత అభివృద్ధికి కూడా పెద్ద పీట వేస్తామన్నారు. గతంలో తన తండ్రి ముస్లిం అభివృద్ధికి కృషి చేస్తూ సంతమైదానంలోనూ, ఈదులగుంట, పాపానాయుడుపేట,రేణిగుంటల్లో షాదీమహల్స్‌ను ఏర్పాటు చేసారు.అలాగే ఈద్‌గాహ్‌లకు ఎకరాల స్థలం కేటాయించామన్నారు. అయితే తరువాత అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తాను మొదటగా నియోజకవర్గానికి సంబంధించిన ఈదుల గుంట ఈద్‌గాహ్‌లోని షాదీమహల్‌ను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దాము. అలాగే ఈ షాదీమహల్‌కు సొబగులు దిద్దటమే కాకుండా ఇక్కడకు వచ్చే వారి కోసం 40కొళాయిలు ఏర్పాటు చేసామన్నారు. ఇక ఏడాదిలో రెండు సార్లు రంజాన్ బక్రీద్ సందర్భంగా నమాజులు ఆచరించే వారు మట్టిలో చిరుసాపలు వేసుకొని ప్రార్థనలు చేసుకునే వారని అలా కాకుండా ఫ్లోరింగ్ వేయించామని సుధీర్‌రెడ్డి వివరించారు. తాను తన నియోజకవర్గంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహింటమే కాకుండా శాసనసభలో కూడా మైనారిటి ముస్లిం మసీదులు, ఈద్‌గాహ్‌లు,శ్మశానాల లనిర్వహణకు ప్రత్యేక నిధులు కోరామని వివరించారు. మైనారిటి ముస్లింలలో ఇటీవల వక్ఫ్‌బిల్లు భయం పట్టుకుందని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టమైన భరోసా ఇచ్చారని సుధీర్‌రెడ్డి వివరించారు. మసీదులు,షాదీమహల్స్, వక్ఫ్ ఆస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారన్నారు. కాబట్టి అభద్రతా భావాన్ని విడమాడాలన్నారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకోవటం తెలుగుదేశానికి ఆస్తి అన్నారు.

# తిరుమల సమాచారం



**తిరుమల,మార్చి 28ప్రభాత వార్తప్రతి నిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంధాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఏప్రిల్ 6వతేదీ వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 7న శ్రీరామపట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. 6వతేదీ సోమవారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 7వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది.7వతేదీ మంగళవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

## తెలంగాణ సిఫార్సులేఖలపై ప్రజలకు శ్రీవారి దర్శనం అభినందనీయం



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తపతినిధి:** తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించి, మా రాష్ట్రప్రజలకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చక్కటి దర్శనం చేయిస్తుండటం ఆనందంగా ఉందని తెలంగాణ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. వేసవిసెలవుల్లో తమ లేఖలతో తిరుమలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడా లని ఆయన కోరారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అధికారులు తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై దర్శనాలు కల్పించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు ఆనందంగా ఉండాలని, రెండు రాష్ట్రాలు అభివృద్ధిచెందాలని ఆయన ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన ప్రోటోకాల్ బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి





**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తపతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో, స్వామివారి నామం జపంతో లోకం సుభిక్షంగా ఉంటుందని ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్సీ అశోక్‌బాబు, డిఆర్‌డిఓ ఛైర్మన్ సతీష్‌రెడ్డి, ఎన్‌ఎస్‌జి డిజి శ్రీనివాసన్ కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు.తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దిక్కులు చూస్తున్న కాంట్రాక్టర్లు.. విడుదల కాని ఉపాధి హామీ పథకం నిధులు..

**అంబాజీపేట,మార్చి 28, ప్రభాతవార్త..** అభివృద్ధిని అటకెక్కించి, పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలను నిరక్ష్యం చేసి ప్రజలకు ప్రత్యక్ష నరకం చూపించారని గత వైసిపి పాలకులపై ఎన్డీఏ కూటమి నాయకులు ఎప్పటికప్పుడు దుమ్మెత్తిపోసారు. చేసిన పనికి డబ్బులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లకు చుక్కలు చూపించారని, తాము (ఎన్డీఏ కూటమి ప్రభుత్వం) అలా చేయమని, చేసిన పనికి (రహదారుల నిర్మాణం) వారం వారం బిల్లులు చెల్లిస్తామని నమ్మించి కాంట్రాక్టర్లను నిట్ట నిలువునా ముంచారు. గత ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం నిధులను దారి మళ్లించడంతో రహదారులు ఛిద్రం అయ్యాయని, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రహదారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బంగారు బాటలు వేస్తామనే హామీని నిలబెట్టుకున్నా, కాంట్రాక్టర్లకు మాత్రం ఏ రేవుకి వెళ్ళినా ముళ్లపరిగే.. అన్నట్లు అయ్యింది. రహదారుల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వం లాగా కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టమని వారం.. వారం.. బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో అప్పటికే అప్పులు పాలైపోయిన కాంట్రాక్టర్లు ఎగబడి పరిగెత్తుకుంటూ వచ్చి 90 శాతం పనులు పూర్తి చేసి మళ్ళీ గోతిలో పడ్డారు. పనులు చేయండి.. బిల్లులు తీసుకోండి.. అంటూ ఊదరగొట్టిన ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులు నేడు మోనం వహిస్తున్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని,నిధులు కొరత లేదని వాగ్దానాలు చేయడంతో ముందుకొచ్చిన కాంట్రాక్టర్లు నేడు లబోదిబోమంటున్నారు. గత ఏడాది డిసెంబర్లో పి.గన్నవరం నియోజకవర్గానికి రూ.11.20 కోట్లు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయి.వీటిలో అంబాజీపేట మండలంలో 49 రహదారుల నిర్మాణానికి సుమారు రూ.3 కోట్లు నిధులు మంజూర య్యాయి.90 శాతం రహదారుల నిర్మాణ పనులు పూర్తయినా బిల్లులు చెల్లించే వచ్చేసరికి నిధుల కొరత ఏర్పడింది. గత ఏడాది డిసెంబర్లో వారం వారం అంటూ రెండు బిల్లులు మంజూరు చేశారని, మూడు నెలల గడిచినా మరో బిల్లు ఇప్పటి వరకు పడలేదని కాంట్రాక్టర్లు వాపోయారు. మా డబ్బులతో రహదారుల నిర్మాణాలు చేపట్టించి, సీసీ రోడ్లను తామే అభివృద్ధి పరిచామని ప్రజాప్రతినిధులు సమావేశాల్లో చెప్పడం విడ్డూరంగా ఉందని,మా డబ్బులు మాకు ఇప్పించి వారు గొప్పలు చెప్పుకుంటే బాగుంటుందన్నారు. కాంట్రాక్టు వ్యవస్థ పై విసుగు చెంది, ఆశ సన్నగిల్లిన తమకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఊతమిస్తోందని భావించిన తమను మరోసారి ఊబిలో దింపిందన్నారు. ఎవరి స్థాయిలో వారు (కాంట్రాక్టర్లు) ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఉన్నామన్నారు.

## హెచ్ఐవి, టిబి నియంత్రణలో మంచి ఫలితాలు

### - రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిరి

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** హెచ్ఐవీ ,టీబీ నియంత్రణలో ఏపీ మంచి ఫలితాలను సాధిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిరి తెలిపారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఎయిడ్స్ లెప్రసీ, టీబీ అధికారులతో ఒక రోజు శిక్షణ కార్యక్రమం స్థానిక ఐలాపురం హోటల్ విజయవాడ నందు 27వ తారీఖున మార్చి నెలలో జరిగినది . శిక్షణ కార్యక్రమానికి అన్ని జిల్లాల డి ఎల్.ఏ.టి.ఓ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిరి అవసరమైన మార్గదర్శనం చేసారు. ముఖ్యంగా మనం చేసే ప్రతి పని కూడా సరైన పద్ధతులు కచ్చితంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ,నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్‌కి సకాలంలో రిపోర్ట్స్ పంపించవలసిన బాధ్యత ఉందదని తెలియజేసింది. డి డి ఎల్ ఏ టి ఓ లు అందరూ కూడా నెలలో కనీసం 10 రోజులకు తగ్గకుండా ఫీల్డ్ విజిట్స్ చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఐ సి టి సి లోను ఏ ఆర్ టి లోను పనిచేసే సిబ్బంది పనితీరును గుర్తించి సరైన అవగాహన కల్పించి రోగులకు మంచి సేవలు అందేలాగా చేయమని ఆదేశించడం జరిగినది. ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన ఇంక్రిమెంట్లు కూడా వారి వారి పనిని బట్టి (అప్రైజర్స్) ఉపకారవేతనం.జీతభత్యాలు ఉంటాయని తెలియజేశారు. జాతీయస్థాయిలో స్కోర్ కార్డు ప్రస్తుతం రాష్ట్రంలో ఎయిడ్స్,టీబీ నియంత్రణలో ఏడవ స్థానంలో ఉన్నాము. మన రాష్ట్రం 26వ నంబర్ నుండి ఏడవ నంబరుకు రావడం సంతోషకరమైనప్పటికీ నెక్స్ట్ టైం కి ప్రథమ స్థానానికి చేరుకునే దిశలో మన పని తీరులో ఉండాలన్నారు. జిల్లాలో ఇతర విభాగాల వారితో కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్లు, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కమిటీ మీటింగ్లో జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో జరిపించవలసినదిగా ఆదేశించడం జరిగినది. మన రాష్ట్రంలో ఏఆర్టి మందులు మొదలుపెట్టి మధ్యలోనే హాజరు కాకుండా ఉండే వారిని గుర్తించి వారందరిని తిరిగి వైద్య సేవలు అందేలాగా ప్రోత్సహించవలసినదిగా కౌన్సిలర్ కు ఆదేశించమని తెలియజేశారు.

## సిపిఎస్ ఉద్యోగులకు మ్యాచింగ్ గ్రాంటు బకాయిలు పూర్తిగా చెల్లింపు...

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉద్యోగుల మ్యాచింగ్ గ్రాంటును కూటమి ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది. గత నెల వరకు ఉన్న మొత్తాన్ని ప్రాన్ ఖాతాలకు జమ చేసింది. దీనిపై ఉద్యోగ సంఘాల హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత 17 ఏళ్లలో ఎప్పుడూ ఇలా పూర్తిగా చెల్లించిన పరిస్థితి లేదని ఉద్యోగులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీపీఎస్ ఉద్యోగులు, సీపీఎస్ఎంప్లాయీస్ అసోసియేషన్, సచివాలయం సీపీఎస్ ఉద్యోగుల సంఘం ధన్యవాదాలు తెలిపాయి. సీపీఎస్ ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన వాటాతోపాటు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటును కలిపి జమ చేయాల్సి ఉండగా గత ఐదేళ్లలో ఎప్పుడూ సక్రమంగా చేయలేదు. ఇప్పటి వరకు 12 నెలల బకాయిలు ఉంటూనే వచ్చాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒక్కసారిగా ఆ బకాయిల మొత్తాన్ని చెల్లించేసింది.

## రాష్ట్రానికి రూ.259 కోట్లు అదనపు కేంద్ర నిధులు కోరిన ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



:కేంద్ర ఆర్థిక శాఖా మంత్రితో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బేటీ దృశ్యం

**అమరావతి, మార్చి 28:** ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ తో శుక్రవారంనాడు సమావేశమైన ఏపీ ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ బేటీ అయ్యారు, వైద్యఆరోగ్యరంగానికి సంబంధించిన పలు అంశాలకు నిధుల కేటాయింపుపై ఆమెకు విజ్ఞప్తి చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్, ఇతర పథకాల కింద రాష్ట్రానికి అదనంగా రూ.259 కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద పునఃకేటాయింపులు జరిపే తరుణంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ప్రతిపాదనను కేంద్రం ముందుంచారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూ.800 కోట్ల మేరకు పునఃకేటాయింపుల కింద అదనపు నిధుల్ని కోరింది. వీటిలో ఎన్‌హెచ్ ఎం కింద రాష్ట్రానికి రూ.109 కోట్లు విడుదల చేయాలని కేంద్ర వైద్య, ఆర్థిక శాఖా మంత్రుల్ని కోరారు. పర్ఫార్మెన్స్ ఇన్సెంటివ్ కింద రాష్ట్రానికి మరో రూ.150 కోట్లు విడుదల చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.కేంద్ర టూరిజం, న్యాయ, అణుశక్తి శాఖా మంత్రులతో కూడా సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్రానికి చెందిన పలు విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, క్యాన్సర్ చికిత్సల విషయంలో అదనపు కేంద్ర సాయాన్ని కోరారు.

## పెద్దారెడ్డి ఇల్లు కూల్చాలి, - నాలుగు సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకున్నారు

### - తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నాలుగు సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకుని ఇల్లు కట్టారని ఆయన ఇల్లు కూల్చేస్తామని ఇది కక్ష సాధింపు చర్యలే అనుకున్నా పర్వాలేదని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. వైసిపి హయాంలో మేము తప్పులు చేయకపోయినా జైలుకు పంపారని చెబుతూ ఇప్పుడు టీడీపీ హయాంలో వైసిపి నేతల తప్పులను లీగల్‌గా చూపించి జైలుకు పంపుతున్నామని ఆయన వెల్లడించారు. అనంతపురంలో శుక్రవారం తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా అనంతపురం జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మలు కలిసి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటికి సంబంధించి వివరాలను అందజేసి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో ఇంటి నిర్మాణం కోసం ఆరు సెంట్లను కొనుగోలు చేసి మరో నాలుగు సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకున్నాడన్నారు. ఈ విషయంపై నిబంధనల ప్రకారం ముందుకెళ్తామని అక్రమంగా కట్టించిన ఇంటిని కూల్చేస్థామని ఆయన వెల్లడించారు. ఏమన్నా అంటే ఇది కక్ష సాధింపు చర్యలు అంటారు, కక్ష సాధింపు చర్యలే అనుకోండని రికార్డుల ప్రకారం ముందుకెళ్తామని ఆయన వెల్లడించారు. ఏడెనిమిది నెలల నుంచి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటికి సంబంధించి వివరాలు అందజేశామని, అయితే అధికారులు ఇంత వరకు చర్యలు తీసుకోలేదన్నారు.

## కొండపై మద్యం బాటిళ్లు - ఇళ్ళల్లో భారీగా స్టాక్



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకొండపై నిషేధిత మద్యం బాటిళ్ళు పట్టుబడటం సంచలనంగా మారింది. కొండకు ఈ మద్యం బాటిళ్ళు ఎలా తీసుకువచ్చారనేది అటు పోలీసులు ఇటు ఎక్సైజ్‌శాఖ అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తిరుమలను పవిత్రంగా ఉంచాలనే లక్ష్యంతో కొన్ని దశాబ్ధాల క్రిందట నుండి తిరుమలకు మద్యం, మాంస ం, ధూమపానం, పేలుడుపదార్థాలు, గుట్కా, పాన్‌పరాగ్‌లు వంటివి నిషేధం, వీటిని తీసుకురాకుండా నిరంతరం తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో, కాలినడక మార్గాల్లో నిఘా పటిష్టంగా ఉండి తనిఖీలు చేస్తుంటారు. అయినా భద్రత సిబ్బంది కళ్ళుగప్పి కొందరు యధేచ్ఛగా మద్యం,మాంసం తిరుమలకు చేరవేస్తున్నారు. అంతేగాక మద్యంసేవించి ఇటీవల కాలంలో ఆలయ మాఢవీధుల్లో హల్‌చల్ చేసి నానా బీభత్సం సృష్టించడం జరిగింది. ఈ నేపధ్యంలో తిరుమలను ప్రశాంతంగా, పవిత్రంగా ఉంచాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఎవరూ కూడా మద్యం సేవించి మత్తులో కొండకు రాకుండా చూడటం, అలిపిరిలో నిశిత తనిఖీలు మరింత పకడ్బందీగా చేసేలా చూస్తున్నారు. తిరుమల పోలీసులకు గట్టిగా ఆదేశాలిచ్చారు. ఇప్పటికే అనధికార వ్యక్తులను తిరుమల నుండి తరిమివేశారు. తాజాగా శుక్రవారం తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌లోని కొన్ని ఇళ్ళలో ఆకస్మిక దాడుల్లో మద్యం బాటిళ్ళు పట్టుబడటంతో మాఫియా ఎవరనేది తేల్చే పనిలో ఉన్నారు. మరీ మద్యం బాటిళ్ళు స్వాదీనం చేసుకున్న తిరుమల పోలీసులు, ఎక్సైజ్ అధికారులు తదుపరి చర్యలు ఎలా ఉండబోతాయనేది కూడా చర్చనీయాంశంగా మారింది. పట్టుబడిన మద్యం బాటిళ్ళు ఎక్కడ విక్రయించారు.

## ప్రజలందరి సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యం

### - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి



శాంతిపురం మండలం నక్కనపల్లిలో మల్బరీ సాగు చేస్తున్న మహిళా రైతుతో మాట్లాడుతున్న నారా భువనేశ్వరి

**కుప్పం, మార్చి 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు వారికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం శాంతిపురం, రామకుప్పం మండలాల్లో ఆమె పర్యటించారు. శివపురం వద్ద సొంతింటి నిర్మాణ పనులను నారా భువనేశ్వరి పరిశీలించారు. కుప్పంలో శుక్రవారం సాయంత్రం ముస్లిం మహిళల ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. శాంతిపురం మండలం నక్కనపల్లి, రామకుప్పం మండలం రాజుపేట, కొంగనపల్లి గ్రామాల్లో రైతులు, మహిళలతో ముఖాముఖి కార్యక్రమాల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. పేదరికం లేని సమాజం కోసం సిఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. పేదలకు సొంతిళ్లు, ఇంటింటికీ కొళాయిల ద్వారా తాగునీరు అందించేలా చర్యలు చేపట్టారన్నారు. గత వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రం అ ంధకారంగా మారిందన్నారు. ప్రజలకు పథకాలు అందించక మోసం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తు తరాల కోసం సిఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తూ వారికి దిశానిర్ద్ేశం అవుతున్నారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు మంచి పథకాలు అమలు చేస్తారన్నారు. సిఎం చంద్రబాబు రాజమండ్రిలో ఉన్నపుడు తాను నిజ ం గెలవాలి యాత్ర చేపట్టిన సమయంలో బయటకు వచ్చానన్నారు. రాష్ట్ర ప్రజలు, మహిళలు, తెదేపా కార్యకర్తలు తమ ఇంటి ఆడపడుచుగా తనను ఆదరించారని పేర్కొన్నారు. వారిని తమ కుటుంబం ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు.

## కేంద్ర వార్షిక బడ్జెట్, పన్నులు, ఆడిటింగ్‌పై... శ్రీసిటీలో అవగాహన సమావేశం

**సత్యవేడు, మార్చి 28 ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర, పరోక్ష పన్నుల, సుంకాల మండలి(సీబీఐసీ), భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో, కేంద్ర వార్షిక బడ్జెట్, పన్నులు, ఆడిటింగ్‌పై అవగాహన సమావేశం శ్రీసిటీలో శుక్రవారం జరిగింది. పి.ఆనంద్ కుమార్, ఐఆర్ఎస్, కమిషనర్, గుంటూరు ఆడిట్ కమిషనరేట్, కేంద్రపు పన్నులు, కేంద్ర ఎక్సైజ్, కస్టమ్స్, విశాఖపట్టణం జోన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పరిశ్రమలకు తాజా పన్నుల విధానం, అనుగుణ్యత మార్గదర్శకాలు, కేంద్ర బడ్జెట్ ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.

## నీతి ఆయోగ్ సహకారంతో రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో భేటీ అయింది. విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈసమావేశంలో ముఖ్యంగా ఖర్చు, సమర్ధవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు.ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో నికర సున్నా లక్ష్యాలనుసాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి వివరించారు.ముఖ్యంగా 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్ధ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని దానిలో భాగంగా సోలార్,విండ్ విద్యుత్ ఉత్పత్తి మరియు గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి పలు ప్రాజెక్టులు నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్టు సిఎస్ వివరించారు. ఇటీవల విశాఖపట్నం సమీపంలో ఎన్టిపిసి మరియు ఎన్ఆర్ఇడిసిఎపి జెవిలచే ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి వారి చేతుల మీదగా శంఖుస్థాపన చేసుకోవడం జరిగిందని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి వివరించారు.అలాగే కాకినాడలో గ్రీన్కో గ్రూప్ చే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ఎలక్ట్రోలైజర్ తయారీ, ఎపి జెన్కో సొంతంగా మరియు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ విబిశిది తో రిజు ద్వారా 6,000 లీజూ సామర్ధ్యానికి మించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు,ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి తెలిపారు. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ అందిస్తున్న సేవలు మరియు ఆరాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సీఎస్ కు వివరించింది.ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రణాళిక కింద నికర సున్నా లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సిఎస్ కు వివరించింది.

29-3P g7exHMNWJQE1111.qxd:29-3P g7exHMNWJQE.qxd 01/01/01 10:40 AM Page 1



# దుర్గమ్మ ఆలయంలో ఉగాది నాడు 9 గంటలకు దర్శనం ప్రారంభం

**ఇంద్రకీలాద్రి, మార్చి 28, ప్రభాత'వార్త'** దుర్గమ్మ వారి ఆలయంలో ఈనెల 30 నుండి ఏప్రిల్ 7 వరకు వసంత నవరాత్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్రమోహన్ శుక్రవారం తెలిపారు. ఉగాది పర్వదినం మార్చి 30న ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో దుర్గమ్మవారిని వర్ణమయ పుష్పాలతో ప్రత్యేక పుష్పార్చన నిర్వహిస్తామన్నారు. ఈనెల 30న ఉదయం 3 గంటలకు శ్రీ అమ్మవారికి ఉపాలయాలలోని దేవతామూర్తులకు స్నపనాభిషేకం, అలంకారం, అర్చన, నివేదన, హారతి నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఉగాది పర్వదినాన ఉదయం 9 గంటలకు శ్రీ అమ్మవారి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. ఉగాది పర్వదినాన (ఒక్కరోజు మాత్రమే) శ్రీ అమ్మవారి ఆర్జిత సేవలు ఉదయం 9 గంటల నుండి జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి (బ్రహ్మశ్రీ) చల్లా శ్రీనివాస శర్మ పంచాంగం శ్రవణం చేస్తారని, మధ్యాహ్నం 4 గంటలకు మండప పూజ, అగ్ని ప్రతిష్ఠాపన, రుద్ర హోమం (యాగశాలలో), సాయంత్రం 6 గంటలకు వెండి రథోత్సవం ( శ్రీ మల్లిఖార్జున మండపం నుండి ప్రారంభం) జరుగుతాయన్నారు. ఏప్రిల్ 5వ తేదీన చైత్రమాసం శుద్ధ అష్టమి రోజున ఉదయం 6 గంటలకు ఇంద్రకీలాద్రి స్థిత క్షేత్రపాలక హనుమకు, ఘాట్‌రోడ్డు నందు శ్రీ అభయాంజనేయ స్వామివార్లకు అభిషేకం, నాగవల్లీ దళార్చన (తమలపాకు అర్చన), ఏప్రిల్ 6న శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 7న ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ఉదయం 10.30 గంటలకు శ్రీ రాముల వారి పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తామన్నారు. పుష్పార్చన టికెట్లు భక్తులు ఆన్‌లైన్లో, దేవస్థానం ఆర్జిత సేవా టికెట్ల కౌంటర్లో పొందవచ్చన్నారు.

- దుర్గమ్మ వారికి ఉగాది పర్వదినాన నృత్యకైంకర్యం:
- సంగీతనాటక అకాడమీ పురస్కార గ్రహీతలు నిరుపమ, రాజేంద్ర ల ప్రదర్శన

దుర్గమ్మ వారి ఆలయంలో ఉగాది పర్వదినాన సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీతలు నిరుపమ, రాజేంద్ర ప్రదర్శించే రెండు నృత్య సంప్రదాయాల అద్వితీయ నృత్యకైంకర్యం వుంటుందని ఈఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. దేశవ్యాప్తంగా వున్న దక్షిణోత్తర (దక్షిణ, ఉత్తర మేలు కలయిక)పలు నృత్య సంప్రదాయాలను అందులో లబ్దప్రతిష్టులైన కళాకారులతో ప్రదర్శించడంతో భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మమునకు మూలాధారాలను ఆయా నృత్య కైంకర్యములను రక్షించడం కర్తవ్యంగా నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఇఓ వివరించారు.

- నిత్యాన్నదాన పథకానికి విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన కెవిఆర్ చౌదరి రు.1లక్ష విరాళాన్ని కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం ఆలయాధికారులకు అందించారు. అలాగే బెంగుళూరుకు చెందిన పి లక్ష్మి నారాయణ రు.1లక్ష పదివేల విరాళాన్ని నిత్యాన్నదాన పథకానికి విరాళంగా అందించారు. ఆయా దాతలకు, వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి శేషవస్త్రం, మెమొంటో, ప్రసాదాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.




వీల్‌చైర్లు అందిస్తున్న పంజాబ్‌నేషనల్‌బ్యాంకు అధికారులు

- వీల్‌చైర్లు అందించిన పంజాబ్ నేషనల్‌బ్యాంక్:

శుక్రవారం దుర్గమ్మ వారి ఆలయానికి పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులు వీల్‌చైర్లను డిప్యూటి ఇఒ ఎం రత్నరాజుకు అందించారు. వారికి దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారికి శుక్రవారం కళావేదికపై జరిగిన భరతనాట్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన శ్రీ సాయి నటరాజ ఆర్ట్స్ అకాడమికి చెందిన నృత్యాచార్య శరత్‌చంద్ర నేతృత్వంలో 20 మంది శిష్యబృందం పలు నృత్యరీతులతో ఆహుతులను ఆకట్టుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

# ఎమ్మెల్యే కొలికపూడి వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ సీరియస్.. నివేదిక కోరిన అధిష్ఠానం..

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్తప్రతినిధి:** తిరువూరు తెలుగుదేశం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌పై పార్టీ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. కొలికపూడి వ్యవహారంపై అధిష్ఠానం నివేదిక కోరింది. ఎంపీ, జిల్లా అధ్యక్షుడు, సమన్వయకర్త కలిసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. తిరువూరులో గత 10 నెలలుగా జరిగిన ఘటనలపై పూర్తి నివేదిక ఇవ్వాలని తెలిసింది. అందరినీ కలుపుకొని వెళ్లాలని చెప్పినా ఎమ్మెల్యే తీరులో ఏమాత్రం మార్పు రాలేదని, బహిరంగ విమర్శలకు తావివ్వొద్దని చెప్పినా ధోరణి మార్చుకోలేదని అధిష్ఠానం అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. పార్టీ నేత రమేష్‌రెడ్డిపై చర్యలు తీసుకోకుంటే 2 రోజుల్లో రాజీనామా చేస్తానని కొలికపూడి పేర్కొన్నారు.కొలికలపూలిపై రాయడానికి సైతం వీలులేని అంశాలకు సంబంధించి ఫిర్యాదులున్నాయని,గతంలో ఆయన జర్నలిస్టులపై ఒక మహిళ పట్ల అనుచితంగా వ్యవహరించారనే అభియోగాలున్నాయి.అంతేకాకుండా ఆయన ఎస్సీ సామాజికవర్గాలో వర్గీకరణ అనంతర పరిణామాలు రెచ్చగొట్టే రీతిలో ప్రసంగించారంటున్నారు.నిజానికి అమరావతి ఉద్యమ సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై విరుచుకుని పడ్డారు.అదే సందర్భంలో ఆయన పార్టీ మహిళా కార్యకర్తలపై అనుచితంగా వ్యవహరించారనే అభియోగాలు తీవ్రంగా వచ్చాయి.ఆ కారణంగానే ఆయన తిరువూరు ఎస్సీల్లోని మేజార్టీ సామాజిక వర్గానికి చెందిన వారిని కాదని,మాజీ మంత్రులను పక్కప పెట్టి సీటు ఇచ్చారు.టీడీపీ కూటమి వేవ్‌లో ఆయన ఆశ్చర్యంగా గెలిచారు.ఈ క్రమంలో పార్టీ సీనియర్ నేత రమేష్‌రెడ్డిని అనేక ఆరోపణలు చేసారు.48 గంటల్లో రమేష్‌పై చర్యలు తీసుకోకుంటే పదవికి రాజీనామ చేస్తానని హెచ్చరించారు .

# రాష్ట్రంలోని13 కొత్త జిల్లాల్లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని 13 నూతన జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే చైల్డ్ వెల్ఫేర్ కమిటీలలో ఛైర్ పర్సన్లు, మెంబర్లు, జువైనల్ జస్టిస్ బోర్డులలో (బాలల న్యాయ మండలులలో) సోషల్ వర్కర్ మెంబర్లుగా సేవలు అందించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్దేశిత ప్రొఫార్మాలో వారి అర్హత దృవీకరణ పత్రాల నకళ్ళతో పాటు 9 ఏప్రిల్ 2025 లోపు విజయవాడలోని ఈ శాఖ డైరక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. విద్యార్హతలు, అనుభవము, ఎంపిక విధానం, ఇతర వివరాలకు సంబంధిత వెబ్ సైట్ ను సందర్శించాల్సిందిగా సూచించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్ పోస్టుల ద్వారా మాత్రమే పంపాలని, ఈ మెయిల్స్ ద్వారా పంపిన దరఖాస్తులు లేదా అసంపూర్తి దరఖాస్తులు అంగీకరింపబడవన్నారు.

# ఐఅండ్ పి ఆర్ మాజీ కమిషనర్ విజయకుమార్‌కు మళ్లీ నోటీసులు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రచురణ,ప్రసార మాధ్యమాలుకు సొమ్ముదోచిపెట్టిన కేసులో ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డికి ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. అయితే ఈసారి నోటీసులో విచిత్రాలు బయటపడ్డాయి. ఏప్రిల్ 2న గుంటూరు ఏసీబీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేశారు ఏసీబీ అధికారులు. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్‌లో ప్రస్తుత దశలో మిమ్మల్ని అరెస్ట్ చేయబోమని నోటీసులో పేర్కొంది. 2024 నవంబర్ 14న అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం నమోదైన కేసులో విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేసింది. కేసు విచారణ సందర్భంగా అవసరమైన డాక్యుమెంట్లు అన్ని తీసుకురావాలని తెలిపింది. ఈసారి విచారణకు రాని పక్షంలో బీఎన్ఎస్ఎస్‌లో సెక్షన్ 35 (6) కింద అరెస్ట్ చేస్తామని ఏసీబీ పేర్కొంది. అయితే విజయ్‌ను అరెస్ట్ చేయబోమంటూ నోటీసులో ఏసీబీ చేర్చిన అంశంపై హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయవాదులు, తెలుగుదేశం పార్టీ వర్గాలు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో విచారణకు హాజరుకావాలి అని ఏసీబీ నోటీసులు ఇవ్వగా.. తనకు తీరిక లేదని విజయకుమార్ రెడ్డి దుమ్మా కొట్టినట్లు ఆరోపణలున్నాయి. జగన్ మీడియాతో పాటు, బ్లూ మీడియాకు నిబంధనలు ఉల్లంఘించి వందల కోట్లు ప్రకటన రూపంలో దోచిపెట్టిన విజయ్ కుమార్‌కు ఇదివరకే ఏసీబీ నోటీసులు ఇచ్చింది. కొందరు మీడియా వ్యక్తులకు వారు ఏ పత్రికా,ప్రచురణ సంస్థో తెలియకుండా రూ.లక్షలు విలువ చేసే వస్తువుల ఇచ్చినట్లు అభియోగాలున్నారు.కొన్ని ఛానల్ యాంకర్స్ ఆయన పదుగురి పాత్రికేయుల ముందు ఏక వచనంతో పిలుస్తూ హావా సాగించారనే ఘటనపై ఆరోపణలున్నాయి.అటువంటి వారికి ప్రభుత్వం పేరిట ప్రత్యేక గిఫ్టులు ఇవ్వడం చర్చాంశంగా మారాయి.ప్రస్తుతం వారికి ఐఅండ్‌పీఆర్ శాఖ పక్కన పెట్టింది.ఆయన ఆదేశాల మేరకు అటువంటి వారికి గ్రోసరీ పంపారంటున్నారు.ఈ ఆరోపణల నేపథ్యంతో తుమ్మా విజయకుమార్ రెడ్డిన విచారణకు రావాల్సిందిగా సీబీఐ నోటీసుల్లో పేర్కొంది. ఆయన అందుబాటులో లేకపోవడంతో మెయిల్‌తో పాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి కూడా ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఏసీబీ విచారణకు మాజీ కమిషనర్ దుమ్మా కొట్టారు. తాను బిజీగా ఉన్నానని.. వీలు చూసుకుని వస్తానంటూ సమాధానమిచ్చారు. అంతేకాకుండా విజయ్‌కుమార్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. తొలిసారి నోటీసులకు విజయ్‌కుమార్ హాజరుకాకపోవడంతో ఏసీబీ మరోసారి ఆయనకు నోటీసులు జారీ చేసింది. పైగా అరెస్ట్ చేయమంటూ కూడా నోటీసులో ఏసీబీ పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది.

గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత మీడియాతో పాటు అనుకూల మీడియాకు కూడా ప్రభుత్వ ప్రకటనల రూపంలో వందల కోట్లు దోచిపెట్టారు విజయ్ కుమార్.

దీనిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం .. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే బాధ్యతను ఏసీబీకి అప్పగించింది. దీంతో ఏసీబీ అధికారులు విజయ్‌కుమార్‌పై గుంటూరులో కేసు నమోదు చేయడమే కాకుండా విచారణకు రావాల్సిందిగా నోటీసులు జారీ చేశారు.

అయితే తొలిసారి నోటీసులకు తనకు తీరిక లేదంటూ సమాధానమిచ్చిన విజయ్‌కుమార్.. ఇప్పుడు ఇచ్చిన నోటీసులకు ఎలా స్పందిస్తారు.. విచారణకు హాజరవుతారా లేదా అనేది ఉత్కంఠంగా మారింది.

# రాష్ట్రంలో మరమ్మతులు చేయడానికి వీల్లేని రహదారుల అభివృద్ధికి రూ. 600 కోట్లు కేటాయింపులు : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో మెరుగైన రహదారులే లక్ష్యంగా నిధులు కేటాయింపులు చేసామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.ఆయన మంత్రిత్వశాఖ విడుదల చేసిన సమాచార పత్రికలో జిల్లా ప్రధాన రహదారులు , రాష్ట్ర హైవేలు పథకం కింద రోడ్లు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించామన్నారు.ఈ క్రమంలో ఇప్పటికే రూ. 861 కోట్లతో దాదాపు 20 వేల కి.మీ రోడ్లను గుంతల రహితంగా నిర్ణీత కాల వ్యవధిలో తీర్చిదిద్దాం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి ఆధ్వర్యంలో రోడ్ల అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ఇప్పటికే రూ. 861 కోట్లతో దాదాపు 20 వేల కి.మీ రోడ్లను గుంతల రహితంగా నిర్ణీత కాల వ్యవధిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రస్తుతం గుంతలు పూడ్చడానికి వీలులేని విధంగా పూర్తిగా ధ్వంసమైన రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రహదారులను తిరిగి పునర్ నిర్మించేందుకు నిధులు కేటాయించాలనే ప్రతిపాదనలు స్థానికంగా ఆయా నియోజకవర్గాల నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి పెద్ద ఎత్తున రావడం జరుగుతుందన్నారు.. ఈ క్రమంలో సీ కేటగిరీ (బాగా దారుణంగా దెబ్బ తిన్న రోడ్లు) కింద ఈ రోడ్లను అభివృద్ధి చేసేందుకు రూ. 600 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.ఇందులో భాగంగా జిల్లా ప్రధాన రహదారుల కు సంబంధించి 64 నియోజకవర్గాల్లో 86 పనులను చేపట్టి, రూ. 200 కోట్ల వ్యయంతో 536 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నామన్నారు. రాష్ట్ర హైవేలకు సంబంధించి 99 నియోజకవర్గాల్లో 139 పనులను చేపట్టి, రూ. 400 కోట్ల వ్యయంతో 896.41 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మొత్తంగా 225 పనులను చేపట్టి, రూ. 600 కోట్ల వ్యయంతో 1432.41 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలియజేశారు.

# ఎస్వీయూ బడ్జెట్‌లో... అంశాలకు ఆమోద ముద్ర

**తిరుపతి విద్య, మార్చి 28 ప్రభాతవార్త :** ఎస్వీయూ వీసీ సిహెచ్ అప్పారావు అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. అంతకముందు వర్సిటీ ఆర్థిక కమిటీ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలకు ఈసీ ఆమోద ముద్ర పడింది. ఇందులో ప్రధానంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి చెందిన సాధారణ బడ్జెట్‌కు సంబంధించిన జీతభత్యాలు పెన్షన్లకు సంబంధించి రూ. 226 కోట్ల రూపాయలు అనుమతులు,వర్సిటీలో ప్రతిష్టాత్మక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం రూసాకు చెందిన రూ.100 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలలో రెండవ స్టేజ్ నిధుల కేటాయింపుకు అనుమతులు మంజూరు చేశారు. అదేవిధంగా వర్సిటీలో ఫార్మసీ కళాశాలలో నిర్మాణం, కొన్ని అత్యవసర ఇంజనీరింగ్ పనులకు అనుమతులు మంజూరు,పరీక్ష పేపర్ల మూల్యాంకనం రెమ్యూనరేషన్ పెంపుపై అనుమతులు మంజూరుకు ఈసీ ఆమోదం తెలిపింది. దీంతో పాటు కళాశాలలకు సాధారణంగా మంజూరు చేసే అఫిలియేషన్లకు ఆమోదం తెలిపారు.ఈ సమావేశంలో కౌన్సిల్ కార్యదర్శి,రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి తరపున ప్రభుత్వ కళాశాల డైరెక్టర్ భరత్ గుప్తా, ఆప్సీ ఛైర్మన్ ఆచార్య మధు మూర్తి,రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి అల్లాడ గౌతమ్,ఈసీ సభ్యులు ఆచార్య జి పద్మనాభం రెడ్డి,సుగుణ రెడ్డి,సీకామ్ అధినేత డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, ఆచార్య కే సుమకిరణ్, డాక్టర్ కె.మంజుల,డాక్టర్ మొహిద్దీన్ భాష,డాక్టర్ సంధ్యారాణి, నారాయణబాబు,జ్యోతి, పాల్గొన్నారు.

# రామగిరి, గాండ్లపెంట ఎంపిపి ఎన్నికలు వాయిదా

**అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లాలో రామగిరి, గాండ్ల పెంట ఎంపిపి ఎన్నికలు శుక్రవారం కూడా వాయిదా పడ్డాయి. వైసిపి ఎంపిటిసిలు అందరూ సమయానికి రాకపోవడం కోరం లేకపోవడంతో అధికారులు ఎన్నికలను వాయిదా వేశారు. మళ్లీ ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇచ్చినప్పుడే ఎన్నికలు జరుగుతాయి. మండల ప్రజాపరిషత్ ఎంపిపి ఉప ఎన్నికల మళ్లీ వాయిదా పడింది. 12 గంటల్లోగా హాజరు కావాల్సిన సభ్యులు నలుగురు మాత్రమే హాజరు కావడంతో కోరంలేక వాయిదా పడింది. ఉదయం వైసిపికి చెందిన ఎంపిటిసి సభ్యులు హాజరవుతారా కారా అంటూ పోలీసులు, ప్రజలు ఉత్కంఠతో ఎదురుచూశారు. 12 గంటలు కావస్తున్నా వారు హాజరు కాలేదు. తాము రామేశ్వరంలో ఉన్నామని ఎంపిపి ఉప ఎన్నికకు రాలేకపోతున్నామని ఎంపిటిసిల వీడియోలు హాల్‌చల్ చేశాయి. ఈ వీడియోలు రావడంతో టిడిపి నాయకులు, పోలీసులు వైసిపి ఎంపిటిసిలు ఇక రారంటూ తెలిసిపోయింది. అయితే ఎన్నికల అధికారి 12 గంటలు సమయం దాటేంత వరకు ఉండి ఆయన మాట్లాడుతూ.. ఎంపిటిసి సభ్యులు పూర్తిగా హాజరు కాకపోవడం కోరం లేదని ఎంపిపి ఉప ఎన్నికను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. తాము రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు, జడ్పి సిఈఓకు ఎంపిపి ఉప ఎన్నికల వాయిదా జాబితాను పంపనున్నట్లు తెలిపారు. ఎన్నిక వాయిదా పడిందని తెలపడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. సభ్యుల బలం ఉండి వారు రాలేకపోయారన్నారు. టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడు, సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చూసి వైసిపి సభ్యులు టిడిపికి ఆకర్షితులయ్యారన్నారు. వారి వద్ద ఉన్న ఐదు మంది సభ్యులలో తమవైపు వస్తారన్న అనుమానంతో వారిని ఎన్నికకు హాజరు కాకుండా చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యేప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. పేరూరు డ్యాం గేట్లు విరగట్టి వాటి మరమ్మత్తులు కూడా చేయించలేదన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత పేరూరు డ్యాం అభివృద్ధికి నిధులు తీసుకువచ్చి మరమ్మత్తులు చేపట్టారని,గ్రామాలలో రోడ్డు, అభివృద్ధిని చూసి ఎంపిటిసి సభ్యులే టిడిపికి ఆకర్షితులయ్యారన్నారు. ప్రకాష్‌రెడ్డి చేత కాని వ్యక్తి అని అందుకే ఆయన సభ్యులను ఎన్నికకు దూరంగా తీసుకెళ్లారని ఆరోపించారు. కాగా ఎన్నిక సమయంలో ధర్మవరం డిఎస్పీ హేమంత్‌కుమార్, రామగిరి సిఐ శ్రీధర్, ఎస్ఐ సుధాకర్‌యాదవ్, పర్యవేక్షణలో పటిష్టబందోబస్తు నిర్వహించారు.

# ఆంధ్రప్రదేశ్ యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డు అందుకున్న మహేష్

**గుంటూరు విద్య,మార్చి 28,ప్రభాతవార్త :** ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ అవార్డుల్లో భారతదేశంలోని ప్రతి రాష్ట్రం నుండి వివిధ రంగాల్లో ప్రతిభను ప్రదర్శించిన వ్యాపారవేత్తలకు పురస్కారాలు అందజేశారు.ఆంధ్రప్రదేశ్ నుంచి యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డు గెలుచుకున్న ఘనతను డార్క్ ఈవెంట్స్ వ్యవస్థాపకుడు మహేష్ అందుకున్నారు.ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగంలో వినూత్నమైన ఆలోచనలతో వెడ్డింగ్ ప్లానింగ్,కార్పొరేట్ ఈవెంట్స్,సెలబ్రిటీ ఈవెంట్స్,కార్నివాల్‌షోస్,గ్రాండ్ డెకార్ ప్లానింగ్ వంటి విభాగాల్లో మహేష్ తన ప్రత్యేకతను చాటుకున్నారు.ఆధునికత సృజనాత్మకత,నూతన దోరణుల్ని అనుసరిస్తూ తన కస్టమర్లకు విభిన్న మైన అనుభూతిని అందించే విధంగా డార్ క్ ఈవెంట్స్‌ను అభివృద్ధి చేశారు.ఈ అవార్డు తన కృషికి,నైపుణ్యానికి,విశ్వాసానికి గుర్తింపుగా భావిస్తున్న మహేష్,ఇది నా ప్రయాణంలో ఒక కీలకమైన మైలురాయి.భవిష్యత్తులో మరింత క్రియేటివ్,ప్రత్యేకమైన ఈవెంట్స్‌ను ప్రణాళికాబద్ధంగా అందించడానికి ఈ గౌరవం నాకు మరింత ప్రేరణనిస్తుందన్నారు. ఇండస్ట్రీలో తనదైన ముద్రవేస్తూ, కొత్తతరానికి ప్రేరణగా నిలుస్తున్న మహేష్ విజయాలు మరో స్థాయికి చేరుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# రేషన్ కార్డు దారులందరికీ ఈకెవైసీ తప్పనిసరి: తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్ధ

**కొల్లిపర,మార్చి 28 ప్రభాతవార్త:** రేషన్ కార్డు దారులందరూ తప్పనిసరిగా ఈకెవైసీ చేయించుకోవాలని తహశీల్దార్ గుమ్మడి సిద్దార్ధ అన్నారు.శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో ఎండీయూ వాహనదారులు,వీఆర్ఓలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దార్ధ మాట్లాడుతూ ఈకెవైసీ చేయించుకోకపోతే ప్రభుత్వం ద్వారా ఇచ్చే నిత్యవసర సరుకులు రావన్నారు.కార్యక్రమంలో డిప్యూటి తహశీల్ధార్ రాజేష్,ఎఎస్ఓ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 11 ఏళ్ల టెక్ పిడుగు అఖిల్‌ను అభినందించిన మంత్రి లోకేశ్

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** యూకేలో విద్యను అభ్యసిస్తున్న అఖిల్ చిన్న వయసు నుంచే టెక్నాలజీ రంగంలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నాడు. మైక్రోసాఫ్ట్ ధ్రువీకరించిన అజ్యూర్, డేటా సెక్యూరిటీతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫౌండేషన్ కోర్సుల్లో సర్టిఫికెట్లు పొందాడు. యూకే నిర్వహించిన పలు టెక్ సమిట్‌లలో పాల్గొన్నాడు. అమరావతిలో జరగనున్న సమాచార. సాంకేతికాభివృద్ధిలో భాగస్వామి అయ్యేందుకు అఖిల్ ఆసక్తి చూపించడంతో గతంలో మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అఖిల్‌ను కలిశారు. టెక్నాలజీలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్న ఆ చిన్నారిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.యూకేలో నిర్వహించిన పలు టెక్ సమ్మిట్‌లలో చిన్నారి పాల్గొన్నారు. అమరావతిలో జరుగనున్న సమాచార, సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు అఖిల్ ఆసక్తి కనబర్చడంతో త్వరలోనే కలుస్తానని గతంలో మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అఖిల్‌ను కలిసిన మంత్రి.. టెక్నాలజీలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నందుకు చిన్నారిని అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.




# మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా జవ్వాది కిరణ్‌చంద్

మంగళగిరి,మార్చి 28,ప్రభాతవార్త : మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా పెదవడ్లపూడికి చెందిన జవ్వాది కిరణ్‌చంద్ నియమితులయ్యారు.ప్రభుత్వం శుక్రవారం రాష్ట్రంలో 47మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవులను భర్తీ చేస్తూ అభ్యర్థులను ప్రకటించింది.మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవిని పెదవడ్లపూడికి చెందిన కిరణ్‌చంద్ స్థానిక మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవిని దక్కించుకున్నారు.కిరణ్‌చంద్ గతంలో రూరల్ తెలుగు యువత కార్యదర్శిగా, రెండుసార్లు రూరల్ యువత అధ్యక్షులుగా పనిచేశారు.ప్రస్తుతం రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శిగా టిడిపి శాశ్వత సభ్యులుగా కొనసాగుతున్నారు.కిరణ్‌చంద్ విద్యార్థి దశనుంచే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు.గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ల విజయానికి తనదైనశైలిలో కృషిచేశారు. నియోజకవర్గంలో పార్టీఅభివృద్ధికి యువతను చైతన్యం చేస్తూ,నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావడానికి కూడా ఎంతో కృషి చేశారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడు తున్నర అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి,పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ పలువురు నాయకులు ప్రశంసలు పొందుతున్నారు.జవ్వాది ఛైర్మన్‌గా నియమితులవ్వడం పట్ల టిడిపి శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్,దేశం నాయకులు,కొత్తపల్లి శ్రీనివాసరావు,మాదల రమేష్,తదితరులు హర్షం వ్యక్తంచేశారు.



# ధరఖాస్తులు 357 ఇంటర్వ్యూలకు 266 మంది హాజరు : ఎంపీడీఓ

**కొల్లిపర,మార్చి 28 ప్రభాతవార్త:** రుణమేళాకు మండల గ్రామాల నుంచి 357 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 266 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో చంద్రన్న స్వయం ఉపాధి పథకంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఎంపీడిఓ..మేనేజరు ఆధ్వర్యంలో రుణమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ 266 మందిలో కాపుకు 18 మందికి,బీసీలకు 45 మందికి,ఈబీసీకి 2,బ్రహ్మణ కులస్తులకు ఒకటి,కమ్మ కులస్తులకు 8,రెడ్డి కులస్తులకు 5 మందికి,ఆర్యవైశ్యులకు ఇద్దరికీ,జనరిక్ మెడికల్ షాపు పెట్టుకుంటే 4 గురికి స్వయం ఉపాధి పథకం ద్వారా రుణాలు మంజూరు చేయటానికి అర్హులను ఎంపిక చేయటం జరుగుతుందని ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు.



# జవాబుదారీతనంగా,పారదర్శకంగా న్యాయవ్యవస్థ ఉండాలి

**గుంటూరు కల్చరల్,మార్చి 28,ప్రభాతవార్త :** రాజ్యాంగానికి సంబంధించిన ప్రధాన అంశాలను పరిధులను నిర్ణయించే గొప్పఅధికారం రాజ్యాంగం ద్వారా సంతరించుకున్న న్యాయ వ్యవస్థ పూర్తి జవాబుదారీ తనంగా,పారదర్శకంగా ఉండాల్సిందేనని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న విశ్లేషకులు,న్యాయవాదులు,మేధావులు అభిప్రాయపడ్డారు."రాజ్యాంగ సంరక్షకుడిగా,ప్రాథమిక హక్కుల రక్షకుడిగా న్యాయవ్యవస్థ ఉండాలి" అన్న అంశంపై చర్చ జరిగింది.చర్చలో న్యాయవాది,విద్యావేత్త ముప్పాళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ఢిల్లీ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మ నివాసంలో కాలిన నోట్లకట్టల ఉదంతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని పార్లమెంట్‌ను సైతం కుదిపేసిందని అయినా ఆ డబ్బు విషయంలో వాస్తవాలు బయటకు వస్తాయనే విషయంలో అందరికీ సందేహాలున్నాయన్నారు.చర్చలో విద్యావేత్త చంద్రయ్య,మేధావుల ఫోరమ్ కన్వీనర్ పి.ఎస్.మూర్తి,సుబ్బారెడ్డి,కృష్ణారావు తదితరులు ప్రసంగించారు.

# సజ్జలకు ఆయన కుమారుడికి ముందస్తు బెయిల్...

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు, దూషణలపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసులు నమోదు చేసిన కేసులో వైకాంగ్రెస్‌పార్టీ నేత, రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆయన కుమారుడు భార్గవరెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. దర్యాప్తునకు సహకరించాలని స్పష్టంచేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి గురువారం ఈ మేరకు తీర్పు ఇచ్చారు. సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాన్, వారి కుటుంబ సభ్యులు, ఓ సామాజిక వర్గంపై తాను ప్రెస్‌మీట్‌లో, సామాజిక మాధ్యమాల్లో బూతులు తిట్టడం, విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడానని నటుడు పోసాని కృష్ణమురళి నేరాన్ని అంగీకరిస్తూ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో సజ్జల రామకృష్ణారెడ్డి, వైకాపా సోషల్ మీడియా అప్పటి కన్వీనర్ భార్గవరెడ్డి ముందస్తు బెయిలు కోసంహైకోర్టును ఆశ్రయించారు. గురువారం జరిగిన విచారణలో పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# వి వాటర్ పార్క్‌ను ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి

**బాపట్ల,మార్చి28,ప్రభాతవార్త:** బాపట్ల సూర్యలంకతీరం పర్యాటకులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని రాష్ట్ర పర్యాటక శాఖ మరియు సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ అన్నారు. మండల పరిధిలోని అడవి పల్లెపాలెం గ్రామంలో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన వి వాటర్ పార్క్ ను రాష్ట్ర పర్యాటక శాఖ మరియు సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,చీరాల శాసన సభ్యులు ఎం.ఎం.కొండయ్యలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, తీరప్రాంతంలో ఏర్పాటు చేయటం వలన సముద్రంను చూస్తు సంతోషంగా పర్యాటకులు వుంటారన్నారు. రానున్న రోజులలో గొప్ప పర్యాటక కేంద్రంగా సూర్యలంక తీరం వీరాజిల్లుతుందని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాస్ రావు , జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# గుంటూరు నగరంలో నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటుపై నేడు సమావేశం

**గుంటూరు కార్పొరేషన్,మార్చి 28,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటుపై స్టేక్ హోల్డర్స్ సూచనలు, సలహాలు కోరుతూ శనివారం సాయంత్రం 4 గంటలకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేశామని, నగరంలోని స్టేక్ హోల్డర్స్ సమావేశంకు హాజరై ఫుడ్ జోన్ ఏర్పాటుపై తమ సూచనలు అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటుకై ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి బ్రాడీపేట, అరండల్ పేట 4వ లైన్లు, పిచ్చుకల గుంట ప్రాంతాల్లో పరిశీలించామని, వాటిలో ఒక ప్రాంతంలో నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సదరు ఫుడ్ జోన్స్ లో పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు, ఎంపిక కాబడిన ప్రాంతాలు, ఇతర ఏర్పాట్ల పై స్టేక్ హోల్డర్స్ సూచనలు అందించడానికి శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, స్టేక్ హోల్డర్స్ సమావేశంకు హాజరై తమ అభిప్రాయలు తెలియచేయాలని కోరుతున్నామన్నారు.



# విద్యుత్తు చార్జీలు తగ్గించాలి : సీపీఎం సీఐటియూ నాయకులు డిమాండ్

**కొల్లిపర,మార్చి 28 ప్రభాతవార్త:** విద్యుత్ చార్జీలు తగ్గించటంతో పాటు సర్‌చార్జీలు భారం కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని సీపీఎం సీఐటియూ నాయకులు నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే స్మార్ట్ మీటర్లు బిగించటంతో గతం కంటే రెట్టింపు విద్యుత్ బిల్లులు వస్తుందన్నారు.



# ఐపిఎల్‌లో బ్యాటింగ్ దూకుడు



## 4 బంతుల్లో బౌండరీలు
## ఒక్కో ఓవర్లలో 20 కంటే మించి రన్స్
## గత సీజన్ కంటే మించిన రికార్డులు

**న్యూఢిల్లీ:** గత ఐపిఎల్‌లో కనిపించిన అద్భుత రికార్డులు, ఉత్కంఠ మ్యాచ్‌లు ఈ కొత్త సీజన్ లోనూ దానికి మించిన నమోదవుతున్నాయి. ప్రస్తుత సీజన్‌లోని మొదటి 5-6 మ్యాచ్‌లలో ఇది నిజమని నిరూపితమైంది. ఈ 2025 ఐపిఎల్‌లో, గత సీజన్ కంటే తక్కువ బంతుల్లో సిక్సర్లు, ఫోర్ల మెత మోగుతోంది. దీంతో పాటు, పవర్‌ప్లేలో రన్ రేట్ కూడా టోర్నమెంట్ చరిత్రలో అత్యధికంగా మారింది. కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్‌తో ఐపీఎల్ ప్రారంభమైంది. బెంగళూరు జట్టు 175 పరుగుల లక్ష్యాన్ని కేవలం 98 బంతుల్లోనే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో 15 సిక్సర్లు, 39 ఫోర్లు వచ్చాయి. ఈ సీజన్‌లో రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 286 పరుగులుచేసింది. ఇదిటోర్నమెంట్ చరిత్రలో రెండవ అత్యధిక స్కోరు. ఇషాన్ కిషన్ కేవలం 45 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ కూడా 240కి పైగా పరుగులు చేసింది. ప్రతి 4 బంతులకు ఓ బౌండరీ, ప్రతి 10 బంతులకు సిక్స్ టోర్నీ రికార్డుల మోత మోగుతుండటంతో, గత ఏడాది కంటే బ్యాట్స్‌మెన్‌కు మరింత మెరుగ్గా ఉందని వెల్లడవుతోంది. ఐపీఎల్ 2024, 2025 మొదటి 5 మ్యాచ్‌లను పోల్చి చూస్తే, ఈ సంవత్సరం దాదాపు ప్రతి నాల్గవ బంతి బౌండరీని తాకుతోంది. గత సీజన్‌లో ప్రతి 5.3 బంతులకు ఒక బౌండరీ కొట్టగా, ఈ ఏడాది అది ప్రతి 3.9 బంతులకు ఒక బౌండరీగా మారిందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అలాగే ఈసారి ప్రతి 9.7 బంతులకు ఒక సిక్సర్ కొడుతున్నారు. అయితే 2024లో ప్రతి 13.7 బంతులకు ఒక సిక్సర్ బాదేస్తున్నారు. గత సీజన్‌లో 5వ మ్యాచ్ వరకు 87 సిక్సర్లు కొట్టగా, ప్రస్తుత ఐపిఎల్‌లో అదే సమయానికి ఈ సంఖ్య 119 సిక్సర్లకు చేరుకుంది. మరోపక్క 2024లో 136 ఫోర్లు కొట్టగా, ఈసారి 146 ఫోర్లుకొట్టబడ్డాయి. అలాగే పవర్‌ప్లేలో అద్భుతమైన బ్యాటింగే కాకుండా, రన్ రేట్ కూడా చాలా పెరిగింది. ముఖ్యంగా మొదటి 6 ఓవర్లలో అంటే పవర్ ప్లేలో రన్ రేట్‌లో విపరీతమైన పెరుగుదల కనిపించింది. గత సీజన్ మొదటి 5 మ్యాచ్‌ల్లో పవర్ ప్లే సగటు రన్ రేట్ 8.76గా ఉంది. కానీ ఈసారి అది నేరుగా 11.35కి పెరిగింది. దీంతో ఈసారి బ్యాట్స్‌మెన్స్ మరింత దూకుడుగా వ్యవహరిస్తుండటంతో, బౌలర్లకు మార్గం చాలా కష్టంగా మారుతోందనేది అర్థమవుతోంది. ఇక మిడిల్ ఓవర్లలో కూడా రన్ రేట్ 7 నుంచి 16కి పెరిగింది. గత సీజన్‌లో ఇది 8.25గా ఉండేది. కానీ, ఇప్పుడు అది ఓవర్‌కు 9.64 పరుగులుగా మారింది.

కాగా ఇప్పుడు చాలా తక్కువ బంతుల్లోనే సిక్సర్లు, ఫోర్లు బాదుతుంటే, రన్ రేట్ పెరగడం సహజం. ఇది ఒక ఓవర్ నుంచి వచ్చే పరుగుల సంఖ్యను కూడా ప్రభావితం చేస్తోంది. ఈ 18వ సీజన్‌లో, కేవలం 5 మ్యాచ్‌ల్లోనే ఇలా 20 సార్లు జరిగింది. బ్యాట్స్‌మెన్ ఒకే ఓవర్‌లో 20 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ సంఖ్య గత సీజన్‌లో 5 మ్యాచ్‌ల్లో 8 ఓవర్లకు మాత్రమే ఉంది. ఈ క్రమంలో బౌలర్లు ఎలాంటి ప్లాన్స్‌తో సిద్ధమవుతారో చూడాలి.




## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
## దుమ్ము రేపిన మహిళా రెజ్లర్లు
### రితికాకు రజతం, ముస్కాన్, మాన్సీకి కాంస్యాలు

**న్యూఢిల్లీ:** ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్ మహిళా రెజ్లర్లు దుమ్మురేపారు. జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరిగిన మహిళల 76 కిలోల విభాగంలో యువ రెజ్లర్ రీతికా హుడా రజతం దక్కించుకోగా, 59 కిలోల కేటగిరీలో ముస్కాన్, 68 కిలోల విభాగంలో మాన్సి కాంస్యాలు నెగ్గి భారత్‌కు ఒకే రోజు మూడు పతకాలు అందించారు. 22 ఏండ్ల రీతికా సెమీస్‌లో 10-0తో జపాన్ రెజ్లర్ నొడొక్ యమమొటొను మట్టి కరిపించి పసిడి పోరుకు అర్హత సాధించింది. హోరాహోరిగా జరిగిన ఫైనల్ పోరులో రీతికా 6-7తో కిర్గిస్థాన్ రెజ్లర్ ఐపెరి మెడెట్ చేతిలో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకుంది. ఇక మరో భారత్ రెజ్లర్ ముస్కాన్ విషయానికి వస్తే ఆరంభ బౌట్‌లో ఫిలిప్పీన్స్‌కు చెందిన అరియన్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. క్వార్టర్స్ ఫైనల్స్‌లో ఆమె జపాన్ రెజ్లర్ సకురా ఒనిషి చేతిలో ఓడినా రెపిచేజ్ ద్వారా కాంస్య పోరుకు దూసుకెళ్లింది. కీలక నిర్ణయాత్మక పోరులో ముస్కాన్ 4-0తో మంగోలియాకు చెందిన అల్టిజిన్‌ను ఓడించి కాంస్యం సాధించింది. ఇంకో భారత్ రెజ్లర్ మాన్సి కాంస్య పోరులో 12-2తో కజకిస్థాన్‌కు చెందిన ఇరినా కజ్యులినాపై టెక్నికల్ సుపిరియారిటీతో గెలిచి పతకం సొంతం చేసుకుంది.

## పోరాడి ఓడిన యూకీ జోడీ



**న్యూఢిల్లీ:** రెండు వారాల క్రితం ఇండియన్ వెల్స్ మాస్టర్స్ సిరీస్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్ చేరిన భారత అగ్రశ్రేణి ఆటగాడు యూకీ బాంబ్రీ ఆఅడ్డంకిని అధిగమించలేక పోయాడు.

ఫ్లోరిడాలో జరిగిన పురుషుల డబుల్స్ విభాగం క్వార్టర్ ఫైనల్లో యూకీ బాంబ్రీ (భారత్)-పోర్చుగల్‌కు చెందిన నూనో బోర్జెస్ ద్వయం 6-7 (1/7), 6-3, 8-10తో సూపర్ టైబ్రేక్‌లో ఆరో సీడ్, బ్రిటన్‌కు చెందిన లాయిడ్ గ్లాస్‌పూల్-జూలియన్ క్యాష్ జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. 90 నిమిషాల పాటు జరిగిన ఈమ్యాచ్‌లో యూకీ-బోర్జెస్ నాలుగు ఏస్‌లుసంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తమ సర్వీస్‌ను ఒక్కసారి కూడా కోల్పోకుండా రెండో సెట్లో ప్రత్యర్థి జంట సర్వీస్‌ను ఒక్కసారి బ్రేక్ చేశారు. మరోవైపు గ్లాస్పూల్-జూలియన్ క్యాష్ తొమ్మిది ఏస్‌లు సంధించడంతో పాటు, నిర్ణాయక సూపర్ టైబ్రేక్‌లో కీలక దశలో పాయింట్లు నెగ్గి సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నారు. ఇక క్వార్టర్ ఫైనల్లో ఓడిన యూకీ-బోర్జెస్ జోడీకి 65,000 డాలర్ల (రూ.55లక్షల73 వేలు) ప్రైజ్ మనీతో పాటు 180 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.



## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో..
## అలెగ్జాండ్రా సంచలనం
### వరల్డ్ 2వ ర్యాంకర్ స్వియాటెక్‌పై విజయం

**న్యూఢిల్లీ:** అనామకురాలిగా బరిలోకి దిగి, రౌండ్ రౌండ్‌కూ సంచలనాలు సాధిస్తున్న ఫిలిప్పీన్స్ టీనేజర్ అలెగ్జాండ్రా ఇయాలా, మయామి ఓపెన్ ఉమెన్స్ టెన్నిస్-1000 ప్రీమియర్ టోర్నీలో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఫ్లోరిడాలో జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 140వ ర్యాంకర్ ఇయాలా 6-2,7-5తో ప్రపంచ రెండో ర్యాంకర్, ఐదు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన పోలాండ్ స్టార్ ప్లేయర్ ఇగా స్వియాటెక్‌ను బోల్తా కొట్టించి సంచలనం సృష్టించింది. 1 గంట 37 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇయాలా ప్రత్యర్థి సర్వీస్‌ను ఎనిమిది సార్లు బ్రేక్ చేసి, తన సర్వీస్‌ను ఐదుసార్లు కోల్పోయింది. 19 ఏళ్ల ఇయాలా గత ఏడేళ్లుగా స్పెయిన్‌లోని రాఫెల్ నాదల్ అకాడమీలో శిక్షణ తీసుకుంటోంది. ఈ టోర్నీలో వైల్డ్ కార్డుతో అడుగుపెట్టిన ఇయాలా రెండో రౌండ్‌లో 2017 ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ జెలెనా ఒస్టాపెంకో (లాత్వియా)పై 7-6 (7/2), 7-5తో గెలుపొందగా, మూడో రౌండ్‌లో 6-4, 6-2తో ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్, ఐదో సీడ్ మాడిసన్ కీస్ (అమెరికా)ను కంగుతినిపించింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో ఇయాలాకు పదో సీడ్ పౌలా బదోసా (స్పెయిన్) నుంచి వాకోవర్ లభించింది.

ఈ సందర్భంగా ఇయాలా మాట్లాడుతూ నమ్మశక్యంగా లేదు. నా సంతోషాన్ని మాటల్లో వర్ణించలేను. నా జీవితంలోనే ఇది గొప్పవిజయం అని వ్యాఖ్యానించింది. కాగా సెమీఫైనల్లో ఐదో సీడ్, అమెరికాకు చెందిన జెస్సికా పెగూలాతో ఆడనున్న ఇయాలా ఇందులో కూడా విజయం సాధిస్తే మయామి ఓపెన్లో వైల్డ్ కార్డుతో బరిలోకి దిగి ఫైనల్ చేరుకున్న తొలి క్రీడాకారిణిగా గుర్తింపు పొందుతుంది.



## ఆసియా కప్ మహిళల ఫుట్‌బాల్..
## గ్రూప్ బిలో భారత్ టీమ్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ మహిళల ఫుట్‌బాల్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్ డ్రా విడుదలైంది. భారత జట్టుకు గ్రూప్ బి లో చోటు లభించింది. మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో డ్రా కార్యక్రమం జరిగింది. ఆసియా కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో గ్రూప్ బి మ్యాచ్‌లకు జూన్ 23 నుంచి జూలై 5 వరకు థాయ్‌లాండ్ ఆతిథ్యమిస్తుంది. భారత్ తో పాటు, థాయ్‌లాండ్, మంగోలియా, తిమోర్లెస్తె, ఇరాక్ జట్లు గ్రూప్ బి లో ఉన్నాయి. గ్రూప్ విజేతవచ్చే ఏడాది ఆస్ట్రేలియాలో జరిగే ఆసియా కప్ ప్రధాన టోర్నమెంట్‌కు అర్హత సాధిస్తుంది. మొత్తం 34 జట్లను ఎనిమిది గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ ఎ, గ్రూప్ బి లలో ఐదు జట్ల చొప్పున ఉన్నాయి. మిగతా ఆరు గ్రూపుల్లో నాలుగు జట్ల చొప్పున ఉన్నాయి. మొత్తం ఎనిమిది గ్రూప్‌ల విజేత జట్లు ఆసియా కప్ మహిళల ఫుట్‌బాల్ ప్రధాన టోర్నమెంట్‌కు అర్హత సాధిస్తాయి. ఆతిథ్య ఆస్ట్రేలియాతో పాటు, 2022 ఆసియా కప్‌లో తొలి మూడుస్థానాల్లో నిలిచిన చైనా, కొరియా, జపాన్ జట్లు ఇప్పటికే ఆసియా కప్-2026 టోర్నమెంట్‌కు నేరుగా అర్హత పొందాయి.

# వాట్సాప్ మేసేజ్‌లతో రూ.90 కోట్లు రికవరీ

**న్యూఢిల్లీ, మార్చి 28:** పన్ను ఎగవేతదారులు, ఆర్థిక నేరగాళ్లపై ఉక్కు పాదం మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అందులో భాగంగా ఎన్‌క్రిప్టెడ్ సందేశాలు, ఇ-మెయిల్స్‌ను యాక్సెస్ చేసే వెసులుబాటును పన్ను అధికారులకు కల్పించే ఆదాయపు పన్ను బిల్లు 2025ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థించారు. అక్రమ సిండికేట్ నుంచి రూ.90 కోట్లకుపైగా క్రిప్టోకరెన్సీకి సంబంధించిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి వాట్సాప్ సందేశాలను డీక్రిప్ట్ చేయడం ఎంతో తోడ్పడిందని గుర్తుచేశారు. కొత్త ఆదాయ పన్ను బిల్లులోని నిబంధనలపై పార్లమెంట్‌లో ఆమె మాట్లాడారు. ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ఛానళ్ల దుర్వినియోగం పెరుగుతోందని, మనీలాండరింగ్, పన్ను ఎగవేత వంటి కార్యకలాపాల కోసం నేరగాళ్లు వాట్సాప్ వంటి ప్లాట్‌ఫామ్‌లను ఎక్కువగా ఆశ్రయిస్తున్నారని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. 1961 ఆదాయపు పన్ను చట్టంలో ఫిజికల్ బుక్స్ ఆఫ్ అకౌంట్, లెడ్జర్లు, మాన్యువల్ రికార్డుల గురించే ప్రస్తావించారు. డిజిటల్ రికార్డులను ప్రస్తావించ లేదు. ఫిజికల్ లెడ్జర్లను చూపించినప్పటికీ డిజిటల్ రికార్డులు ఎందుకు అవసరమని కొందరు ప్రశ్నించవచ్చు. అయితే ఇది ఎంతో అవసరం. ఈ రెండింటి మధ్య లోటును పూడ్చడమే కొత్త బిల్లు లక్ష్యం అని ఆమె పార్లమెంట్‌లో అన్నారు. ఎన్‌క్రిప్టెడ్ మెసేజ్‌లు, మొబైల్ ఫోన్లలోని వివ రాలు స్కాన్ చేయడం ద్వారా ఆదాయపు పన్ను అధికారులు ఇప్పటికే రూ.250 కోట్లు లెక్కల్లోకి రాని నిధులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. రూ.200 కోట్ల బోనస్ బిల్లులకు పాల్పడిన సిండికేట్లు, తప్పుడు పత్రాలతో భూముల అమ్మకంలో మూలధన లాభాలను తారుమారు చేసిన ఉదంతాలున్నాయి. ఇవి వాట్సాప్ ద్వారా బట్ట బయల య్యాయి. లెక్కల్లోకి రాని లావా దేవీలను ట్రాక్ చేయడానికి గూగుల్‌మ్యాప్స్ హిస్టరీలను కూడా ఉపయోగించాం. బినామీ ఆస్తులను గుర్తించడానికి ఇన్‌స్టాగ్రామ్‌లోని ప్రొఫైల్స్ సహాయపడ్డాయి అని ఆమె అన్నారు. అయితే ఎన్‌క్రిప్టెడ్ సందేశాలు ఎలాయాక్సిస్ అయ్యాయో మాత్రం ఆమె వివరించలేదు. ప్రపంచవ్యాప్తంగా మూడు బిలియన్ల మంది యూజర్లు ఉన్నారని చెప్పుకునే మెటా యాజమాన్యంలోని వాట్సాప్ కేంద్ర ప్రతిపాదిత చట్టంపై స్పందించలేదు. మెటా ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ సందేశాలను షేర్ చేసుకునేందుకు వీలు కల్పిస్తుంది. అంటే మీరు కమ్యూనికేట్ చేస్తున్న వ్యక్తికి, మీకు మధ్య వ్యక్తిగత సందేశాలను షేర్ చేస్తుంది. దీన్ని సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎవరూ చదవలేరు. వినలేరు. షేర్ చేయలేరని కంపెనీ గతంలోతెలిపింది. కానీ ఈడేటాను ప్రభుత్వం ఎలా ఉపయోగించిందో తెలియాల్సి ఉంది.



## బ్రిటన్‌కు లక్ష్మీ మిట్టల్ గుడ్‌బై!

**లండన్, మార్చి 28:** ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ మూడు దశబ్దాలు గా అక్కడే నివసిస్తోన్న ఆయన కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బ్రిటన్‌ను వీడాలని అనుకుంటున్నట్లు సమాచారం. ఆయనతో పాటు పలువురు సంపన్నులు కూడా అదే యోచనలోఉన్నారు. నాన్‌డోమ్ పన్ను విధానాన్ని రద్దు చేయాలని బ్రిటన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పన్ను విధానం కింద యూకే నివాసితులు విదేశాల్లో సంపాదించిన ఆదాయంపై బ్రిటన్ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. 226సంవత్సరాల నుంచి ఈ పన్ను వెసులుబాటు ఉంది. అయితే ఇప్పుడు ఈవిధానాన్ని తొలగించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఇది అక్కడ నివాసం ఉంటున్న సంపన్నులను ఆలోచనలో పడేసింది. వారు యూకేను వీడి పన్ను మినహా యింపులకు స్వర్గధామంగా ఉండే ఇతర దేశాలపై దృష్టిసారించేలా చేసింది. ఈ జాబితాలో ఉన్న స్టీల్‌దిగ్గజం లక్ష్మీమిట్టల్ ఈ ఏడాదిలోపు తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని మీడియా కథనం పేర్కొంది. సండే టైమ్స్ రిచ్ లిస్ట్ గత ఏడాది విడుదల చేసిన జాబితా ప్రకారం మిట్టల్ సంపద 14.9 బిలియన్ పౌండ్లుగా ఉంది. ఆ జాబితాలో ఆయన ఏడో స్థానంలో నిలిచారు. ఐరోపా,అమెరికాలో ఆయనకు ఎన్నో విలువైన ఆస్తులు ఉన్నాయి. లండన్‌లోని ప్రఖ్యాత కెన్సింగ్టన్ ప్యాలెస్ గార్డెన్స్ ప్రాంతంలో ఆయనకు ఒక విలాస భవంతి ఉంది. ప్రస్తుతం ఆయన దుబాయ్‌లో పెట్టుబడులు పెడుతున్నారని ఆ కథనం వెల్ల డించింది. ప్రస్తుతం యూకేలో పన్నుమినహాయింపులు రద్దు చేయ దంతో ఇప్పుడు లక్ష్మీ మిట్టల్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, ఇటలీలో ఏదోఒకదానికి మకాం మార్చాలనుకుంటు న్నారని తెలుస్తోంది. స్టీల్ ఉత్పత్తిలో ఆర్సెలార్ మిట్టల్ ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉంది. 24బిలియన్ యూరోలవిలువైన ఆ సంస్థలో మిట్టల్ కుటుంబా నికి 40శాతం వాటాఉంది. 2021లోలక్ష్మీ మిట్టల్ సీఈఓగా దిగిపోవడంతో ఆయన కుమారుడు ఆదిత్య మిట్టల్ ఆ బాధ్యతలు స్వీకరించారు. అయితే సంపన్నులు దేశాన్ని వీడటం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే, బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ అక్షతా మూర్తికి ఈపన్నుల సెగతగిలిన సంగతి తెలిసిందే. ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుమార్తె అయిన అక్షతామూర్తి, బ్రిటన్‌కు వెలుపల సంపాదించిన సొమ్ముపై పన్నులు చెల్లించట్లేదని సునాక్‌పై ఆయన ప్రత్యర్థులు ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.



## సోమవారం ప్రత్యేక క్లియరింగ్ సెషన్

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఏప్రిల్ ఒకటి నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానున్న వేళ బ్యాంకులకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక ఆదేశాలు జారీచేసింది. మార్చి 31న ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో ఆ రోజు నిర్వ హించే ప్రత్యేక క్లియరింగ్ కార్యకలాపాల్లో అన్ని బ్యాంకులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించింది. ఆర్థిక సంవత్సరం ముగితంపు రోజే ప్రభుత్వ ఆదాయం, చెల్లింపులు పూర్త వ్వాల్సి ఉంటుంది. అందుకే ఆ లావాదేవీలు నిర్వహించే బ్యాంకులు విధులు నిర్వర్తించేలా ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది. ఒక్క బ్యాంకులే కాదు, ఈ నెల 29, 30, 31వ తేదీల్లో దేశవ్యాప్తంగా ఆదాయపు పన్ను విభాగం, సిజిఎస్‌టి కార్యాలయం పనిచేయనున్నాయి. సోమవారం రంజాన్ ఉన్నప్పటికీ, ఈ నెల 31తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆయా కార్యాలయాలు పనిచేస్తాయి. పెండింగ్‌లో ఉన్న పన్ను సంబంధిత లావాదేవీలను చెల్లింపుదార్లు పూర్తి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి.



# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు
### ఈ ఏడాది 5% లాభాలు పంచిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, మార్చి 28:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజును దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగించాయి. సెన్సెక్స్ 191 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 72 పాయింట్లు కోల్పోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రకటన చేయనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ముఖ్యంగా ఐటి, ఆటో మొబైల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపించింది. సెన్సెక్స్ ఉదయం 77,690.69 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,185.62-77,766.70 పాయింట్ల వద్ద ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 191.51 పాయింట్లు నష్టపోయి 77,414.92 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 72.60 పాయింట్లు నష్టపోయి 23,519.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.48గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మారుతి సుజుకీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా మోటార్స్, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3077 డాలర్ల వద్ద కొనసాగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివర్లో సూచీలు నష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, ఇన్వెస్టర్లకు మాత్రం 5శాతానికిపైగా రెండు సూచీలు ప్రతిఫలాన్ని ఇచ్చాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 7.48శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ 5.4శాతం చొప్పున లాభాలను నమోదు చేశాయి. శని, ఆదివారాలతో పాటు రంజాన్ సందర్భంగా సోమవారం మార్చి 31 మార్కెట్లకు సెలవు.



## 3% తగ్గిన హోమ్ లోన్స్

**ముంబై, మార్చి 28:** గృహ రునాలు డిసెంబరు త్రైమాసికంలో సంఖ్యాపరంగా చూస్తే 9శాతం తగ్గాయి. విలువపరంగా చూస్తే 3శాతం క్షీణించినట్లు క్రెడిట్ బ్యూరో సంస్థ ట్రాన్స్ యూనియన్ సిబిల్ వెల్లడించింది. ఎక్కువ రిస్క్‌తో కూడిన వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుల్లోనూ రుణాల సంఖ్య తగ్గినట్లు తన తాజా నివేదికలో పేర్కొంది. అన్ సెక్యూర్డ్ రుణాల విషయంలో దూకుడు తగ్గించి, నిదానంగావెళ్లాలంటూ ఆర్‌బిఐ బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలను కొన్ని త్రైమాసికాలుగా సూచించడాన్ని ఈ నివేదిక ప్రస్తావించింది. అదే సమయంలో సెక్యూర్డ్ రుణ విభాగం, ఆర్థిక వ్యవస్థలో ముఖ్య పాత్ర పోషిస్తూ, బ్యాంక్‌లకు కీలకంగా ఉన్న గృహరుణాల్లోనూ స్తబ్దత నెలకొనడాన్ని ఈ నివేదిక ప్రముఖంగా ప్రస్తావించింది. గృహ రుణాల్లో బాకీలు క్రితం యేడాది ఇదే త్రైమాసికానికి 15 శాతంగా ఉంటే, అవి 2024 డిసెంబర్ త్రైమాసికం చివరికి 13శాతానికి తగ్గినట్లు తెలిపింది. రుణవితరణపరంగా 2024 అక్టోబరు- డిసెంబరు కాలం రెండేళ్లలోనే అతి తక్కువ డిమాండ్‌ను చూసినట్లు పేర్కొంది. మెట్రోల్లో రుణ విచారణలు తగ్గాయి. చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో పెరిగాయి. మొదటిసారి రుణ గ్రహీతలు, ప్రధాన కస్టమర్లకు రుణ వితరణ 2023 డిసెంబరు త్రైమాసికంలో 21శాతం ఉంటే, 2024 డిసెంబరు చివరికి 17శాతానికి తగ్గింది. ఎన్‌టిసి రుణ గ్రహీతల్లో 41శాతం మంది జెనరేషన్ జెడ్ వారు కావడం విశేషం. క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రుణాలను వీరు ఎక్కు వగా తీసుకున్నారు.



## బిఎస్ఇ షేర్లు 17% జంప్

**ముంబై, మార్చి 28:** ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీ బిఎస్ఇ షేర్లు శుక్రవారం ట్రేడింగ్ సెషన్‌లో పరుగులు పెట్టాయి. ఎఫ్అండ్ఓ కాంట్రాక్ట్‌ల గడువు రోజును మార్చాలనే నిర్ణయాన్ని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడమే ఇందుకు కారణం. దీంతో బిఎస్ఇ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 17 శాతం పెరిగాయి. వారాంతపు, నెలవారీ, త్రైమాసిక కాంట్రాక్ట్‌ల గడువును గురువారం నుంచి సోమవారానికి మార్చాలని ఎన్ఎస్ఇ తొలుత నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేసింది. గడువు తేదీని మార్చే ప్రణాళికను కొనసాగించవద్దని, ప్రస్తుతానికి యధాతథ స్థితిని కొనసాగించాలని సూచించింది. దీంతో తాజా ప్రణాళికను వాయిదా వేయాలని ఎన్ఎస్ఈ నిర్ణయించుకుంది. ఈ ప్రకటనతో బిఎస్ఇ షేర్లు లాభాల బాట పట్టాయి. ఈ షేర్లు 16.6 శాతం లాభంతో రూ.5,466 వద్ద ట్రేడవుతున్నాయి. ఎఫ్అండ్ఓ కాంట్రాక్ట్‌ల గడువు సోమవారానికి మార్చాలనే ప్రణాళికను ఎన్ఎస్ఈ ప్రకటించిన సమయంలో బిఎస్ఇలో లిక్విడిటీ తగ్గిపోతుందనే భయాందోళనలు నెలకొన్నాయి. ఈ కారణంగా ఆ రోజు ట్రేడింగ్ సెషన్‌లో షేర్లు 9 శాతం కుప్పకూలాయి. ప్రస్తుతం బిఎస్ఇ కాంట్రాక్ట్ గడువు మంగళవారం ఉండగా, ఎన్ఎస్ఇ ఎక్స్‌పైరీ గురువారంగా ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14